అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:06 సంచిక :36 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ సోమవారం- 13 - అక్టోంబర్ - 2025


## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ఎజెండా : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



- రూ. 1.71 కోట్లతో ఏదులాపురంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనబీ రూ. 12.47 కోట్లతో అభివృద్ధి పనులు.
- రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ, రూ. 500 వడ్ల బోనస్‌బీ సంక్షేమ హామీలు అమలు.
- రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరుబీ పెండింగ్ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశం
- పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన : మంత్రి

ఖమ్మం : పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఏదులాపురం మున్సిపాలిటీలోని మిగతా..2లో

## నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే
# ఆయన వల్లే: సీఎం రేవంత్ రెడ్డి

- ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు ఖరారు
- తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం
- 24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి
- దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ
- ఆయన మృతికి సోనియా, ఖర్గే, రాహుల్ సంతాపం తెలిపారన్న సీఎం

2లో



తెలంగాణ దివంగత మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరుదైన గౌరవం ప్రకటించారు. ఆయన సేవలను చిరస్థాయిగా నిలిపేలా ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు 'రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాజెక్టు'గా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు రానున్న 24 గంటల్లోనే అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేస్తామని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి : రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్



- జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలో, బుల్డోజర్ కావాలో తేల్చుకోవాలన్న కేటీఆర్
- కాంగ్రెస్ పాలనలో పేదల ఇళ్ల కూల్చివేతలు జరుగుతున్నాయని తీవ్ర ఆరోపణ
- రెండేళ్లలో రూ. 2.80 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శ
- ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్న కేటీఆర్
- ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని పిలుపు
- బీజేపీ తెలంగాణకు పనికిరాని పార్టీ అని ఎద్దేవా

2

## ఇందిరా గాంధీ చేసిన పొరపాటు అదే.. ఆపరేషన్ బ్లూస్టార్‌పై చిదంబరం సంచలన వ్యాఖ్యలు

- ఆపరేషన్ బ్లూస్టార్ ఒక తప్పుడు మార్గం అని వ్యాఖ్యానించిన చిదంబరం
- ఆ పొరపాటుకు ఇందిరా గాంధీ ప్రాణాలతో మూల్యం చెల్లించారన్న కాంగ్రెస్ నేత
- అయితే అది ఇందిర ఒక్కరి నిర్ణయం కాదని, సమష్టి నిర్ణయమని వెల్లడి
- పంజాబ్‌లో ఖలిస్థాన్ వాదం ఇప్పుడు దాదాపుగా కనుమరుగైందన్న సీనియర్ నేత




1984 నాటి ఆపరేషన్ బ్లూస్టార్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం సంచలన వ్యాఖ్యలు చేశారు. పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయాన్ని ఉగ్రవాదుల నుంచి విడిపించేందుకు సైన్యాన్ని ఉపయోగించడం ఒక 'తప్పుడు మార్గం' అని ఆయన అభి వర్ణిం చారు. ఆ పొరపాటుకు నాటి ప్రధాని ఇందిరా గాంధీ తన ప్రాణా లతో మూల్యం చెల్లించుకున్నారని వ్యాఖ్యానించారు. కసౌలీలో జరిగిన ఒక సాహిత్య కార్యక్రమంలో మిగతా..2లో

## నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడ్డ ఆర్డిఆర్ : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2లో



తుంగతుర్తి: నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ముందుకు సాగిన మాజీ మంత్రి స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అందరికీ ఆదర్శ ప్రాయుడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కొనియాడారు. ఈ క్రమంలో ఆయన మిగతా..2లో

## మా దేశంలో హిందువులపై దాడులు అబద్ధం మహమ్మద్ యూనస్



2

- హిందువులపై హింస వార్తలను ఖండించిన బంగ్లాదేశ్ చీఫ్ యూనస్
- ఇదంతా భారత్ సృష్టిస్తున్న ఫేక్ న్యూస్ అని తీవ్ర ఆరోపణ
- జరుగుతున్నవి సాధారణ స్థానిక గొడవలేనని వెల్లడి

బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై హింస జరుగుతోందంటూ వస్తున్న వార్తలను ఆ దేశ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ తీవ్రంగా ఖండించారు.

## అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు: మమతా బెనర్జీ



2

- పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం
- అమ్మాయిలు రాత్రి వేళల్లో బయట తిరగవద్దని సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్య
- ఇలాంటి నేరాలపై తమది జీరో టాలరెన్స్ విధానమని స్పష్టీకరణ
- ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- విషయంపై స్పందించిన జాతీయ మహిళా కమిషన్, నివేదికకు ఆదేశం


## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన నాగ్‌పూర్ యూనివర్సిటీ..!




2

తుకడోజీ మహారాజ్ 57వ జయంతి సందర్భంగా నాగ్‌పూర్ విశ్వవిద్యాలయం చరిత్ర సృష్టించింది. విశ్వ విద్యాలయ గీతం 'యా భారతత్ బంధుభావ్'ను వేలాది మంది విద్యార్థులు, అధ్యా పకులు సామూ హికంగా ఆలపించి గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధిం చారు. కేవలం ఒక్క రికార్డు మాత్రమే కాకుం డా.. మరో మూడు ప్రపంచ రికార్డులను కూడా మిగతా..2లో

## భారత్‌తో దోస్తీ.. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ కన్నెర్ర



2

- భారత్-ఆఫ్ఘనిస్థాన్ ఉమ్మడి ప్రకటనపై పాక్ తీవ్ర ఆగ్రహం
- ఇస్లామాబాద్‌లోని ఆఫ్ఘన్ రాయబారికి సమన్లు జారీ
- కశ్మీర్‌ను భారత్‌లో భాగంగా పేర్కొనడంపై తీవ్ర అభ్యంతరం
- ఉగ్రవాదం పాక్ అంతర్గత సమస్య అన్న ఆఫ్ఘన్ మంత్రి వ్యాఖ్యల తిరస్కరణ
- ఆఫ్ఘన్ శరణార్థులు తమ దేశానికి తిరిగి వెళ్లాలని పాక్ సూచన

# విశాఖకు భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి: మంత్రి నారా లోకేష్

### ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖ: 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం.

2లో

- విశాఖలో తొలి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ శంకుస్థాపనబీ 5 లక్షల ఐటీ ఉద్యోగాల సృష్టి.
- డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ రైలులా దూసుకెళ్తోంది: విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కేంద్ర-రాష్ట్రాల రూ. 14 వేల కోట్ల సాయం.
- పెట్టుబడులు ఒక్క రోజులో రాలేదు, ఎంతో కృషి ఉంది: రాబోయే 3 నెలల్లో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం.



విశాఖపట్నం: ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతామని, 2047 నాటికి విశాఖ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన అనంతరం రిషికొండలోని ఏ1 గ్రాండ్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇక్కడున్న ఐటీ ప్రొఫెషనల్స్ కు, సీఈవోలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిజాయతీగా చెప్పాలంటే.. 1990ల్లో లో పలు ఐటీ సంస్థలు హైదరాబాద్ కు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు సైబర్ టవర్స్ ను నిర్మించారు. దీనివల్ల అనేక సంస్థలు హైదరాబాద్ కు వచ్చాయి. హైదరాబాద్ అభివృద్ధికి 30 ఏళ్లు పైనే పట్టింది. విశాఖకు పదేళ్లకు మించి పట్టదు. అది మా కమిట్ మెంట్. కంపెనీలు తీసుకురావడం వెనుక ఉన్న శ్రమను ప్రజలు గుర్తించాలి. రాజు గారిని మొదటిసారిగా 2017లో కాలిఫోర్నియాలో కలిశాను. ఆ సమయంలోనే మొదలైంది ఈ ప్రయాణం. మిగతా..2లో

## విశాఖకు మరో ప్రతిష్ఠాత్మక సంస్థ రాక.. మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన



- మంగళవాయిద్యాలతో మంత్రికి ఘన స్వాగతం పలికిన నిర్వాహకులు
- ఏపీకి సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్
- కూటమి ప్రభుత్వంపై భరోసాతో తరలివస్తున్న కంపెనీలు

విశాఖకు మరో అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక సంస్థ తరలివచ్చింది. దేశ కృత్రిమ మేధ సాధికారత దిశగా విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు.

## అమ్మాయిలు రాత్రివేళ బయటికి వెళ్లొద్దు: మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అమ్మాయిలు, ముఖ్యంగా హాస్టళ్లలో ఉండే విద్యార్థినులు రాత్రి వేళల్లో బయటకు వెళ్లకపోవడం మంచిదని ఆమె సూచించారు. అయితే, ఇలాంటి కిరాతక ఘటనల పట్ల తమ ప్రభుత్వం ఎంతమాత్రం సహించబోదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఆదివారం కోల్‌కతా విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ, "బయటి రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి వస్తున్నారు. రాత్రిపూట ఎవరు ఎక్కడికి వెళుతున్నారో పోలీసులకు తెలియదు. ప్రతి ఇంటికీ వెళ్లి పోలీసులు కాపలా కాయలేరు కదా. రాత్రి 12:30 గంటలకు బయటకు వెళ్లినప్పుడు ఏదైనా జరిగితే...! మేము ఆ ఘటనను ఖండిస్తున్నాం. ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ అందరికీ ఉంది, కానీ జాగ్రత్తగా ఉండాలి" అని మమతా బెనర్జీ అన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యానికి కూడా బాధ్యత ఉంటుందని ఆమె గుర్తుచేశారు.

అసలేం జరిగింది?

ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన ఓ యువతి దుర్గాపూర్‌లోని ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం రాత్రి ఆమె తన స్నేహితుడితో కలిసి భోజనం కోసం కాలేజీ క్యాంపస్ బయటకు వెళ్లింది. ఆ సమయంలో బైక్‌లపై వచ్చిన కొందరు యువకులు వారిని వెంబడించి, అసభ్యంగా ప్రవర్తించారు. విద్యార్థిని స్నేహితుడిని బెదిరించి పంపించివేసి, ఆమెను సమీపంలోని అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె మొబైల్ ఫోన్ కూడా లాక్కుని పడేశారు.కాసేపటి తర్వాత ఆ స్నేహితుడు మరికొందరితో కలిసి అక్కడికి చేరుకోగా, విద్యార్థిని గాయాలతో కిందపడి ఉండటాన్ని గమనించి ఆసుపత్రికి తరలించారు. కాలేజీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఘటనకు సంబంధించి షేక్ రియాజుద్దీన్, అపు బౌరి, ఫిర్దోస్ షేక్‌లను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ కూడా స్పందించింది. ఐదు రోజుల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని పశ్చిమ బెంగాల్ డీజీపీని ఆదేశించింది. విద్యార్థినికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మెడికల్ కాలేజీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన నాగ్‌పూర్ యూనివర్సిటీ..!

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఈ మహోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, రాష్ట్ర మంత్రులు డాక్టర్ పంకజ్ భోయార్, ఆశిష్ జైస్వాల్, ఎమ్మెల్యే డాక్టర్ ఆశిష్ దేశ్‌ముఖ్, ప్రముఖ హాస్యనటుడు భరత్ గణేష్‌పురే తదితరులు హాజరయ్యారు. తుకడోజీ మహారాజ్ మహారాష్ట్రలోని ప్రసిద్ధ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన జీవిత సందేశం సేవ, సత్యం, సోదరభావం మీద ఆధారపడి ఉంది. ఆయన బోధనలు నేటి యువతకు నైతిక బలంనిచ్చే మార్గదర్శకాలు. నాగ్‌పూర్ విశ్వవిద్యాలయం ఆయన ఆధ్యాత్మిక విలువలను విద్యా రంగంతో మిళితం చేస్తూ ముందుకు సాగుతోంది. ఈ మేరకు తుకడోజీ మహారాజ్ బోధించిన కరుణ, మానవతా భావం, సోదరత్వం, ఐక్యత, దేశభక్తి వంటి విలువలను సమాజంలో వ్యాప్తి చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో 52,000 మందికి పైగా పాల్గొన్నారు. అందులో 16,000 మంది ప్రత్యక్షంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పాల్గొనగా, మరో 15,000 మందికి పైగా ఆన్‌లైన్ ద్వారా ఈ గానంలో భాగమయ్యారు. ఒకేసారి ఇంతమంది ఒకే విశ్వవిద్యాలయ గీతాన్ని ఆలపించడం ద్వారా అత్యంత పెద్ద ఆన్‌లైన్ వీడియో ఆల్బమ్ కేటగిరీలో గిన్నిస్ రికార్డు నమోదు అయింది. ఇది భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా విశ్వవిద్యాలయ స్థాయిలో జరిగిన మొదటి ఘనతగా గుర్తింపు పొందింది. గిన్నిస్ ప్రతినిధి ఎమ్మా బ్రెయిన్ ఈ రికార్డును అధికారికంగా ప్రకటించారు. ఆ తర్వాత వైస్ ఛాన్సలర్ డాక్టర్ మాధవి ఖోడ్ చవరే రికార్డు ధృవపత్రాన్ని నిర్వాహక కమిటీకి అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. తుకడోజీ మహారాజ్ బోధనలు మానవతా విలువలను నిలబెట్టే మార్గమన్నారు. ఈ రికార్డు ఆయన ఆత్మీయ స్ఫూర్తికి అంకితమని తెలిపారు.

మరో మూడు ప్రపంచ రికార్డుల్లో స్థానం..

గిన్నిస్ బుక్‌తో పాటు ఈ విశ్వవిద్యాలయం మరో మూడు ప్రతిష్ఠాత్మక పుస్తకాలలో కూడా స్థానం సంపాదించింది. వాటిలో.. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వరల్డ్ రికార్డ్ బుక్ ఆఫ్ ఇండియా ఒక్క కార్యక్రమంతో నాలుగు అంతర్జాతీయ రికార్డులు సాధించడం భారతీయ విద్యా రంగానికి విశేషమైన గుర్తింపు తెచ్చింది.

## భారత్‌తో దోస్తీ.. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ కన్నెర్ర

భారత్‌తో స్నేహాన్ని బలపరుచుకుంటున్న ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇటీవల న్యూఢిల్లీలో వెలువడిన భారత్-ఆఫ్ఘనిస్థాన్ సంయుక్త ప్రకటనపై తీవ్ర అభ్యంతరం తెలుపుతూ, ఇస్లామాబాద్‌లోని ఆఫ్ఘన్ రాయబారికి సమన్లు జారీ చేసింది. ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ ప్రస్తుతం భారత్‌లో ఆరు రోజుల పర్యటనలో ఉన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. పాకిస్థాన్ విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి (పశ్చిమాసియా, ఆఫ్ఘనిస్థాన్), ఆఫ్ఘన్ రాయబారితో సమావేశమై తమ దేశం తీవ్ర ఆందోళనలను తెలియజేశారు. ముఖ్యంగా, అక్టోబర్ 10న విడుదలైన ఉమ్మడి ప్రకటనలో జమ్మూకశ్మీర్‌పై చేసిన ప్రస్తావనను పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. "జమ్మూకశ్మీర్‌ను భారత్‌లో భాగంగా పేర్కొనడం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలకు స్పష్టమైన ఉల్లంఘన'' అని పాక్ విదేశాంగ శాఖ తన అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఆఫ్ఘనిస్థాన్ తీవ్రంగా ఖండించిందని, భారత ప్రభుత్వానికి, ప్రజలకు సంఘీభావం ప్రకటించిందని ఆ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాకుండా, పొరుగు దేశాల నుంచి వెలువడుతున్న అన్ని రకాల ఉగ్రవాద చర్యలను ఇరు దేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. ఇదే సమయంలో, తన భారత పర్యటనలో ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి ముత్తఖీ "ఉగ్రవాదం పాకిస్థాన్ అంతర్గత సమస్య" అని చేసిన వ్యాఖ్యలను కూడా పాకిస్థాన్ తోసిపుచ్చింది. ఉగ్రవాదాన్ని నియంత్రించడంలో బాధ్యతను తమపైకి నెట్టడం ద్వారా ఆఫ్ఘన్ తాత్కాలిక ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోలేదని పాక్ విదేశాంగ శాఖ పేర్కొంది.

## విశాఖకు మరో ప్రతిష్ఠాత్మక సంస్థ రాక.. మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

భీమిలి నియోజకవర్గం రుషికొండ, మధురవాడ ఐటీ పార్క్ లోని హిల్ నెంబర్ 3లో సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ ఏర్పాటు చేయబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు.

మంగళవాయిద్యాలతో మంత్రికి స్వాగతం..

మధురవాడలోని ఐటీ పార్క్ కు చేరుకున్న మంత్రి నారా లోకేశ్ కు మంగళవాయిద్యాలతో నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు, రుషికొండలో ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శిలాఫలకాలను ఆవిష్కరించారు.

గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ..

ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాకతో భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకుంటుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1,500 కోట్ల పెట్టుబడితో సిఫీ సంస్థ రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీ మెరుగుపడనుంది.

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా సీనియర్ నేతల హాజరు..

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పెన్మత్స విష్ణుకుమార్ రాజు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, గంటా రవితేజ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులో పాటు సిఫీ చైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, సిఫీ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ చెన్నకేశవ్ తో పాటు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఐటీసీ అండ్ ఈ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, విశాఖ కలెక్టర్ హరేంధిరప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు ఎన్.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే ఆయన వల్లే: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆదివారం నిర్వహించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నల్గొండ గడ్డపై గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే అది కేవలం దామన్న ధైర్యం, పట్టుదల వల్లే సాధ్యమైంది. ఆయన ఒత్తిడితోనే నాటి ప్రభుత్వం ఎస్సారెస్పీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లింది" అని గుర్తుచేశారు. తుంగతుర్తి ప్రజల అభివృద్ధి కోసం ఆర్డీఆర్ నిస్వార్థంగా పనిచేశారని సీఎం కొనియాడారు. దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, అధిష్ఠానం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని తెలిపారు. సోనియా గాంధీ స్వయంగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారని వెల్లడించారు. ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని, ఇది దామోదర్

## విశాఖకు భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి: మంత్రి నారా లోకేష్

మొదటి పేజి తరువాయి

ఆయనను విశాఖ, ఆంధ్రప్రదేశ్ కు తీసుకువచ్చేందుకు నాకు 8 ఏళ్ల సమయం పట్టింది. పెట్టుబడుల కోసం ఇప్పుడు మనం ఇతర రాష్ట్రాలతోనే కాదు.. ఇతర దేశాలతో పోటీపడుతున్నాం. ఈ కష్టాన్ని ప్రజలు కూడా అర్థం చేసుకున్నారు. ఈ పెట్టుబడులు ఒక్కరోజులో రాలేదు. మంతెన రామరాజు, ఎన్ఆర్ఐ టీడీపీ నేత సాగర్ దొడ్డపనేని, కాటంనేని భాస్కర్ ఈ ప్రాజెక్ట్ ను విశాఖపట్నానికి తీసుకురావడంలో ఎంతో కీలకపాత్ర పోషించారు.ఈ ప్రాజెక్ట్ వెనుక ఎంతో మంది కృషి ఉంది. గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. విశాఖపట్నం ఏపీకి ఆర్థిక రాజధాని. ఇది మా అజెండా. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం.

ప్రజలు ఆ విధంగానే ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. 94 శాతం సీట్లతో విజయం సాధించాం. సమర్థ పాలనకు, ఉద్యోగాల సృష్టికి, విశాఖను ఆర్థిక రాజధానిగా చేయడానికి ప్రజలు స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. ఈ నగరంపై నాకు ప్రత్యేకమైన ప్రేమ ఉంది. 2019లో రాష్ట్రంలో, ఇతర ప్రాంతాల్లో మేం ఓడిపోయినా విశాఖ ప్రజలు మాత్రం మాతోనే ఉన్నారు. విశాఖ ప్రజలు ధైర్యవంతులు. 2014 సమయంలో హుద్ హుద్ విపత్తు వచ్చినప్పుడు నగరం తీవ్రంగా నష్టపోయింది. అప్పుడు విశాఖ ప్రజలు నగర పునరుద్ధరణకు చంద్రబాబునాయుడు గారికి ఎంతో మద్దతుగా నిలిచారు. ఆ సమయంలో ప్రధాని మోదీ గారు కూడా నష్టాన్ని స్వయంగా చూశారు. ఇంత విధ్వంసం తర్వాత కూడా ప్రజలు చిరునవ్వుతో చేతులు ఊపుతూ స్వాగతం పలికారు. అది విశాఖ ప్రజల స్ఫూర్తి. గత 17 నెలల్లో ఏపీకి వచ్చిన 120 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్లో 50 శాతం కంటే ఎక్కువగా గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ కు వచ్చాయి. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ విశాఖకు వస్తోంది. భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖపట్నానికే వస్తోంది. దీనివల్ల శక్తివంతమైన ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. సూపర్ సిక్స్ హామీల్లో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. టీసీఎస్ కు 99 పైసలకే భూమి కేటాయించారని కొంతమంది నన్ను విమర్శించారు. కొంతమంది కోర్టుకు కూడా వెళ్లారు. నేను ఇక్కడ రాజకీయాలు మాట్లాడదలుచుకోలేదు. ఆ పార్టీ ఏం చేసిందో అందరికీ తెలుసు. ఆ నిర్ణయం వల్ల కాగ్నిజెంట్, యాక్సెంచర్, సత్వా, గూగుల్ వంటి సంస్థలు విశాఖకు వచ్చాయి. ఒక విధాన నిర్ణయం ఎన్నో మార్పులకు కారణమైంది. విశాఖకు ఇది ఎంతో కీలక సమయం. ఇది కేవలం డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే కాదు..

డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ రైలులా దూసుకెళ్తోంది. ఏపీ ఆర్థిక అజెండాకు ప్రధాని నరేంద్ర మోదీ సహకరిస్తున్నారు. కేంద్రం చేపట్టే ఆర్థిక సంస్కరణల్లో ఏపీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. విశాఖలో 3 లక్షల మంది యోగాంధ్ర నిర్వహించి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ సృష్టించాం. ఇది చూసి ప్రధాని గారు ఆశ్చర్యపోయారు. ఇదీ విశాఖ ప్రజల నిబద్ధత. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోగలిగాం. కేంద్రం స్టీల్ ప్లాంట్ కు రూ.11వేల కోట్ల సాయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రూ.3వేల కోట్లు అందించింది. మూడు ఫర్నేస్ లు ఇప్పుడు పనిచేస్తున్నాయి. వంద శాతం సామర్థ్యంతో నడిపి ప్లాంట్ ను లాభదాయకంగా మారేలా చేస్తాం. నిధులు అడగాల్సిన అవసరం రాకూడదు. ఇదే మా లక్ష్యం. రూ.14వేల కోట్ల సాయం ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించడమే కాదు..

అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం. ఇది కేవలం ఏపీ ఆర్థిక వ్యవస్థకు మాత్రమే కాదు.. భారత్ ఆర్థిక వ్యవస్థకూ దోహదం చేస్తుంది. రైల్వే జోన్ సాధించాం, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం. ఇప్పుడు టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ఐటీ కంపెనీలు వస్తున్నాయి. వచ్చే మూడు నెలల్లో విశాఖకు మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఏ ఒక్క పెట్టుబడి పొరుగు రాష్ట్రాలకు వెళ్లకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఇది తొలి అడుగు మాత్రమే. మొత్తం ఎకో సిస్టమ్ రావాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఫీ చైర్మన్ రాజు వేగేశ్న, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ హర్షా రామ్, రాజేష్ తిరుమల రాజు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్ రాజు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఐటీ కమ్యూనికేషన్ అండ్ ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, ఇతర ఉన్నతాధికారులు

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ఎజెండా : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

చిన్న వెంకటగిరి ప్రాంతంలో ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుండి జిం2 కాలనీ వరకు ప్రతిపాదించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుండి జిం2 కాలనీ వయా ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2 వరకు బీటీ రోడ్డును కోటి 71 లక్షలతో శంకుస్థాపన చేసుకున్నామని, ప్రజా దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం హయాంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కోటి 53 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, 2 కోట్ల 65 లక్షల రూపాయలతో మినీ స్టేడియం నిర్మిస్తున్నామని, మంచి నీటి సరఫరా కోసం సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. వెంకటగిరి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా జంగాల కాలనీ వరకు కోటి 32 లక్షలతో, ప్రకాష్ నగర్ బ్రిడ్జి నుంచి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా కోట నారాయణపురం ఇందిరమ్మ కాలనీ వరకు 2 కోట్ల 50 లక్షల రూపాయలతో, వెంకటగిరి ఎస్సీ, బీసీ కాలనీ నుంచి గుదిమల్ల వరకు 2 కోట్ల 4 లక్షలతో మంజూరు చేసామని, వీటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గడిచిన 21 నెలల్లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 12 కోట్ల 47 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్థికంగా నష్టం చేస్తూ భారీగా అప్పులు చేసినప్పటికీ, సాకులు చెప్పకుండా ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఎంత దూరం ప్రయాణం చేసిన ఉచిత బస్సు సౌకర్యం, ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, నిరుపేదలకు నూతనంగా 17 లక్షల రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని 25 లక్షల పైగా రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేలు పెంచి 9 రోజులలో 9 వేల కోట్లు జమ చేశామని, పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, పిల్లలకు కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. గడిచిన ప్రభుత్వ హయాంలో రెండు పడక గదుల ఇండ్ల పేరిట ప్రజల చిరకాల కోరికను విస్మరించారని అన్నారు. మన ఇందిరమ్మ రాజ్యంలో మొదటి సంవత్సరంలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని , ఏదులాపురంలో మొదటి విడతలో 80 ఇందిరమ్మ ఇండ్లు అందించామని అన్నారు.

అర్హులైన పేదలందరికీ మరో మూడు విడతల్లో రాజకీయాలకతీతంగా సొంత ఇండ్లు ఉండే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసి పేదలకు అందించే కార్యక్రమం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. కోటి 71 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని, దీని వల్ల ఇందిరమ్మ కాలనీలోని వందలాది కుటుంబాలకు ఖమ్మం కోదాడ రోడ్డు కనెక్టివిటీ వస్తుందని అన్నారు. మంత్రి సహకారంతో ఏదులాపురం మున్సిపాలిటీలో అదనపు నిధులు మంజూరు చేసుకుంటూ కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలో అదనపు సౌకర్యాలైన డ్రైయిన్, త్రాగునీరు, అంతర్గత రోడ్ల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమం అనంతరం అక్కడే గతంలో చేపట్టి, నిర్మాణం పూర్తి కాని ఇందిరమ్మ ఇళ్ళని మంత్రి, కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఇంకనూ కావాల్సిన నిర్మాణ పనులు పూర్తి చేసి, పేదలకు అందించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏదులాపురం మునిసిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి ఏఎంసీ చైర్మన్ హరినాథ్ బాబు, కాంగ్రెస్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, మద్ది మల్లారెడ్డి, అంబటి సుబ్బారావు, ధరావత్ రామ్మూర్తి నాయక్, తమ్మినేని నవీన్, వెంకటనారాయణ, మొండెం వెంటేష్, అశోక్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, దివ్య, రాణేరు యాదగిరి, మురళి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే బుల్డోజర్లు వస్తాయి : రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి చిహ్నమైన 'కారు' గుర్తుకు ఓటేస్తారో, లేక విధ్వంసానికి ప్రతీకగా మారిన 'బుల్డోజర్'ను ఎంచుకుంటారో తేల్చుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉప ఎన్నిక ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లోని పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుపుతున్నారని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులు, చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా గరీబుల నివాసాలను కూల్చివేస్తున్నారని ధ్వజమెత్తారు. "కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి జరగదు, బుల్డోజర్లు మాత్రమే వస్తాయి. ప్రజలు ఈ విషయాన్ని స్పష్టంగా గ్రహించాలి" అని ఆయన హెచ్చరించారు. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని, ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. అభివృద్ధిని గాలికి వదిలేసి, రాష్ట్రాన్ని రూ. 2.80 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు.

హామీలన్నీ మోసమే...!

ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. నెలకు రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు అమలు కావాలంటే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడమే మార్గమని అన్నారు. "ఈ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోతేనే వారికి భయం పుట్టి హామీలను అమలు చేస్తారు. ఒకవేళ పొరపాటున గెలిపిస్తే, మనం ఎన్ని మోసాలు చేసినా ప్రజలు ఏమీ చేయలేరనే ధీమాతో ఉంటారు" అని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్లు, అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ పదవి, ముస్లింలకు ఖబరస్థాన్ స్థలం వంటి విషయాల్లోనూ కాంగ్రెస్ మోసపూరితంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. "ప్రజలను తెలిసి తెలిసి మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజం. గతంలో 'మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారు' అని ఆయనే స్వయంగా చెప్పారు" అని కేటీఆర్ గుర్తుచేశారు.

బీజేపీపైనా విమర్శలు

ఈ సందర్భంగా బీజేపీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏమాత్రం పనికిరాని పార్టీ అని, కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేయడం అంటే ఆ ఓటును మోరీలో వేసినట్లేనని ఆయన ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటుకు రూ. 10,000 పంచి గెలవాలని చూస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ నగరం తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని, అందుకు జూబ్లీహిల్స్ నుంచే నాంది పలకాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం మినహా రేవంత్ రెడ్డి ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.

## మా దేశంలో హిందువులపై దాడులు అబద్ధం మహమ్మద్ యూనస్

మొదటి పేజి తరువాయి



ఇదంతా భారత్ నుంచి ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేస్తున్న 'ఫేక్ న్యూస్' అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. గత వారం అమెరికన్ జర్నలిస్ట్ మెహదీ హసన్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం భారత్‌లో ఫేక్ న్యూస్ ఒక ప్రత్యేకతగా మారిపోయింది. అక్కడి నుంచి తప్పుడు వార్తలు వెల్లువెత్తుతున్నాయి" అని యూనస్ ఆరోపించారు. దేశంలో జరుగుతున్న కొన్ని సంఘటనలను మతపరమైనవిగా చిత్రీకరిస్తున్నారని, అవి కేవలం భూవివాదాలు వంటి స్థానిక సమస్యల కారణంగా పొరుగువారి మధ్య జరిగే సాధారణ గొడవలు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్ నిరంతరం ఒత్తిడి తెస్తున్నందున తమ ప్రభుత్వం చాలా అప్రమత్తంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు పెరిగాయని అంతర్జాతీయంగా వచ్చిన నివేదికలను ఆయన తోసిపుచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడులను 'అనాగరికమైనవి' అని అభివర్ణించడంపై యూనస్ స్పందిస్తూ "అసలు డొనాల్డ్ ట్రంప్ అలాంటి వ్యాఖ్యలు చేశారో లేదో, బంగ్లాదేశ్‌లో ఏం జరుగుతుందో ఆయనకు ఎంతవరకు తెలుసో కూడా సందేహమే" అని అన్నారు.అయితే, యూనస్ ప్రభుత్వ వాదనలకు భిన్నంగా, గత ఏడాది నవంబర్‌లో సుమారు 30,000 మంది హిందువులు తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఢాకా వీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. తమపై జరుగుతున్న దాడులు, వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. హిందూ మత గురువు చిన్మయ్ కృష్ణ దాస్‌పై పెట్టిన దేశద్రోహం కేసును ఉపసంహరించుకోవాలని కూడా వారు కోరారు.ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లోని హిందూ సమాజానికి యూనస్ ఒక విజ్ఞప్తి చేశారు. "మిమ్మల్ని మీరు కేవలం హిందువులుగా కాకుండా, ఈ దేశ పౌరులుగా చూడండి. నన్ను హిందువుగా భావించి రక్షించాలని అడగవద్దు. నేను ఈ దేశ పౌరుడిని, నాకు రాజ్యం నుంచి అన్ని రక్షణలు పొందే హక్కు ఉందని చెప్పండి. అప్పుడు మీకు మరింత రక్షణ లభిస్తుంది" అని ఆయన సూచించారు.

## నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడ్డ ఆర్డీఆర్ : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మొదటి పేజి తరువాయి

తన ఆరోగ్యం, వయసును సైతం లెక్కచేయకుండా తాను చేపట్టిన పాదయాత్రలో కూడా పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన స్వర్గీయ దామోదర్ రెడ్డి సంతాప సభలో పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు ఆయన మృతి చాలా బాధాకరంతో పాటు చింతిస్తున్నానని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆయన మృతి దురదృష్టకరమని పేర్కొంటూ ఘనమైన నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.దామోదర్ రెడ్డి జీవితమంతా ప్రజా శ్రేయస్సు కోసమే సాగిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న, అధికారపక్షంలో ఉన్న ఆయన ప్రజల పక్షాన్నే నిలిచారని కొనియాడారు. యువత రాజకీయాల్లోకి రావడానికి దామోదర్ రెడ్డి ఒక స్ఫూర్తిదాయకమని స్పష్టం చేశారు. ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గంలో విపత్కరమైన రాజకీయాలు ఉన్నప్పటికీ సమన్వయంతో ముందుకు సాగే వారని తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు తమ వైపు తిప్పుకోవడానికి ఎన్నో రకాలుగా ఒత్తిడిలు తెచ్చినప్పటికీ వాటన్నింటినీ లెక్కచేయకుండా తాను నమ్మిన సిద్ధాంతం ప్రకారం కాంగ్రెస్ పార్టీలో కొనసాగారని వివరించారు. అంతేకాకుండా సామాజిక న్యాయం కోసం ముందుకు సాగారని స్పష్టం చేశారు.

## ఇందిరా గాంధీ చేసిన పొరపాటు అదే.. ఆపరేషన్ బ్లూస్టార్‌పై చిదంబరం సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

పాల్గొన్న చిదంబరం ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "సైనిక అధికారుల పట్ల నాకు ఎలాంటి అగౌరవం లేదు, కానీ స్వర్ణ దేవాలయాన్ని స్వాధీనం చేసుకోవడానికి అది సరైన పద్ధతి కాదు. కొన్నేళ్ల తర్వాత సైన్యాన్ని దూరంగా ఉంచి, సరైన పద్ధతిలో ఎలా చేయాలో మేమే చూపించాం. బ్లూస్టార్ ఒక తప్పుడు విధానం, ఆ తప్పు వల్లే ఇందిరా గాంధీ తన జీవితాన్ని కోల్పోయారని నేను అంగీకరిస్తున్నాను" అని చిదంబరం స్పష్టం చేశారు. అయితే, ఆ నిర్ణయం కేవలం ఇందిరా గాంధీ ఒక్కరిదే కాదని, సైన్యం, పోలీసులు, నిఘా వర్గాలు, సివిల్ సర్వీస్ అధికారులందరి సమష్టి నిర్ణయమని ఆయన వివరించారు. ప్రస్తుత పంజాబ్ పరిస్థితిపై కూడా చిదంబరం స్పందించారు. పంజాబ్‌లో ఖలిస్థాన్ లేదా ప్రత్యేక దేశం కోసం డిమాండ్లు దాదాపుగా కనుమరుగయ్యాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ఆర్థిక దుస్థితేనని పేర్కొన్నారు. "నేను పంజాబ్‌లో పర్యటించినప్పుడు నాకు అర్థమైంది ఏమిటంటే, అక్కడ వేర్పాటువాదం దాదాపుగా చచ్చిపోయింది. ఆర్థిక సమస్యలే అసలైన సవాలుగా మారాయి" అని ఆయన తెలిపారు.

ఏమిటీ ఆపరేషన్ బ్లూస్టార్?

1984 జూన్ 1 నుంచి 8 వరకు అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంలో ఆపరేషన్ బ్లూస్టార్ జరిగింది. ఖలిస్థాన్ వేర్పాటువాద నేత జర్నైల్ సింగ్ భింద్రాన్‌వాలే, అతడి అనుచరులను ఆలయం నుంచి ఏరివేసేందుకు నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం సైనిక చర్య చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో వందలాది మంది మరణించారు. ఈ ఘటన సిక్కుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది. దీనికి ప్రతీకారంగా, అదే ఏడాది అక్టోబర్ 31న ఇందిరా గాంధీని ఆమె సిక్కు బాడీగార్డులే హత్య చేశారు.

## విశాఖకు గూగుల్... రాష్ట్ర చరిత్రలో ఇది ఒక మైలురాయి: ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర



ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ విశాఖపట్నంలో కార్యకలాపాలు ప్రారంభించడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక చారిత్రాత్మక మైలురాయి అని టీడీపీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషి వల్లే గూగుల్ వంటి ప్రపంచస్థాయి సంస్థలు రాష్ట్రం వైపు చూస్తున్నాయని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్ అభివృద్ధిలో మైక్రోసాఫ్ట్ ఎలాంటి కీలక పాత్ర పోషించిందో, ఇప్పుడు విశాఖపట్నం విషయంలో గూగుల్ అదే తరహా విప్లవాత్మక మార్పు తీసుకురానుందని ఆయన అన్నారు. రూ.55 వేల కోట్ల భారీ పెట్టుబడితో గూగుల్ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ క్లస్టర్, దక్షిణాసియాలోనే అతిపెద్దదిగా నిలవనుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠ ఇనుమడించడంతో పాటు, వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సింగిల్ విండో క్లియరెన్స్, పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం వంటి చర్యల ఫలితంగానే గూగుల్, టీసీఎస్, యాక్సెంచర్ వంటి సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని రవిచంద్ర వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో సాధించలేని పెట్టుబడులను, తమ కూటమి ప్రభుత్వం కేవలం 16 నెలల కాలంలోనే రాష్ట్రానికి తీసుకువచ్చిందని, ఇది సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల సమర్థ నాయకత్వానికి నిదర్శనమని ఆయన ప్రశంసించారు. అభివృద్ధి

# "బావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం"

### మాజీ కౌన్సిలర్ నడి కూడ సరిత యాదగిరి యాదవ్



**అక్షర విజేత షాద్నగర్ :** భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు,పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు చిన్నపిల్లల తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని, ప్రభుత్వాలకు సహకరించాలని 22వ వార్డు మాజీ కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్ అన్నారు. షాద్నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు అంజయ్య కాలనీలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ పాల్గొన్నారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు పోలియో డ్రాప్స్ మాజీ కౌన్సిలర్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నడి కూడా యాదగిరి యాదవ్, వెంకటేష్ యాదవ్, ఆశ వర్కర్ అండాలు, ఆర్పి అనురాధ కాలనీవాసులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రస్తుత సమాజంలో కరాటే శిక్షణ ఎంతో అవసరం

### విద్యార్థులకు బెల్టుల ప్రధానం చేసిన కరాటే మాస్టర్ జె.వి.రమణ చిన్న

### అవసరమని సీనియర్ కరాటే

### మాస్టర్ జెవి రమణ చిన్నలి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ప్రస్తుత సమాజంలో విద్యార్థిని విద్యార్థులకు చిన్ననాటి నుంచి కరాటే శిక్షణ ఎంతో అవసరమని సీనియర్ కరాటే మాస్టర్ జెవి రమణ(చిన్న) అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సుమన్ షాటోఖాన్ స్పోర్ట్స్ కరాటే దూ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదివారం స్థానిక మినీ ట్యాంక్ బండ్ పై బెల్టులు ప్రధానం చేసి మాట్లాడారు. కరాటే శిక్షణ ఆత్మరక్షణతో పాటు శారీరక దృఢత్వానికి తోడ్పడుతుందన్నారు. నిత్యం చదువుతో సతమతమవుతున్న విద్యార్థులకు కరాటే శిక్షణతో మానసికోల్లాసం కలిగి ఉత్సాహంగా ఉంటారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కరాటే శిక్షణలో ప్రోత్సహించాల్సిందిగా కోరారు. అనంతరం కరాటే శిక్షణ పొందిన విద్యార్థులు అక్షయ బ్రౌన్ బెల్ట్, విరాట్ పర్పుల్ బెల్ట్, జగన్నాథ్ సాయి బ్లూ బెల్ట్, అశృత్ ఆరంజ్ బెల్ట్, మహి, వర్షిత్ సంజయ్ లకు ఎల్లో బెల్టులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, హాజీ పాషా, కరాటే మాస్టర్ లు, కరాటే విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అరెరే ఎంత పని అయింది..!

### ప్రజా పంపిణీ రవాణా వాహనానికి ఎన్ని కష్టాలు...!!

### అసలు లోడే లేదు బురదలో దిగబడ్డ లారీ

### రేవల్లి మండల కేంద్రం ప్రధాన రహదారి పరిస్థితి







**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** లివనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని రేషన్ బియ్యాన్ని సప్లై చేయడానికి వచ్చిన %ఇూ 24 ఇూ% 3456 గల ప్రజా పంపిణీ రవాణా వాహనం రేవల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో రెండు రోజుల క్రితం పడిన చిన్నపాటి వర్షానికి గుంతలు మయంగా మారిన రోడ్డు లో గల రేషన్ షాప్ ఎదురుగా బురదలో ఇరుక్కుపోయిది సుమారు గంటపాటు అనేక రకాలుగా లారీ డ్రైవర్ తమ సిబ్బందితో కష్టపడి ఎటికేలకు లారీని బయటికి తీసి వెళ్లిపోవడం జరిగింది. ఇదంతా చూసినవారు అరెరే ఎంత పని అయింది అని ముక్కున వేలు వేసుకుంటున్నారు.

# జర్నలిస్ట్ శ్యామ్ కు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదినశుభాకాంక్షలు



**అక్షరవిజేత,పాపన్నపేట :** బతుకమ్మ చానల్ జిల్లా స్టాఫర్, దూప దీప నైవేద్య అర్చక సంఘం మెదక్ జిల్లా ప్రధానకార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ పెమ్మరాజు శ్యామ్ సుందర్ శర్మ కు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదినశుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ లీడర్ కె భరత్ గౌడ్ తదితర నాయకులు ఉన్నారు.

# భారత-అమెరికా సంబంధాలు - ట్రంప్ చేసిన అవమాన గాయాలు- గుణపాఠాలు : ఓ సమీక్ష



**అక్షర విజేత :** జనవరి 30, 2025 నుంచి డోనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, భారత్‌తో సంబంధాలు ఒక అనూహ్యంగా మలుపు తిరిగాయి. ఒకవైపు ట్రంప్ మీడియా ముందు అమెరికాకు భారత్‌ను 'మిత్ర దేశం'గానూ, ప్రధాని మంత్రి మోదీని 'సన్నిహిత మిత్రుడు'గా అనేక సార్లు ప్రశంసిస్తున్నాడు. మరోవైపు, ఆచరణలో భారత ఆర్థికం, రక్షణ, వలసల విషయాల్లో అత్యంత కఠిన వైఖరి తో చర్యలు తీసుకుంటూ వేదిస్తున్నారు . పైగా ప్రపంచ మీడియా ముందు భారత్ ను 'టారిఫ్ కింగ్'గా అవమానపరుస్తున్నాడు. ఈ రెండు ముఖాల ధోరణుల మధ్య, మోదీ ప్రభుత్వం ఎందుకు ట్రంప్‌ను నేరుగా మొఖంపై ఖండించకుండా, గాజా శాంతి ప్రణాళికను 'అవకాశం'గా చూసి ప్రశంసిస్తోంది? ఇది దౌత్య వ్యూహం కాకుండా, తీవ్ర వైఫల్యంగా కనిపిస్తోంది. ట్రంప్ మొదటి అధ్యక్ష కాలంలోనే (2017-21) భారత్‌పై 25 శాతం ఉక్కుపై సుంకాలు విధించి, హెచ్-1బీ వీసాలను నిలిపేశారు.దానితో భారతీయ ఐటీ కంపెనీలు, విద్యార్థులు గణనీయంగా నష్టపోయారు. 2018లో హ్యూస్టన్‌లో మోదీ "అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్" అని ప్రకటించి, అమెరికాలోని భారతీయులను ట్రంప్ మద్దతుకు పిలుపు ఇచ్చారు. ఫలితంగా, భారతీయ ఓటర్లు ట్రంప్‌ను గెలిపించడానికి కృషి చేశారు. కానీ ఇప్పుడు, రెండో టెర్మ్‌లో ఈ చర్యలు మరింత తీవ్రమవుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబర్ వరకు, భారత్‌పై 25 శాతం సుంకాలు విధించి, రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ దిగుమతులు కారణంగా మరో 25 శాతం అదనపు సుంకాలు (మొత్తం 50 శాతం) ప్రకటించారు.దీనితో ఉక్కు, అల్యూమినియం, జౌళి, ఔషధాలు, సముద్ర ఆహారాలు, ముత్యాలు బంగారు ఆభరణాల వంటి భారత్ ఎగుమతులకు గండి పడింది.దానితో భారత్ ఎగుమతులు దాదాపు నామమాత్రం అయ్యాయి. ఆగస్టు 2025 నాటికి, ఈ సుంకాలు భారత ఎగుమతులపై సుమారు %వి%10 బిలియన్ల నష్టాన్ని కలిగించాయని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ట్రంప్ సలహాదారు పీటర్ నవార్రో భారత-రష్యా సంబంధాలను 'మృత ఆర్థిక వ్యవస్థలు'గా విమర్శించి, భారత్‌ను 'పుటిన్ పిగ్గీ బ్యాంక్'గా పిలిచాడు.అలాగే వీసా విధానాల్లో కూడా కఠినత: హె-1బీ దరఖాస్తులకు %వి%1 లక్ష (సుమారు రూ.8.4 కోట్లు) ఫీజు విధించారు. ఇది 2023లో %వి%94,000 మీడియన్ వేతనానికి మించి ఉంది. విద్యార్థి, కుటుంబ వీసాలపై 66 కొత్త నియమాలు మరింత కఠినం చేశారు. ఫిబ్రవరి-మే 2025 మధ్య, 1,000 మందికి పైగా భారతీయులను 'చట్టవిరుద్ధమైన వలసవాదులు'గా ఆరోపించి, అరెస్ట్ చేసి, అమెరికా సైనిక కార్గో విమానాల్లో అవమానకరంగా డిపోర్ట్ చేశారు. ఇది భారతీయ ఐటీ, హెల్త్‌కేర్ సెక్టార్లకు %వి%5 బిలియన్ల ప్రభావం చూపింది. ఇలాంటి చర్యల మధ్య, మోదీ ట్రంప్‌ను నేరుగా ఖండించకుండా, ఇజ్రాయిల్ మద్దతుతో ట్రంప్ ప్రతిపాదించిన "గాజా శాంతి" ప్రణాళికను ప్రశంసించటం ద్వారా ప్రసన్నం చేసుకోవాలని భావిస్తున్నట్లు కనపడుతుంది. సెప్టెంబర్ 30, 2025 నుంచి, మోదీ నాలుగుసార్లు ఈ ప్లాన్‌ను స్వాగతిస్తూ... లో పోస్టులు, ఫోన్ కాల్స్ ద్వారా వ్యక్తపరిచారు.ఈ శాంతి ఒప్పందం మేరకు గాజా, పాలస్తీనా ప్రజలకు,వారి ఆకాంక్షలను నెరవేరుస్తుందో ఇప్పుడే చెప్పలేము.పైగా ట్రంప్ ఈ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా తీసుకోలేదు.నోబుల్ శాంతి బహుమతి తనకు రావాలన్న తొందరలో ఈ ప్రణాళికా ప్రకటన విడుదల చేశారు. ఇప్పుడు ట్రంప్ నోబుల్ కలలు,కల్లలయ్యాయి. ఈ నేపథ్యంలో గాజా - ఇజ్రేయిల్ సంబంధాలు ఏ మలుపు తిరుగుతోంది ఇప్పటికిప్పుడు చెప్పలేం. పైగా ట్రంప్ 'మాట పై నిలబడే' మనిషి కాదు.తరచుగా తాను స్వయంగా ప్రకటించిన నిర్ణయాలను వెంటనే మార్చి వేయటం మనకు తెలుసిందే.అలాగే "హిస్టారిక్ గాజా పీస్ ప్లాన్" అని అభివర్ణిస్తూ, ట్రంప్, నెతన్యాహు ప్రయత్నాలను మోదీ గొప్పగా పొగిడారు. బాగానే ఉంది కానీ, ఈ ప్లాన్ పాలస్తీనియన్లకు న్యాయం చేస్తుందా? 10వ అంశంలో, గాజా పునర్నిర్మాణం, పాలస్తీనా అథారిటీ సంస్కరణల తర్వాత 'స్వయం నిర్ణయాధికారం' వస్తుందని చెప్పినా, ఇది ట్రంప్, టోనీ బ్లెయిర్‌ల 'బోర్డ్ ఆఫ్ పీస్' పర్యవేక్షణలో గాజాను వలస పాలనా ప్రాంతంగా మార్చే విధంగా కనిపిస్తుంది. బందీల విడుదల, మానవతా సహాయం వంటివి తాత్కాలిక ఉపశమనంలా కనిపిస్తున్నాయి. పాలస్తీనా "స్వతంత్ర స్వప్నానికి" ఇంకా చాలా దూరం పరస్పరం నమ్మకంతో పనిచేయాల్సి ఉంటుంది. ఇంకా పాకిస్తాన్ విషయం మరింత బాధాకరం. ఏప్రిల్ 22, 2025న పహల్గాం (కాశ్మీర్)లో జరిగిన ఉగ్రదాడిలో 25 మంది టూరిస్టులు మరణించారు. దానికి మూలం పాకిస్తాన్ అని అందరికీ తెలుసు.కానీ ట్రంప్ పాకిస్తాన్ ను ఈ విషయంలో నేరుగా ఖండించ లేదు. మే 7న భారత్ 'ఆపరేషన్ సిందూర్'లో పాక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై భారత్ స్ట్రైక్స్ చేసింది, కానీ ట్రంప్ దాన్ని 'తాను మధ్యవర్తిత్వం చేశాను' అని అబద్ధాలు చెప్పుకుంటున్నాడు. పైగా సంప్రదాయానికి పూర్తిగా భిన్నంగా ఆయన వ్యవహరించారు. జూన్ 18న వైట్ హౌస్‌లో పాక్ ఆర్మీ చీఫ్ అసిం మునీర్‌కు గౌరవంతో ఆహ్వానించారు , 'గ్రేట్ గై' గా అంటూ అతనిని పిలిచాడు. అలాగే (ఐ.ఎం.ఎఫ్.) నుంచి పాక్‌కు %వి%1 బిలియన్ రుణం, (ఏడీబీ) ఫండింగ్‌కు అమెరికా తన మద్దతు ఇచ్చాయి,ఈ విషయంలో భారత్ వ్యక్తం చేసిన వ్యతిరేకతకు ట్రంప్ ఏమాత్రం పట్టించుకోలేదు. సెప్టెంబర్ 25న పాక్ పీఎం షెహబాజ్ షరీఫ్‌తో కలిసి, రేర్ ఎర్త్ మినరల్స్ సరఫరా, అరేబియా సముద్రంలో ఓడరేవు నిర్మాణానికి ఆహ్వానించారు. ఇది భారత్‌ను ప్రత్యక్షంగా అవమానించడమే కాకుండా, 9/11, ఒసామా బిన్ లాడెన్ విషయాల్లో అమెరికా గత చరిత్ర ను మర్చిపోయినట్టు కనిపిస్తోంది. ఈ పరిస్థితి భారత దౌత్య వ్యవస్థ పనితీరు పై 'మచ్చ' గా ఈ వైఫల్యాన్ని గుర్తించాలి. మోదీ ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేసిన భారత్ దౌత్య చరిత్ర మర్చిపోదు. ఇప్పుడు మోదీ ఘనమైన మాటలతో ప్రపంచంలో భారత్ లో తన పాత్రను గురించి ఘనంగా "విశ్వ గురువు" గా చెప్పుకుంటున్నారు. కానీ, వాస్తవాలు కఠినంగా ఉన్నాయి. కొద్దిమంది మిత్రులతో ఆర్థికంగా "బ్రిక్స్' వైపు మొగ్గ చూపుతున్నారు. ట్రంప్ వంటి 'ట్రాన్సాక్షనల్' నాయకుల ముందు, హేతుబద్ధమైన విదేశాంగ విధానం, వాణిజ్య-పెట్టుబడుల్లో స్వయం సమృద్ధి మాత్రమే ప్రత్యామ్నాయం కాగలదు.మోదీ అమెరికా తో "అతి" స్నేహం విషయంలో ఇప్పుడు పశ్చాత్తాపాలకు బదులు, పట్టుదలతో కొత్త మార్గాలును వెతకాల్సిన సమయం. భారత ఆర్థిక, రక్షణ, అభివృద్ధి పై రష్యా, చైనా, ఇతర దేశాలతో నూతన సంబంధాలు కుదుర్చుకోవాలి.ట్రంప్ కు మన స్వదేశీ ఉత్పత్తులపై పూర్తి దృష్టి పెట్టాలి. ట్రంప్ ఆగడాలకు మన స్టార్టప్ కంపెనీలతో గుణపాఠం నేర్పాలి. లేకపోతే, ట్రంప్ మాటల మధురం ...చర్యలలో చీకటిని మరింత లోతుగా చూడాల్సి వస్తుంది. అమెరికాకు భారత్ అత్యంత విధేయత చూడనవసరం లేదు. అమెరికా ఉత్పత్తులను భారత్ విశాల మార్కెట్ లో గట్టి గుణపాఠం నేర్పాలి.మన భారతీయ సాంకేతిక నిపుణుల కృషి వల్లనే అమెరికా గోప్ప దేశం కాగలిగింది. అమెరికా ఉత్పత్తులను భారత్ లో 140 కోట్ల వినియోగదారులు తిరస్కరించే ప్రచారాన్ని మోదీ స్వయంగా చేపట్టాలి "స్వదేశీ ఉత్పత్తులనే వాడుకుందాం " అనే పిలుపును భారత ప్రజల్లో విస్తృతంగా తీసుకు పోవాలి. ట్రంప్ స్నేహంతో అంతర్జాతీయంగా భారత్ పోగొట్టుకున్న ప్రతిష్టను తిరిగి మోదీ తీసుకురావాలి.అమెరికాయేతర దేశాలతో వర్తక, వాణిజ్య సంబంధాలు మెరుగు పరచుకోవాలి. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మన యువతకు ఇక్కడే అవకాశాలు కల్పించాలి.

"జై స్వదేశీ భారత్" నినాదంతో భారత ప్రధాని ముందుకు కదలాలి.

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# చట్టాన్ని కమ్మేస్తున్న కుల చుట్టం



**అక్షర విజేత :** దేశంలో విజ్ఞానం ఎంత పెరుగుతుందో వినాశనం కూడా అంతే పెరుగుతోంది. సాంకేతిక విజ్ఞాన యుగంలోనూ మతాన్ని ప్రతిక్షేపించడం విడ్డూరం. ఆధునికంగా ముందుకెళుతున్న కొద్ది కులం భావన బలోపేతం అవుతోంది కానీ పతనస్థాయికి చేరుకోవడం లేదు. ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై బూటు విసిరిన ఘటన తెలిసిందే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. ఇంతలోనే మరో వార్త కలకలం రేగింది. చండీగఢ్ లో ఐపీఎస్ ఆఫీసర్ హైదరాబాద్ కు చెందిన పురాణ్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమైన విషయం. తన సూసైడ్ లో ఉన్నతాధికారుల వేధింపులు కుల వివక్ష, దౌర్జన్యాలు, వేధింపులు తట్టుకోలేకనే ఆత్మహత్య చేసుకున్నట్లు రాసుకున్నారు. దీనిపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో పాటు పలువురు నేతలు కూడా స్పందించి హర్యానాలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింద్రు. ఇలాంటి కుల వివక్షత బిజెపి హాయంలోనే ఎక్కువగా ఉన్నట్లు జాతీయ క్రైమ్ నివేదించిందని గుర్తు చేసింద్రు. ఒక పోలీస్ అధికారి తన ఫిర్యాదును, ఆవేదనను చట్టం. ముందు పెట్టలేక ఆత్మహత్య చేసుకోవడం నిజంగా దౌర్భగ్యమే. ఆయన రాసిన సూసైడ్ నోట్ వ్యక్తిగత బాధకాదు, సమాజంలో జరుగుతున్న అసంఘటిత ఘటనలపై యుద్ధం. రాజ్యాంగం సమానత్వం అంటోంది. కానీ కులం ముందు ఎవ్వరూ సమానం కాదని కుల వ్యవస్థ బలంగా పట్టు పడుతోంది. ఒక ఐపీఎస్ అధికారి కూడా కులం బారినపడి ప్రాణాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఉందంటే ఇక సాధారణ పౌరునికి న్యాయం ఎక్కడన్నదే ప్రశ్న మిగతా వర్గాల్లో వస్తోంది. మంగళవారం జరిగిన ఈ దారుణం వెనుక వాస్తవాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడం పోలీస్ శాఖలోని కుల వ్యతిరేకతను ఎత్తిచూపుతున్నాయి. ఇది వ్యక్తి మరణం కాదు..కుల వ్యవస్థ చేసిన హత్య గానే భావించాలి. ఆంధ్రప్రదేశ్ కు చెందిన పురాణ కుమార్ 2001కి చెందిన ఐపీఎస్ అధికారి, చండీగఢ్ ని తన నివాసంలో ఈ నెల 7న సర్వీస్ రివాల్వర్ కాల్చుకుని చనిపోయాడు. మొదట ఆత్మహత్యను వ్యక్తిగతంగానే అందరూ భావించినా సూసైడ్ నోట్ దొరికిన తర్వాతే అసలు విషయం బయటపడింది. తనను తక్కువ చేసిన వ్యవస్థ గురించి, కులం కారణంగా ఎదుర్కొన్న అవమానాలతో ఆయనపడ్డ 'మరణ'వేదన స్వతంత్ర దేశంలో ఘోరమైన పరిస్థితి. సూసైడ్నోట్లో డీజీపీ, పోలీస్ అధికారుల పేర్లు ఉన్నా వాటిని పోలీసులు బయటకు చెప్పలేదు. అయితే పురాణ్ పేరుతో అతని వ్యక్తిగత సహాయకుడు లంచం తీసుకున్నాడన్న ఓ మద్యం కాంట్రాక్టర్ ఫిర్యాదుతో పురాణ్ పేరును ఉన్నతాధికారులు ఎఫ్ఐఆర్లో చేర్చడంతో ఆయన తీవ్రంగా కలత చెందినట్టు లేఖ ద్వారా స్పష్టమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఐపీఎస్ అధికారి పేరును చేర్చడం అధికారుల కక్ష సాధింపే. డిపార్ట్మెంట్లో కులవివక్ష ఎక్కువైందని, గత కొన్నేండ్లుగా మానసికంగా వేధిస్తున్నారని సూసైడ్ నోట్లో ఉంది. అణగారిన కులాలకు చెందినవారు పైకి ఎదగడాన్ని పెత్తందారితనం ఒప్పుకోదు. సహించదు కదా..! అందుకే ప్రాధాన్యతలేని పోస్టుకు అతన్ని ట్రాన్స్ ఫర్ చేశారనేది వాస్తవం. 2008లోనూ ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి వేధింపుల పై పురాణ్ జాతీయ ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. కులం పేరుతో పురాన్ కుమార్ ను టార్గెట్ చేసింద్రు. తెలంగాణ నుంచి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇప్పటికే బాధ్యులనే వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని హర్యాన గవర్నమెంట్ కు విజ్ఞప్తి చేసింద్రు. ఒక తెలుగు వ్యక్తిని మరో భాష రాష్ట్రానికి బదిలీ చేసి కులం పేరుతో మరణించేలా చేసిన విధానం స్వాతంత్రం వచ్చిన భారతదేశంలో ఇలాంటి ఘటనలో జరుగుతుండడం సిగ్గుచేటు. పోలీస్ వ్యవస్థలో వేధింపులు మితిమీరిపోయాయి అనడానికి వాస్తవిక రూపం ఇదే. కులం మచ్చ అధికారులకే కాదు న్యాయం చెప్పే వాదులకు కూడా పరోక్షంగా అంటుకున్నదే. మొన్న జరిగిన జస్టిస్ గవాహిపై సనాతన ధర్మంపై ప్రస్తావించినందుకు బూటు విసరడం న్యాయవ్యవస్థలోనూ కులం చట్టంతో నడిపిస్తుందనడానికి నిదర్శనమే. సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయ్ పై దాడి, ఐపీఎస్ అధికారి పురాణ కుమార్ ఆత్మహత్య అనేవి ఘటనలు వేరు కావచ్చు కానీ, ఈ రెండింట్లో దాగి ఉన్న మూల సూత్రం కులం. దేశంలో హిందూత్వ రాజకీయాలు 'సనాతన' ధర్మం పేరుకు ప్రాధాన్యత ఇచ్చి దళితులు అన్నగారికి వర్గాలపై పరోక్షంగా దాడులు చేయడం కొన్ని సందర్భాల్లో భౌతిక దాడులు చేయడము రాజ్యాంగ విరుద్ధమే. మరి రాజ్యాంగం చెబుతున్న సమానత్వానికి మనం ఎంతవరకు ముందుకు తీసుకుపోతున్నామో గమనించుకోవాల్సిన అవసరం ఉంది. జస్టిస్ గవాయ్ పైనే కాదు పురాన్ కుమార్ ఆత్మహత్యపై డీజీపీ, ఉన్నత అధికారులపై విచారణ పారిదర్శకంగా జరుగుతుందనే నమ్మకం ఉంటుందా..? వ్యక్తిగత ఆత్మహత్యగా చిత్రీకరించిన అధికారులు సూసైడ్ నోటిని ఆధారంగా విచారణకు సహకరించేలా ఉంటుందా...? అంటే ఏమాత్రం ఉండదు... ఏది ఏమైనా కులానికి రక్షణగా ఉండే అధికార యంత్రాంగం న్యాయాన్ని పట్టించుకోకపోవడం ముమ్మాటికి తప్పిదమే.

పట్ట. హరి ప్రసాద్, కంటెంట్ ఎడిటర్

ఫోన్: 8790 84 3009

# మైదాన ప్రాంత బస్ డిపో ను పరి శీలించిన మంత్రి ఏజెన్సీ

### ప్రాంతం లో బస్సు డిపో కావడం ఇష్టం లేక పనులను

### పర్యిలించక పోవడం బాధాకరం

### డా జాడి రామరాజు నేత



**అక్షర విజేత ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి :** ఏటూరునాగారం ఆదివారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో ఆర్ డి ఎస్ వ్యవస్థాపకులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ నాటి ములుగు ఎమ్మెల్యే నేటి తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రి కి ఏజెన్సీప్రాంతం అభివృద్ధి కావడం ఇష్టం లేకనే ఏటూరునాగారం బస్సు డిపో పనులు ఆలస్యం గా నడుస్తున్నా పట్టించు కోలేదు పరిశీలన చెయ్యక బాధాకరంఅన్నారు అదేవిదంగా ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంతలో ఉన్నా మేధావులకు పత్రిక మిత్రులకు ఏజెన్సీ ప్రాంతం పై వివక్షత చూపిస్తున్న మంత్రి విధానం చూడండి మైదాన ప్రాంతం లో నిర్మించే మోడల్ బస్సు డిపో ను రోజు తప్పా రోజు పరిశీలన చేస్తూ వేగవంతం చెయ్యాలని గూట్టేదారులపైఒత్తిడి తీస్తున్నా మంత్రి కి ఏటూరునాగారం బస్సు డిపో గురించి ఎందుకు పట్టించు కోవడం లేదో ఏజెన్సీ ప్రాంత బడుగు బలహీన వర్గాల ప్రజలకు చెప్పాలని అన్నారు అదేవిదంగా మైదాన ప్రాంత నాయకురాలు నాటి ఎమ్మెల్యే నేటి తెలంగాణ మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి కి ఏటూరునాగారం బస్సు డిపో కావడం ఇష్టం లేకానే నాటి ముఖ్యమంత్రి నేటి ప్రతి పక్ష నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2022లో భారీ వర్షాల కారణం గా ఏజెన్సీప్రాంతం లో పర్యటన చేసినప్పుడు ములుగు ఎమ్మెల్యే గా ఉన్నా మైదాన ప్రాంత నాయకురాలు ను అడిగినప్పుడే ఏటూరునాగారం బస్సు డిపో వొద్దు మైదాన ప్రాంతం ములుగు లో బస్సు డిపో ముద్దు అని చెప్పడం తో నాటి బి ఆర్ ఎస్ నాయకులు జెడ్పి చైర్మన్ మరియు నాటి బి ఆర్ ఎస్ నాయకులు నేటి బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు పాలాభి షేకం చేసిన చరిత్ర చుసిన తర్వాత నైనా ఏజెన్సీ ప్రాంత కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకులు జెండాలు మొయ్యడం బందు పెట్టక పోవడం బాధాకరం అన్నారు అదేవిదంగా ఇప్పటికైనా మైదాన ప్రాంత నాయకులు నాటి ఎమ్మెల్యే నేటి తెలంగాణ గ్రామీణ నీటి పారుదల శాఖ మంత్రి మరియు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు దొరబాబు వలన ఏజెన్సీ ప్రాంతానికి ఎటువంటి ప్రయోజనం లేదాని అన్నారు ఇప్పటికైనా. కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకుల జెండాలు మొయ్యడంబంద్ పెట్టి ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందే విదంగా చూడాలని ఏటూరునాగారం మున్సిపాలిటీ అయ్యేవిదంగా నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి పై న మరియు మంత్రి కనుసన్నలో మంత్రి ఆదేశాలు తుచ తప్పకుండ పాటిస్తున్నా బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు దొర బాబు పై ఒత్తిడి తీసుకొని వస్తనే ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి అవుతుందని ఆర్ డి ఎస్ వ్యవస్థాపకులు డా జాడి రామరాజు నేత అన్నారు

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ బస్ స్టాండ్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయ లక్ష్మీ,టౌన్ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య ,కొందుర్గ్ మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి,అగ్గనూర్ బస్వం,చెంది తిరుపతి రెడ్డి, కరుణాకర్, కొప్పునూరి ప్రవీణ్,నక్క బలరాజ్,యాదిగిరి యాదవ్, మాధవలు,ముబారక్ అలీ ఖాన్, ఖదీర్,జయ ప్రకాష్, రవితేజ బాలగంగాధర్ తిలక్ సీతారాం ప్రభు అనిల్,రాజు నాయక్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల పదవి కోసం అందరి అభిప్రాయాలను సేకరించి పిసిసి కి సిఫార్సు చేస్తాం

ఆశావహులు వారి బయోడేటా లు ఇవ్వాలి

ఏఐసీసీ పరిశీలకులు జ్యోతి రౌతేలా

హాజరైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు







**అక్షరవిజేత,పాపన్నపేట :** కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలు, నాయకులు అందరి అభిప్రాయంతోనే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం ఉంటుందని ఏఐసీసీ అబ్జర్వర్ జ్యోతి రౌతేలా తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఆదివారం డిసిసి అధ్యక్షుడి ఎంపికకు అభిప్రాయ సేకరణ కార్యక్రమం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అధ్యక్షతన పీసీసీ కోఆర్డినేటర్ అహ్మద్ నసీర్, వరలక్ష్మి, జగదీశ్వర్ రావుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి రౌతేలా మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో ఏఐసీసీ సూచన మేరకు డీసీసీ అధ్యక్షులు నియామకం కోసం ప్రత్యేక అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు. నియమించిన కమిటీ ఆయా మండల, బ్లాక్, జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గాలు బ్లాక్ స్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి అభిప్రాయ సేకరణను తీసుకుంటున్నట్లు వెల్లడించారు. డీసీసీల నియామకంలో పారదర్శకంగా పార్టీ కోసం పని చేసే వారికి అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ఇందులో ముఖ్యంగా బ్లాక్ స్థాయిలో నేతల అభిప్రాయంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఎవరైతే బాగుంటారు అనే అభిప్రాయాన్ని కార్యకర్తల వద్ద నుంచి తీసుకున్నట్లు వివరించారు. అందరి అభిప్రాయం తీసుకున్న తర్వాత వారికి సంబంధించిన పేర్లను పీసీసీకి అందజేస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల డిసిసి ల కోసం అభిప్రాయం సేకరించిన వారి పేర్లను పీసీసీకి అందిస్తే వారు ఏ ఐ సీ సి కి పంపిస్తారని, అక్కడ అధ్యక్షుడి నియామకం ప్రకటిస్తుందని చెప్పారు. ఇందులో ఎవరి ప్రమేయం ఉండదని నేతల అభిప్రాయాలు ప్రధానంగా తీసుకుంటామని వెల్లడించారు. ఒక వర్గానికి కాకుండా అన్ని వర్గాలు ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పదవి ఆశిస్తున్న వారి వివరాలతో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఎఐసిసి అభిప్రాయ సేకరణతోనే అధ్యక్షులు నియామకం చేపడుతుందని, ఇదంతా పారదర్శకంగా ఉంటుందని వివరించారు.అందరూ ఏ ఒక్కరి ప్రమేయం లేకుండా అభిప్రాయంతోనే బీసీసీలను నియామకం చేయడం వల్ల పార్టీ మరింత బలోపితమయ్యే అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే అధిష్టానం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మెదక్ తో పాటు సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలో కూడా ఇదే విధానంలో అభిప్రాయ ఉంటుందన్న ఉద్దేశంతోనే సేకరణ తీసుకుంటున్నట్లు వివరించారు. డిసిసి పదవి ఆశించేవారు వారి పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పీసీసీకు పంపిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు ఆవుల రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుప్రభాతరావు, మ్యాడమ్ బాలకృష్ణ, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, మహిళా డిసిసి అధ్యక్షురాలు వర లక్ష్మీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశురామ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ లీడర్లు శ్రీనివాస్ చౌదరి, పి ప్రశాంత్ రెడ్డి,పి ప్రభాకర్ రెడ్డి,తదితర మెదక్,నర్సాపూర్,దుబ్బాక, నియోజకవర్గాల వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

గత 21 నెలల్లో 12 కోట్ల 47 లక్షతో అభివృద్ధి పనులు చేపట్టాం

ఎదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి.





**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ:-** పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఏదులాపురం మున్సిపాలిటీలోని చిన్న వెంకటగిరి ప్రాంతంలో ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జిం2 కాలనీ వరకు ప్రతిపాదించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ**

ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జిం2 కాలనీ వయా ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2 వరకు బీటీ రోడ్డును కోటి 71 లక్షలతో శంకుస్థాపన చేసుకున్నామని, ప్రజా దీవెనలతో ఏర్పడ్డ ఇందిరమ్మ ప్రభుత్వం హయాంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కోటి 53 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, 2 కోట్ల 65 లక్షల రూపాయలతో మినీ స్టేడియం నిర్మిస్తున్నామని, మంచి నీటి సరఫరా కోసం సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. వెంకటగిరి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా జంగాల కాలనీ వరకు కోటి 32 లక్షలతో, ప్రకాష్ నగర్ బ్రిడ్జి నుంచి ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బి రోడ్డు వయా కోట నారాయణపురం ఇందిరమ్మ కాలనీ వరకు 2 కోట్ల 50 లక్షల రూపాయలతో, వెంకటగిరి ఎస్సీ, బిసి కాలనీ నుండి గుదిమల్ల వరకు 2 కోట్ల 4 లక్షలతో మంజూరు చేసామని, వీటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గడిచిన 21 నెలల్లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 12 కోట్ల 47 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్థికంగా నష్టం చేస్తూ భారీగా అప్పులు చేసినప్పటికీ, సాకులు చెప్పకుండా ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఎంత దూరం ప్రయాణం చేసిన ఉచిత బస్సు సౌకర్యం, ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, నిరుపేదలకు నూతనంగా 17 లక్షల రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం లోని 25 లక్షల పైగా రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేలు పెంచి 9 రోజులలో 9 వేల కోట్లు జమ చేశామని, పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, పిల్లలకు కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. గడిచిన ప్రభుత్వ హయాంలో రెండు పడక గదుల ఇండ్ల పేరిట ప్రజల చిరకాల కోరికను విస్మరించారని అన్నారు. మన ఇందిరమ్మ రాజ్యంలో మొదటి సంవత్సరంలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని , ఏదులాపురంలో మొదటి విడతలో 80 ఇందిరమ్మ ఇండ్లు అందించామని అన్నారు. అర్హులైన పేదలందరికీ మరో మూడు విడతలలో రాజకీయాలకతీతంగా సొంత ఇండ్లు ఉండే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసి పేదలకు అందించే కార్యక్రమం చేపడతామని తెలిపారు.

**కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,**

కోటి 71 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని, దీని వల్ల ఇందిరమ్మ కాలనీలోని వందలాది కుటుంబాలకు ఖమ్మం కోదాడ రోడ్డు కనెక్టివిటీ వస్తుందని అన్నారు. మంత్రి సహకారంతో ఏదులాపురం మున్సిపాలిటీలో అదనపు నిధులు మంజూరు చేసుకుంటూ కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలో అదనపు సౌకర్యాలైన డ్రైయిన్, త్రాగునీరు, అంతర్గత రోడ్ల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమ అనంతరం అక్కడే గతంలో చేపట్టి, నిర్మాణం పూర్తి కాని ఇందిరమ్మ ఇళ్ళని మంత్రి, కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఇంకనూ కావాల్సిన నిర్మాణ పనులు పూర్తిచేసి, పేదలకు అందించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో ఖమ్మంకు నూతన శోభ

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

టీటీడీ దేవస్థానం నిర్మాణం పూర్తయితే జిల్లా ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి

ఖమ్మంలో తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణానికి అనువైన స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్.







**అక్షర విజేత ఖమ్మం:-** కొత్తగా నిర్మించనున్న తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లా ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు కావలసిన స్థలాల సేకరణ కోసం ఆదివారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. దేవాలయంకు సరిపడ అనువైన భూమి కోసం అధికారులతో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. నగరంలోని 15వ డివిజన్ కొత్తగూడెం, అల్లీపురం లోని ప్రభుత్వ భూములు, అత్యంత ప్రాధాన్యత కలిగిన స్థలాల సేకరణ సాధ్యాసాధ్యాలపై మ్యాప్ లను పరిశీలన చేసి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం కోసం పలు స్థలాల ప్రతిపాదనలు పరిశీలించామన్నారు. టీటీడీ దేవస్థానం ప్రాశస్త్య ప్రమాణాలకు అనుగుణంగా రహదారి సామీప్యత, ఆలయంతో పాటు ఎక్కువ సంఖ్యలో వసతి గృహాల ఏర్పాటు అనుకూలత ఆధారంగా రెండు, మూడు స్థలాలకు ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. టీటీడీ అధికారులు, స్థపతి, పండితులు ఖమ్మం నగరానికి వచ్చి ప్రతిపాదిత స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆలయంకు అనువైన భూమిని ఖరారు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఖమ్మం అర్డీవో నరసింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఓ రాజకీయ కుట్ర

చైతన్యమైన దళితుల మధ్య రిజర్వేషన్ల పేరుతో వర్గపోరుకు నాంది

శాస్త్రీయత లేని రాష్ట్ర జనాభా లెక్కలతో ఎస్సీ రిజర్వేషన్లు..?

మాల సామాజిక నేతల్లారా.రాజకీయ చెంచాగిరి వదిలేసి జాతిపట్ల ఉద్యమ పోరుకు మద్దతుగా నిలవండి

విలేకరుల సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్





**అక్షర విజేత ఖమ్మం:-** ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర జరిగిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అండ్ రాక్స్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ... దళితులకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటాలు, సామాజిక న్యాయం ? మిగతా వాటికి అక్కర్లేదా? రేవంత్ రెడ్డి, చంద్రబాబు అనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా..? వారు జనాభా దామాషా ప్రకారం ముఖ్యమంత్రి పదవులను ఇచ్చేస్తారు అని ప్రశ్నించారు..? ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని ప్రధాని మోడీ దేశం మొత్తం చేశాడని విమర్శించారు. శాస్త్రీయతలేని రాష్ట్ర జనాభా లెక్కలతో ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందని, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ జీ అని నిలదీశారు. అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ ఉప-కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు..? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించి నిలదీశారు. తెలంగాణ, ఆంధ్ర ముఖ్యమంత్రులు రేవంత్, చంద్రబాబు మాల సామాజిక వర్గంపై కుట్రపన్ని అణిచి వేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తూ ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోర అన్యాయం అన్నారు. చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు, రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప, జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాల న్నారు. రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులరా.. మాల జాతిని తొక్కేస్తూ ఉన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి, మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండని గొంతెత్తారు. తెలుగు రాష్ట్రాల్లో మాల సామాజికవర్గం పూర్తిగా ఉనికిని కోల్పోయామని, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామ ప్రభాకర్ రావు, బల్లెం లక్ష్మణ్, మిరియాల బాలశౌరి, తోట దుర్గాప్రసాద్, కనికెళ్ళ నాని, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోటనందూరు మండల సెక్రెటరీ ముక్కుడుపల్లి బాబురావు భార్య నాగలక్ష్మి ని పరామర్శించిన తుని నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు....



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం,కోటనందూరు మండలం మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ బాబురావు భార్య నాగలక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చిన మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ భార్య నాగలక్ష్మి విమర్శించిన తుని నియోజకవర్గం ఎస్సీ సెల్ సభ్యులులంక కృపానందం ,జిగటాలవీరబాబు ,గరిసింగుదొరబాబు , గంగాధర్, చిట్టుమూరి శివ ఏడిద రవికుమార్ కోటనందూరు మండల ఎస్సీ సెల్అధ్యక్షులు.బండినానిబాబు .ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తోలం విజయ్ రాజు.మోటాకట్టు ప్రసాద్ ,కురందాసురాంబాబు కాపరపు బాలు , ఇజంకోదండ రాంబాబు మరియు కోటనందూరు సర్పంచ్ అభ్యర్థి కొరుప్రోలు నాగగిరి గోవర్ధన్ రావు. ( కృష్ణ )ఉల్లూరి కనకదుర్గ శ్రీను . చింతల దొరబాబు మరియు తుని తొండంగి కోటనందూరు మండల ఎస్సీ సెల్ సభ్యులుతదితరులు నాగలక్ష్మి యొక్క ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్పునిచ్చారు.

# సాయిబాబా నవరాత్రులు ముగింపు మహానదాన కార్యక్రమం......



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం,కోటనందూరు మండలం కోటనందూరు రాజుల వీధిలో గల ఆంజనేయ స్వామి గుడి వద్ద అందుకుంటున్న శ్రీ శ్రీ శిరిడి సాయిబాబా వారి నవరాత్రులు ఆలయ కమిటీ సభ్యులు మామిడి అప్పారావు, పంపరబోయిన శివన్నారాయణ, పంపరబోయి నాగేశ్వరరావు మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు యనమల రాజేష్, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, చింతమనేడి అబ్బాయి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంకమ్మ రెడ్డి రమేష్, మండల పార్టీ ప్రెసిడెంట్ పోతల సూరిబాబు ముఖ్య అతిథులుగా విచ్చేసి బాబా వారి ఆశీర్వాదం తీసుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా బాబా వారికి నవరాత్రులు నిర్వహిస్తున్నామని నవరాత్రుల్లోనే కాకుండా ప్రతి గురువారం అన్న సమారాధన కార్యక్రమం దాతల సహాయంతో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి రాజు, బోడపాటి సత్యనారాయణ, చందక శ్రీను, కొరిప్రోలు రఘు, చింతకాయల రవి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొని బాబా వారి ఆశీర్వాదం పొందారు.

# మన తాండలో మన పాలన తెచ్చింది కె.సి.ఆర్

బాకీ కార్డుల పంపిణీలో మాజీ సర్పంచ్ గౌడ నాయక్





**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** రేవల్లి మండలం పాత తాండలో మాజీ సర్పంచ్ గౌడ నాయక్ ఆధ్వర్యములో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బకాయిపడ్డ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా లంబాడ జాతి అభివృద్ధి కోసం కె.సి.ఆర్ విశేష కృషి చేశారని మన తాండలో మన పాలన కోసం ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశారని,ఎన్నో ఏండ్లుగా దున్నుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కె.సి.ఆర్ ది అని గౌడ్ నాయక్ కొనియాడారు. ఆరు గ్యారంటీలు,420హామీలు అమలు చేసిన తర్వాత ఓటు అడగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని గౌడ్ నాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో కె.రాములు నాయక్, పిట్ల నాయక్,పాండు నాయక్,లక్ష్మణ్ నాయక్,గౌడ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయించండి పోలియో లేని

సమాజాన్ని నిర్మిద్దాం

కార్పొరేటర్ బాలిన సురేష్



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** వరంగల్ గ్రేటర్ మహానగరం 26వ డివిజన్ రామవారి వీధి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి గుడి ఆవరణలో పోలియో చుక్కల కార్యక్రమం 26వ డివిజన్ కార్పొరేటర్ బాలిన సురేష్ నిర్వహించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ సురేష్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు కార్పొరేటర్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారులకు రెండు చుక్కలు పోలియో వేయించాలని పోలియో మహమ్మారిని తరిమి కొట్టాలని చిన్నారుల తల్లిదండ్రులకు తెలిపారు పోలియో రహిత నవ సమాజాన్ని నిర్మిద్దాం ఇది భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలిన సురేష్ ఆశా వర్కర్లు కాలనీవాసులు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

## నగరంలో ఓట్ చోరి

## కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ





**అక్షర విజేత ఖమ్మం:-** ఎఐసిసి-పిసిసి పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలోని 50,51,52,58 డివిజన్లు నందు ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ జరిగింది.. అనంతరం స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్యక్షతన జరిగిన సభలో కాంగ్రెస్ రాష్ట్ర యుపజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ బాబు మరియు టూ టౌన్ ఇన్ చార్జ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ మన ఓట్లను చోరి చేసి దేశంలో బిజెపి పరిపాలన కొనసాగిస్తుందని వీటిని తిప్పి కొట్టే ప్రయత్నంలో భాగంగా మన మంత్రి తుమ్మల పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో కెకేసి జిల్లా అధ్యక్షుడు సి హెచ్ విప్లవ్, ఆయా డివిజన్ల నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, వాంకుడోత్ బేబీ, కుంచెపు ఆశయ్య, నల్లమల సుధాకర్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, చెరుకూరి పాల్గొన్నారు వెంకట్ నాయుడు, కాసిన్ని శ్రీనివాసరావు, సోమా సత్యనారాయణ, సీతక్క, బాబు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం సేవలకు బంగారు నంది అవార్డు అందుకున్న టీవీ9 రిపోర్టర్ క్రిష్ణ

### ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చేతుల మీదుగా బంగారు నంది అవార్డుతో సత్కారం






**అక్షరవిజేత,షాబాద్ :** సమాజంలో నిజానికి అద్దం, ప్రజల సమస్యలకు స్వరంగా నిలిచిన విలేఖరి దర్శనాల క్రిష్ణ ను జర్నలిజంలో చేసిన విశిష్ట సేవలకు గౌరవిస్తూ గోల్డెన్ నంది అవార్డు తో సత్కరించబడింది. ఈ అవార్డును మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డ్స్-2025 కార్యక్రమంలో దక్షిణ భారత దేశంలోని 50 ప్రతిభావంతులకు ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి దర్శనాల క్రిష్ణ ఈ గౌరవాన్ని పొందారు. క్రిష్ణ తరపున అవార్డు ఆయన కుమారుడు, అక్షరవిజేత రిపోర్టర్ అభిలాష్ కుమార్ వేదికపై స్వీకరించారు. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా గద్దర్ వెన్నలక్క, మధుసూదన ఆచార్య, ఆదంకి దయాకర్ హాజరయ్యారు. వివిధ రంగాల్లో 25 సంవత్సరాల అనుభవం కలిగిన ప్రతిభావంతులు, ప్రముఖ కళాకారులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.మధుసూదన ఆచార్య మాట్లాడుతూ %-% "దర్శనాల క్రిష్ణ కలం నిజానికి అద్దం, ఆయన జర్నలిజం ప్రజల ఆవేదనను ప్రతిబింబిస్తుంది. ఇలాంటి విలేఖరులు సమాజానికి మార్గదర్శకులు, ప్రతి జర్నలిస్ట్‌కి స్ఫూర్తి." గద్దర్ వెన్నలక్క, ఆదంకి దయాకర్ ఆయన ప్రజా సేవా దృక్పథం, అంకితభావం, ప్రజల కోసం చేసిన కృషిని ప్రశంసించారు.ఈ అవార్డును మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ కాజా సాబ్, ప్రెసిడెంట్ నీరజ్ గోనే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బనేష్ చెరిపెల్లి అందజేశారు. వేడుకలో అక్షర విజేత చైర్మన్ అనిల్ కుమార్, పలు రంగాల ప్రముఖులు,కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అవార్డు కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాక, తెలంగాణ జర్నలిజం రంగానికి, యువ ప్రతిభలకు, కళాకారుల ప్రోత్సాహానికి కూడా ప్రేరణగా నిలుస్తుంది. దర్శనాల క్రిష్ణ చూపిన అంకితభావం, నిజాయితీ మరియు ప్రజాసేవా దృక్పథం సమాజంలో మార్గదర్శకంగా నిలుస్తుందని వేదికపై ఉన్న ప్రతి ఒక్కరు అభిప్రాయపడ్డారు.

## తుర్కపల్లి కుమ్మర సంఘం గ్రామ కమిటీ అధ్యక్షునిగా జివిలికపల్లి రాములు ఎన్నిక



**అక్షర విజేత:** (తుర్కపల్లి) మండల కేంద్రంలో కుమ్మర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ జివిలికపల్లి ఆంజనేయులు ,మండల ప్రధాన కార్యదర్శి నాగయ పల్లి శివరాములు, కోశాధికారి జాగిలాపురం సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్ ,మీడియా కోఆర్డినేటర్ జివిలికపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. తుర్కపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జివిలికపల్లి రాములు, ఉపాధ్యక్షులుగా జివిలికపల్లి బాలరాజు, గంగాదరి నర్సింహులు , ప్రధాన కార్యదర్శిగా జివిలికపల్లి భాస్కర్, సహాయ కార్యదర్శిగా జీవిలికపల్లి గోపాల్, ప్రచార కార్యదర్శిగా జీవిలికపల్లి, రాజు, కోశాధికారిగా జివిలికపల్లి మహేష్, గౌరవ అధ్యక్షులు జివిలికపల్లి శ్రీనివాస్ ,బాల నరసయ్య, గంగాధరి నరసింహులు , గౌరవ సలహాదారులు జివిలికపల్లి సత్తయ్య, జివిలికపల్లి బాల నర్సయ్య ,జివిలికపల్లి రాములు, జివిలికపల్లి నర్సింలు, కార్యవర్గ సభ్యులు జివిలికపల్లి నాగరాజు, శ్రవణ్, వినయ్ ,చంద్రకాంత్, శివ, మణికంఠ, రాము ,తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పూల వ్యాపారి

### కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం

### ఫ్లవర్ మర్చంట్ యూనియన్ ఖమ్మం.



**అక్షర విజేత ఖమ్మం టౌన్ :** మానవత్వం చాటుకున్న ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ సభ్యులు ఖమ్మం నగరంలో స్థానిక జడ్పీ సెంటర్ అంబెద్కర్ విగ్రహం ఎదుట పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద ముస్లిం షేక్. మదార్ తన కూతురు సబీయా బేగం వివాహానికి రూ. 25000/-ల ఆర్థిక సహాయం ఈరోజు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్. మోయిన్, షేక్. ఖాజా మాట్లాడుతూ. ఖమ్మం నగర పరిధిలో సుమారు మూడు వందల పైబడి వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల పూలు, పూల దండలు, పూల బోకేలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వారిని ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. పూల వ్యాపారుల కుటుంబాల్లో జరిగే శుభ కార్యాలకు ఈవిధంగా ఆర్థిక సహాయం అందించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లవర్ మర్చంట్ యూనియన్ సభ్యులు గౌరవ సలహాదారులు షేక్. మైముద్, కార్యదర్శి ఆర్ పీటర్, కోశాధికారి శాబాస్ అహ్మద్, కన్వీనర్ షేక్. ముజాయిద్దిన్, కార్యవర్గ సభ్యులు షేక్ నాగుల్ మీరా, వై వినోద్, డి.శేఖర్, షేక్. ఈసూబ్, కృష్ణ వేణి, లాల్ బీ, జానిబీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో కరెంటు..!







### రేవల్లి మండల నిండా సమస్యలు..!!

### ప్రమాదాలకు రెపపాటు దూరంలో విద్యుత్ ట్రాన్స్ఫారాలు, ఫీజు బాక్సులు, మొదలైనవి

### చూసి చూడనట్టు వదిలేస్తున్న అధికారులు

**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా రేవల్లి మండలం కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అక్కడక్కడ విద్యుత్ ట్రాన్స్ఫారాలు సరైన భద్రత లేక దీనికి తోడు వాటి చుట్టూ పెన్షన్ లేకపోవడం ఫీజు బాక్సులు, వైర్లు వేలాడడం మొదలైన సమస్యల కారణంగా రేవల్లి మండలం తో పాటు వివిధ గ్రామాలలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ప్రజల ఆరపిస్తున్నారు. అదేవిధంగా రేవల్లి మండల కేంద్రంలోని సుమారు 6 వీధి దీపాలు ఉంటాయి అలాగే అంబేద్కర్ చౌరస్తాలో గల విద్యుత్ దీపం తో పాటు అన్ని విది దీపాల దగ్గర ఫీజు బాక్సులు ప్రమాదకరంగా ఉన్నాయి కరెంటు అత్యంత ప్రమాదకరమైనది కాబట్టి పై అధికారులు చర్యలు తీసుకొని విద్యుత్ బారి నుండి మండల ప్రజల్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు. అదేవిధంగా వీధి దీపాలు సరిగ్గా పనిచేయడం లేవని మండల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు

**విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ప్రమాదకరంగా మారడానికి కారణం :**వాటి భద్రతా ఏర్పాట్ల లోపమే. ఫెన్సింగ్ లేకపోవడం, వైర్లు వేలాడటం, ఫ్యూజ్ బాక్స్‌లు అందుబాటులో ఉండటం వంటివి ప్రజలకు, జంతువులకు ప్రాణాంతకం కాగల ప్రమాదాలకు దారితీస్తాయి.

**భద్రతా ఏర్పాట్లు లేకపోవడం:** చాలా ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ రక్షణ కంచె (ఫెన్సింగ్) ఉండదు. దీనివల్ల జనం, పశువులు, ముఖ్యంగా పిల్లలు ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకి విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉంది.

**వైర్లు వేలాడటం :** విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండటం అనేది ప్రమాదకరమైన పరిస్థితి. నిత్యం ప్రజలు సంచరించే ప్రదేశాలలో ఇలాంటి తీగలు ఉండటం వల్ల ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి.

**అందుబాటులో ఉన్న ఫ్యూజ్ బాక్స్‌లు:** కొన్ని చోట్ల ఫ్యూజ్ బాక్స్‌లు చేతికి అందేవిధంగా బహిరంగంగా ఉంటాయి. ఇది విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది.

**నిర్లక్ష్యం:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కూడా ఈ ప్రమాదాలకు ఒక ప్రధాన కారణం. సకాలంలో మరమ్మతులు చేయకపోవడం, భద్రతా ప్రమాణాలను పాటించకపోవడం వంటివి సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి

## దుండిగల్‌లో 214 సెర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో జోరుగా అక్రమ నిర్మాణాలు పాక్షిక కూల్చివేతలు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం







**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ చర్చి గాగిల్లాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 214లో ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణాలు ఉధృతంగా కొనసాగుతున్నాయి. ఇటీవల పాక్షికంగా కూల్చివేతలు జరిపినా, భూ కబ్జాలు మాత్రం ఆగడం లేదు. కబ్జాల వెనుక రెవెన్యూ అధికారుల సహకారం ఉందన్న అభిప్రాయం స్థానికులలో వ్యక్తమవుతోంది.ప్రభుత్వ భూములపై జరుగుతున్న ఈ నిర్మాణాల గురించి అధికారులకు తెలియదన్న మాట ప్రజలు నమ్మడం లేదు. మూడు నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ, అధికారుల చర్యలు కేవలం రెండింటి వరకే పరిమితమయ్యాయి. కూల్చిన చోటే తిరిగి నిర్మాణం ప్రారంభించడం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న అనుమానాలకు తావిస్తోంది.ఈ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ప్రభుత్వ భూమిని కాపాడటం అధికారుల బాధ్యత. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి," అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు ఈ అంశాన్ని పట్టించుకోకపోవడం వల్ల ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం లభిస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. కూల్చిన చోటే మళ్ళీ నిర్మాణం పూర్తి

## ఉద్యోగులకు అండగా ఉంటాము- ఏలూరి శ్రీనివాసరావు










**అక్షర విజేత ఖమ్మం:** మున్సిపాలిటీ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న. జె ఏ వో%ఒ%ఏ వో, లకు గెజిటెడ్ హోదా కల్పించాలని ఏ వో స్ శివలింగం అధ్యక్షతన ఈ రోజున టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టీజీజాక్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు నీ కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం భగవాన్ శ్రీ సత్యసాయి శతవర్షి జన్మదిన కార్యక్రమం ఈరోజున ఖమ్మంలో సత్య సాయి ట్రస్ట్ అధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు మరియు టీజీజెఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి ట్రస్ట్ వారు కుల మతా వర్ణాలకు అతీతంగా చేస్తున్న కార్యక్రమాలు అద్వితీయం.. వృద్ధాప్యంలో ఉన్న ఎందరో వృద్ధులకు ఈ ఆశ్రమం ఒక దేవాలయముగా ఉన్నది ఇక్కడ వారికి ఇస్తున్న సర్వీసు చాలా గొప్పది.. అంతేకాకుండా మెడికల్ క్యాంపు ఉచితముగా అన్ని రకాల సరుకులు మరియు రైస్ పేదవారికి అందించడం చాలా గొప్ప ఔదార్యం .. తప్పనిసరిగా వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు యావత్తు రాష్ట్ర ఉద్యోగులు పక్షాన తప్పక అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. పంచాయతీరాజ్ విభాగంలో ఎంపీఓగా చేసిన అరుణ్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిజిఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లెల రవీంద్ర ప్రసాద్ కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కొనదన శ్రీనివాసరావు, టి జి ఓ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండపల్లి శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ వెటర్నరీ అసిస్టెంట్ సివిల్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మన్యం రమేష బాబు సోషల్ వెల్ఫేర్ వార్డెన్ అసోసియేషన్ రుక్మారావు అస్లాం మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, ఉపేందర్, చంద్రకళ, సందీప్, ఆశాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలో సీఎంగా 15 ఏళ్లు పూర్తి చేసుకున్న చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విప్ దివ్య...

**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించి, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిచెబితే పార్టీని నిలబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని మాజీ ఆర్థిక మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు. తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ 1982లో స్థాపించిన టీడీపీని నవమాసాల్లో అధికారంలోకి తీసుకొచ్చిన చరిత్ర సృష్టిస్తే ఆనాడు పార్టీ ప్రధానకార్యదర్శి హోదాలో తన రాజకీయ పరిణితితో తెలుగు దేశం పార్టీని సుస్థిర పరిచిన ఘనత

**చంద్రబాబుకు దక్కుతుందన్నారు.**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలో**

**ముఖ్యమంత్రిగా 15 ఏళ్ళు పూర్తి**

**చేసుకున్న చంద్రబాబుకు యనమల రామకృష్ణుడు,**

యనమల దివ్య శుభాకాంక్షలు తెలియజేశారు. 1995లో టీడీపీలో అంతర్గత కుట్రను చేధించి తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు చంద్రబాబు ఆతర్వాత 1995,1999, ఆతర్వాత నవ్యాంధ్ర ప్రదేశ్ కు 2014,2024లో ముఖ్యమంత్రి పనిచేస్తున్న చంద్రబాబు సీఎంగా 15 ఏళ్ళు పూర్తి చేసి అరుదైన రికార్డు

**సృష్టించారని యనమల పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్**

చరిత్రలో అత్యంత సుదీర్ఘ కాలం సీఎంగా చంద్రబాబు చరిత్రను లిఖించారన్నారు.దక్షిణాదిలో ఈఘనత సాధించిన మూడువ రాజకీయ నేతగా గుర్తింపు పొందడం అభినందనీయన్నారూ యనమల.రాజకీయాలకు

**ఎన్టీఆర్ నూతన ఒరవడి దిద్దితే**

చంద్రబాబు తన విజన్‌తో రెండు తెలుగు రాష్ట్రాలను ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపును తీసుకొచ్చారని యనమల పేర్కొన్నారు.ప్రతి సంక్షోభాన్ని అనుకూలంగా మలిచి పార్టీని పటిష్టం నిలిచారన్నారు. సంక్షభావాలను చాలెంజ్ గా తీసుకుని తెలుగు దేశం పార్టీని అజేయ శక్తిగా తీర్చిదిద్దిన రాజకీయ చాణక్యుడు గా సంస్కరణలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ దేశాలు చూసేలా విజనరీ నేత చంద్రబాబు

**అని కొనియాడారూ యనమల రామకృష్ణుడు,యనమల దివ్య.**

**హైదరాబాద్ కు ఐటీ రంగాన్ని**

**పరిచయం చేసిన పరిపాలనాదక్షుడు**

చంద్రబాబుగా ప్రపంచ ఖ్యాతి గడించారని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత దిశగా దశా లేని నవ్యాంధ్ర ప్రదేశ్ పునర్నాణానికి



**అకుంఠిత దీక్షతో పని చేస్తున్న**

చంద్రబాబు తెలుగు జాతి గర్వించ తగ్గ నేతని మాజీ ఆర్థిక మంత్రి యనమల కొనియాడారు. చంద్రబాబు తీసుకొచ్చిన సంస్కరణల ఫలితాలతో రెండు తెలుగు రాష్ట్రాలకు ఉజ్వల భవిష్యత్తు అందిస్తాయని యనమల రామకృష్ణుడు యనమల దివ్య పేర్కొన్నారు.

# శాంతించిన గంగమ్మ - తగ్గిన మంజీర ఉధృతి



59 రోజులుగా తెరుచుకోని ఏడు పాయల ప్రధాన ఆలయం





## జనసంద్రంగా ఏడుపాయల
## వనదుర్గాదేవికి ఘనంగా బోనాలు
## రాజగోపురంలో దుర్గాదేవిని దర్శించుకున్న వేలాది భక్తజనం

**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత ఆలయానికి ఆదివారం వేలాదిగా భక్తులు పోటెత్తారు. గత 59 రోజులుగా ఏడుపాయల ప్రధాన ఆలయం మంజీర ఉధృతితో తెరుచుకోలేదు. సింగూరు నుండి 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతుండడంతో ఆలయం ముందునుండి నీరు వెళ్లడంతో ప్రధాన ఆలయానికి భక్తులను అనుమతించడం లేదు. ఆలయ రాజగోపురంలో ఉత్సవమూర్తి వనదుర్గాదేవి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. రాజగోపురంలో కొలువుదీరిన వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ నేతృత్వంలో అర్చక బృందం ప్రత్యేకంగా అత్యంత సుందరంగా గాజులు వివిధ రకాల పూలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురళీధర్,పవన్ శర్మ తదితర అర్చకులు విశేషాలంకార పూజలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో వనదుర్గాదేవి అమ్మవారు దగదగలాడుతూ భక్త జనావళి కి దర్శనమిచ్చారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.డప్పుచప్పులు... బోనాలఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హోరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు,నిమ్మకాయలు, స్వీట్లు, ఫలాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి,శ్యామ్,మధుసూదన్ రెడ్డి తదితర సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్లాట్లు అందిస్తాం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో భూములు కోల్పోయిన రైతులు అందరు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆదివారం కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలిమినేడు గ్రామంలో ఎవరైతే గత ప్రభుత్వంలో భూములు కోల్పోయారో వారికి నేను ఇచ్చిన మాట ప్రకారం ప్లాట్లు ఇస్తాను అని నేను స్వయానా ముఖ్యమంత్రిని ఓపించి, సెప్టెంబర్ మొదటి వారంలో నేనే కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ ను చెప్పడంతో తొందరలో మీ గ్రామానికే అధికారులు వచ్చి మొదట్ట చేసిన ఎంజాయమెంట్ సర్వే, రికార్డ్ ప్రకారం నిజమైన రైతులని గుర్తించి వారికి మాత్రమే ప్లాట్లు ఇవ్వడం జరుగుతుంది. తొందరలో అధికారులు మీ గ్రామానికి వచ్చి మీతో మాట్లాడి ఎలా చేస్తారు అని రైతుల సమక్షములోనే చేయడం జరుగుతుంది. కానీ ఎవరైనా ఇందులో తప్పులు చేసి రైతులని తప్పుదోవ పటించి, లీగల్ టీమ్ అని ఇంకేదో అని ఇష్టం వచ్చినట్లు చేస్తే మాత్రం బాగుండదు అని సీరియస్ అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మంకల శేఖర్ రెడ్డి, పట్నం బీరప్ప, పసుల గోపాల్, అర్క బాలరాజు, పట్నం శివశంకర్, ఆర్కా సురేష్, కొట్టముల శ్రీశైలం, ఇక్కే మహేందర్, భిక్షపతి, పొగాకు స్వామి, గుంటి మహేందర్, చెన్నయ్య, బాలయ్య, మల్లయ్య, శేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, శివ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల యాదగిరి చాలామంది రైతులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన సయ్యద్ సోఫియాన్ కు సన్మానం...



**అక్షరవిజేత మామడ:** మండలం లోని పొన్కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ ఆజామ్ మనమడు సయ్యద్ సోఫియాన్ ఇటీవల వెలువడిన నీట్ పరీక్షా ఫలితాలలో మంచి ర్యాంకు తో మెడికల్ కాలేజీలో ఎంబీబిఎస్ సీటు సంపాదించారు.కాగా సయ్యద్ సోఫియాన్ కు గ్రామస్తులు పలువురు నాయకుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం రోజున నిర్మల్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం ప్రధాన సెక్రటరీ షేక్ మౌలానా సోఫియాన్ ను కలిసి మైనారిటీల తరపున శాలువాతో సత్కరించి అభినందించారు. మౌలానా మాట్లాడుతూ గ్రామీణ వాతావరణం నుండి ఎదిగిన సోఫియాన్ వైద్య విద్య అభ్యసించించి భవిష్యత్తులో మరింత గా ఎదిగి వైద్య సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో మౌలానా తో పాటు పలువురు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# నన్నుగెలిపించిన ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందజేసి రుణం తీర్చుకుంటా ఋ- జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డా: ఎం. సంజయ్ కుమార్

సీ.ఎం. సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**అక్షరవిజేత,రాయికల్:** సామాజిక సేవ చేస్తూ రాజకీయాల్లోకి రావడంతో ప్రజలతో నాయకులతో మంచి అనుబంధం ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ లోపట్టణమరియు మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 8 లక్షల 50 వేల రూ:ల విలువగల చెక్కులను ఆదివారం నాడు జగిత్యాల ఎమ్మెల్యే డా:ఎం.సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యేడా: సంజయ్ కుమార్ మాట్లాడుతూ అందరి సహకారంతో రాయికల్ ను అభివృద్ధి చేస్తానని, రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అభివృద్ధి నిరంత ప్రక్రియని తెలియజేస్తూ, నన్ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ ఫలాలను జనులకు అందజేసి రుణం తీర్చుకుంటానని, తెలంగాణరాష్ట్రప్రభుత్వం పేద,మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకంద్వారా గుండెశస్త్రచికిత్సలుచేయడంజరుగుతుందన్నారు. అనంతరం రాయికల్ పురపాలక సంఘం లో మునిసిపల్ పార్కు వివిధ అభివృద్ధిపనులపై సమీక్షా సమావేశంలో పాల్గొని జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, ఫ్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి,రాజరెడ్డి రవీందర్రావు, శ్రీనివాస్,మాజీ సర్పంచులు,కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మండల నాయకులు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# బావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**అక్షర విజేత, కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని పనగట్ల వాడలో ఈరోజు పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ఆశ వర్కర్లు సంతోష మరియు లలిత అంగన్వాడి మేడం శ్రీలత వీధి వీధి తిరిగి మరి చిన్నపిల్లల తల్లిదండ్రులు దగ్గరకు వెళ్లి విధిగా పోలియో చుక్కలు వేయించుకోవాలి అని చెప్పారు ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు అందరికి పోలియో డ్రాప్స్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సంతోష, లలిత మరియు అంగన్వాడి మేడం శ్రీలత పాల్గొన్నారు..




# రక్తపరీక్ష శిబిరానికి విశేష స్పందన



**అక్షరవిజేత,రామకుప్పం:** మండల కేంద్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం నందు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఉచిత రక్త పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారికి దాదాపు 40 ఎనిమిది రకాల రక్తపరీక్షలు కొరకు రక్తం శాంపిల్ తీసుకోవడం జరిగినది . రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదేశానుసారం జరిగినది దీనిలో ముఖ్యంగా మధుమేహం పరీక్షలు మరియు లివర్ ప్రొఫైల్ మరియు కిడ్నీ ప్రొఫైల్ కొలెస్ట్రాల్ సి బి సి మరియు పూర్తి రక్త పరీక్షలు చేసి ఫలితము ఇవ్వడం జరుగుతుంది. దీనిని ఎలక్ట్రానిక్ మెడికల్ హెల్త్ ప్రొఫైల్ గా తయారుచేసి ప్రజలకు హెల్త్ ప్రొఫైల్ ని ఆన్లైన్లో పెట్టడం జరుగుతుంది తద్వారా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ముందుగా పసిగట్టి తగు చికిత్సలు మరియు సూచనలు ఇస్తారన్నారు ఈ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు ప్రజలు పరగడుపున ఈ పరీక్షలు చేసుకోవాలని తెలియపరిచారు అదే విధంగా ఈరోజు దాదాపు 65 మందికి రక్త పరీక్షలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కుప్పం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు పివి సితాపతి మాజీ ఎంపిటిసి అల్లిశ్రీను, సీనియర్ నేత గోకుల్ కుమార్ , ఆర్యవైశ్య సంఘం ముఖ్య నేతలు బద్రి ఎస్.కె రవి మురళి, అప్పల, బూత్ కమిటీ కన్వీనర్లు చాంద్ భాషా, నిసార్, మరియు వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బెన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కును నేడు కుమురంభీం జిల్లా ఆర్టీఏ మెంబర్ రెబ్బెన కాంగ్రెస్ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ గంగాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు లెండుగురే నందేవ్ 16,000-00 రూపాయల చెక్కును అందజేశారు సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం అంటూ కాంగ్రెస్ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ తెలిపారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గం దేవాజీ మాజీ సర్పంచ్ పెద్దలు లెండుగురే గంటుమేర యువ నాయకుడు సోనాలే సంతోష్ బాబు పాల్గొన్నారు

# నోరూరించే రుచులు జెబి రెస్టారెంట్

నాణ్యమైన రుచికరమైన భోజనం

తాజతాజాగా భోజన ప్రియులకు వంటకాలు

వ్యవస్థాపకులు దామోదర్ ముదిరాజ్, సురేందర్



**అక్షరవిజేత వికారాబాద్ ప్రతినిధి :** భోజన ప్రియులకు నోరూరించే తాజతాజా వంటకాలు జెబి రెస్టారెంట్ లో అందుబాటులో ఉన్నాయని హెూటల్ వ్యవస్థాపకులు దామోదర్ ముదిరాజ్ సురేందర్ అన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేడి వేడి వివిధ రకాల వంటకాలను సిద్ధం చేస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగల ఎన్నేపల్లిలోని కలెక్టరేట్ సమీప మార్గంలో జె బి రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ జేబీ రెస్టారెంట్లో రుచికరమైన నాణ్యమైన తాజా తాజా వివిధ రకాల వంటలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉద్యోగస్తులకు విద్యార్థులకు కార్మికులకు ఇంట్లో టిఫిన్, భోజనం చేయలేదని బాధను మర్చిపోండని వారు ధీమా వ్యక్తం చేశారు. ఎందుకంటే అన్ని రకాల టిఫిన్ తో పాటు రుచికరమైన భోజనాన్ని జేబీ రెస్టారెంట్లో సిద్ధంగా ఉన్నాయని వారు వెల్లడించారు. నోరూరించే రుచికరమైన మాంసం వంటలను మాంసం ప్రియులకు తాజాగా వేడిగా అందించనున్నామని తెలిపారు. శాఖాహారులకు ఆకుకూరలతో పాటు పప్పు దినుసులు వివిధ వివిధ రకాల కూరగాయలతో రుచికరమైన వంటలను వండించి వడ్డిస్తామని స్పష్టం చేశారు.

# సంత్ శిరోమణి సద్గురు శ్రీనాందేవ్ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి

ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మేరు కులస్తుల ఐక్యత కోసం పోరాడిన మహనీయుడు సంత్ శిరోమణి సద్గురు శ్రీ నాందేవ్ మహారాజ్ అని ఆయన బోధనలు నేటి తరానికి కూడా ఎంతో ప్రేరణనిస్తాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం వినాయక్ నగర్లోని మహావీరుల ప్రాంగణంలో సంత్ శిరోమణి సద్గురు శ్రీ నాందేవ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ "సద్గురు నాందేవ్ మహారాజ్ 700 సంవత్సరాల క్రితమే మేరు కులస్తుల ఐక్యత కోసం పోరాడిన గొప్ప మహనీయుడని. ఆయన సమాజ హితం కోసం చేసిన బోధనలు నేటి తరానికి కూడా ఎంతో ప్రేరణనిస్తాయని మేరు సమాజం ఆయన ఆలోచనల ప్రకారం ఐక్యంగా ముందుకు సాగి సామాజిక అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని అన్నారు. మేరు సమాజం ఆయన ఆలోచనల ప్రకారం ఐక్యంగా ముందుకు సాగి సామాజిక అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి మేరు కులస్తులు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోల్కం గంగాకిషన్, జిల్లా మేరు సంఘ అధ్యక్షుడు ఈశ్వర్ నామ్ దేవ్ రావు, ప్రధాన కార్యదర్శి సోమ హన్మంతరావు, కోశాధికారి కొట్టూరు దేవదాస్, నగర మేరు సంఘ అధ్యక్షుడు కొట్టూరు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి మంతెన దశరత్, కోశాధికారి దర్శస్తు గంగాధర్, మేరు సంఘం సభ్యులు యెన్ను సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన గీసుగొండ పోలీసులు





**అక్షర విజేత వరంగల్ బ్యూరో :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ గొర్రెకుంట క్రాస్ ప్రధాన కూడలిలో గీసుగొండ సిఐ విశ్వేశ్వరరావు అలాగే ఎస్ఐ కుమార్ వాహనాలను ఆకస్మిక తనిఖీలు చేసారు ఈ సందర్భంగా సిఐ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు తప్పని సరిగా వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు అలాగే వాహనదారులు మద్యం సేవించి ప్రయాణాలు చేయకూడదు అన్నారు ఒకవేళ మద్యం చేవించి గాని లేదా వాహనాలకు సంబంధించిన సరిఅయిన పత్రాలు లేకుండా ప్రయాణం చేస్తూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అన్నారు ఈ తనిఖీల్లో వాహనాలకు సంబంధించిన సరిఅయిన పత్రాలు లేనివారిపై అలాగే మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేసినట్టు సిఐ విశ్వేశ్వరరావు వివరించారు ఈ తనిఖీల్లో గీసుగొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# 23 వ డివిజన్ లో ఓటు చోరీకి మద్దతుగా సంతకాల సేకరణ





**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** ఏఐసీసీ మరియు పీసీసీ పిలుపుమేరకు తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఈరోజు ఖమ్మం నియోజకవర్గంలో ఓటు చోరీకి మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమం లో భాగంగా ఈరోజు 23 వ డివిజన్ నందు డోర్ టు డోర్ తిరిగి బూత్ ల వారీగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం లో 23 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ డి. మహమూద్ , కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు జి వి వి ఎల్ నరసింహారావు , దొడ్డా రామారావు , ఎస్డ్. మెహరాజుద్దీన్ , ఎస్ కె. ఖాదర్ బాబా , తిరుమలశెట్టి జయ ప్రకాష్ , దాసరి శివ , జ్యోతి శేఖర్ , కోలా సైదులు , నీలవేణి తదితరులు పాల్గొన్నారు . జై కాంగ్రెస్ , జై రాహుల్ గాంధీ , జై రేవంతన్న , జై తుమ్మల .

# ట్రాక్టర్ ఢీకొని వృద్ధుని దుర్మరణం





**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి గ్రామానికి చెందిన బొంత సైదిరెడ్డి (75) ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. హెడ్ కానిస్టేబుల్ ఎం.రవి తెలిపిన వివరాల ప్రకారం ౹ సైదిరెడ్డి ఆదివారం ఉదయం సుమారు 11.40 గంటల సమయంలో తన బంధువుల ఫంక్షన్‌కు హాజరు కావడానికి %ఋూ 24 ౨ాఖీ% 4245 నంబరు గల %ఱూ ఞూ% మోపెడ్‌పై పొనుగోడు శివారులోని ఫంక్షన్ హాల్ లోని ఫంక్షన్కు హాజరు కావడానికి వెళ్తూ ఉండగా గుండాలమ్మ గుడి వద్ద రోడ్ దాటుతుండగా, అప్పన్నపేట గ్రామం వైపు నుండి గరిడేపల్లి వైపు వస్తున్న %ఋూ 29 ౧% 2405 నంబరు గల ట్రాక్టర్ ఢీకొట్టింది. ట్రాక్టర్ డ్రైవర్ బచలకూరి బాబు వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో సైదిరెడ్డికి తలకు, ఛాతీ భాగంలో తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం మిర్యాలగూడకు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. మృతుని కుమారుడు బొంత మట్టారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. స్థానికులు గుండాలమ్మ గుడి సమీపంలోని డివైడర్ కారణంగా తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొంటూ, ప్రమాదకరమైన ఆ డివైడర్ను తొలగించాలని సంబంధిత అధికారులను కోరారు.

# నూతనంగా కే అర్ బి న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభించిన

## గణపురం మాజీ వైస్ ఎంపిపి విడిదినేని అశోక్



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం బుద్దారం గ్రామంలో కోరే రాజబాబుకు చెందిన న్యూట్రిషన్ సెంటర్ ను గణపురం మండల మాజీ వైస్ ఎం పి పి విడిదినేని అశోక్ నూతనంగా కే ర్ బి న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభం చేసారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ ప్రజలు అందరు ఈన్యూట్రీషన్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత రాజబాబు ను ఆదర్శంగా తీసుకునిస్వయం ఉపాధి మార్గం చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండ్ర ఆగంరావు, మాజీ సర్పంచ్ మునుకుంట్ల సంగయ్య, భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ !!




**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన హుస్సేన్ కు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైనా 51000/-వేల చెక్ ను తాజా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుద్దటి నరేందర్, మాజీ ఉప సర్పంచ్ బిక్షపతి రావు, మాజీ ఎంపిటీసీ నర్సింగ్ రావు, బిఆర్ఎస్ నాయకులు పాపయ్య చారీ, సలీమ్, అబ్బాస్. రాములు,తదితరులు పాల్గొన్నారు.

# పిడీఎస్ బియ్యం కొనుగోలు కేంద్రాలుగా రేషన్ డిపోలు









డిపోల వద్దే రూ.17 కు దర్జాగా కొనుగోలు?తర్వాత రూ.21కి మారు

అమ్మకాలు

క్వింటాల్ కు 4 కిలోల మేర బియ్యంలో కోత

రేషన్ డిపోల వద్ద కానరాని చిరునామా బోర్డులు

సక్రమంగా పనిచేయని ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలు

పూర్తిగా కరువైన తూనికలు కొలతల విభాగం తనిఖీలు

**అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :** బడుగు బలహీన వర్గాల ఆకలి బాధలు తీర్చే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) బియ్యం రేషన్ కార్డుదారుల ఇళ్లకు చేరకుండానే దారిమళ్లి పోతున్నాయి. జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికార యంత్రాంగం నిర్వాకం, మండల స్థాయి అధికారుల అలక్ష్య ధోరణి పుణ్యమా? అని ప్రజా పంపిణీ వ్యవస్థ ఆధీనంలో నడుస్తున్న రేషన్ షాపులు నేడు పిడీఎస్ బియ్యం కొనుగోలు కేంద్రాలుగా మారిపోయాయన్న విమర్శలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. పౌర సరఫరాల సంస్థకు రేషన్ కార్డు దారులకు వారధిగా వ్యవహరించాల్సిన డీలర్లే నేడు పేదోడి బియ్యంపై పెత్తనం సాగిస్తున్నారన్న విమర్శలు పబ్లిక్ నుంచి వెల్లు వెత్తుతున్నాయి ! కాసుల యావలో పడి నిబంధనలకు నీళ్లు వదిలిన రేషన్ డీలర్లు తమ రేషన్ షాపుల వద్దే కార్డుదారులకు స్పాట్ లోనే నగదు చెల్లింపులతో బియ్యం కొనుగోలు చేస్తున్న వైనాన్ని చూసినవారు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈపోస్ మిషన్లపై సంతకాలు పూర్తయిన వెంటనే డిపోల వద్దే రూ.17 లకు దర్జాగా కొనుగోలు చేసిఆనక రూ.21 కి షిప్మెంట్కు మారు అమ్మకాలు కూడా డీలర్ల ద్వారానే జరుగుతున్నాయంటే డీలర్ల ధైర్య సాహసాలను ఎవరైనా సులభంగా అర్థం చేసుకోవచ్చు.రేషన్ డిపోల వద్ద ఆ డిపో నెంబరు సహా వివరాలతో కూడిన చిరునామా బోర్డులు,ఆ రోజుకు ఉన్న స్టాకు వివరాలు, ఏ రోజుకా రోజు బియ్యం అమ్మకాలకు సంబంధించి వివరాలతో బోర్డులు మచ్చుకైనా కానరాలేదంటే ఇక్కడ పరిస్థితి ఎంత గర్హనీయంగా ఉన్నదో ఎవరైనా ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇంకా అక్కడితో ఆగిపోకుండా చౌక డిపోల్లో సక్రమంగా పనిచేయని ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలు,డిజిటల్ బోర్డులతో పాటు ఏడాదికోసారి ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలకు సీళ్ళు సహా లైసెన్స్ పునరుద్ధరణ తదితర ప్రధాన అంశాలపై తనిఖీలు చేసే సంబంధిత విభాగాల అధికారులే కురువయ్యారంటే ఈ ప్రాంతంలో చౌక డిపోల నిర్వహణ తీరుతెన్నులు ఎలా ఉన్నాయన్నది వేరే చెప్పనక్కర్లేదు. దుడ్డు బియ్యం తినలేని కొంతమంది కార్డుదారులు తమ కోటా గా వచ్చే పిడిఎస్ బియ్యాన్ని తెగనమ్ముకోవడంతోఈ అవకాశాన్ని డీలర్లు సొమ్ము చేసుకుంటున్నట్లు చెబుతున్నారు. పేట అసెంబ్లీ నియోజకవర్గంలోని కోటవురట్ల,ఎస్. రాయవరం,నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో 183 రేషన్ షాపులు (ఎఫ్.పి) ఉండగా, పాయకరావుపేట, నక్కపల్లి, మండల కేంద్రాల్లో ఉన్న మండల స్థాయి సివిల్ సప్లైస్ గోదాంల (ఎంఎల్ఎస్ పాయింట్లు) ద్వారా సరాసరిన నెలకు 1430 టన్నుల మేర పిడిఎస్ బియ్యం సరఫరా చేస్తున్నారు. ఈ గోదాంల వద్ద బాధ్యులు నొక్కేస్తున్న 3 కిలోల బియ్యం కోతను బూచిగా చూపిస్తున్న డీలర్లు దానికి కొంత మేర వడ్డీ వేసుకుని క్వింటాల్ కు 4 కిలోల మేర (ప్రతీ 20 కిలోల పట్టుకు 800 గ్రాముల వంతున) బియ్యంలో కోత విధిస్తూ కార్డుదారులను ఏమారుస్తారన్నది పబ్లిక్ టాక్. ప్రజా పంపిణీ వ్యవస్థ నిబంధనలకు వ్యతిరేకంగా రేషన్ డిపోల వద్దే పిడిఎస్ రైస్ కొనుగోళ్లు చేస్తున్నాజిసంబంధిత విభాగాధిపతులు సహానిఘా విభాగం తనిఖీలు పూర్తిగా కరువవ్వడం పట్ల స్థానికంగా పలువురు పెదవి విరుస్తున్నారు.ఇలా ఎన్నో మరెన్నో డిపోలలో అవకతవకులు అక్రమాలు చోటు చేసుకున్న దాఖలాలు కనిపించినానివారణా చర్యలో భాగంగా మచ్చుకైనా 6ఏ కేసులు కానరాలేదన్న సందేహాలను విజ్ఞులు, సామాజిక వేత్తలు వ్యక్తం చేస్తున్నారు.నెలవారీ ముడుపుల ముసుగులో రెవెన్యూ,సివిల్ సప్లైస్ అధికారుల తనిఖీలు పూర్తిగా మృగ్యమై పోవడంతో ఏంచేయాలో తెలియని అయోమయ స్థితిలో ప్రజలు ఉన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ నియమ నిబంధనలకు పూర్తిగా తిలోదకాలిచ్చి యిష్టారాజ్యంగా డీలర్లు వక్ర మార్గంలో చౌక డిపోల నిర్వహణ సాగిస్తున్నా జిల్లా అధికార యంత్రాంగం ఇసుమంత కూడా పట్టించుకోలేదన్న భిన్న వాదనలు పబ్లిక్ నుంచి వినిపిస్తున్నాయి. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని చౌక డిపోలు, నిత్యావసర సరుకుల పంపిణీ వివరాలకు వస్తే ఈ నియోజకవర్గంలో కోటఉరట్ల,ఎస్. రాయవరం,నక్కపల్లి పాయకరావుపేట మండలాల్లో 183 రేషన్ డిపోల (ఎఫ్ పి షాపులు) ద్వారా ప్రతీ నెలా 1430 టన్నుల ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఇందులో మండల కేంద్రం నక్కపల్లిలో ఉన్న మండల స్థాయి సివిల్ సప్లైస్ గోదాం (ఎంఎల్ఎస్ పాయింట్ ) పరిధిలో గల నక్కపల్లి మండలంలో 49 రేషన్ షాపులకు 400 టన్నుల,ఎస్. రాయవరం మండలంలో 46 డిపోలకు 300 టన్నుల మేర పిడిఎస్ బియ్యం సరఫరాచేస్తున్నారు. అలాగే మండల కేంద్రం కోటవురట్లలో గల మండల స్థాయి సివిల్ సప్లైస్ గోదాం (ఎంఎల్ఎస్ పాయింట్లు) పరిధిలో ఆ మండలంలో 38 రేషన్ డిపోలకు 230 టన్నులు,మండల కేంద్రం పాయకరావుపేటలో గల మండల స్థాయి సివిల్ సప్లై గోదాం నుంచి ఆ మండలంలో గల 50 రేషన్ షాపులకు 500 టన్నుల పిడిఎస్ బియ్యం సరఫరాచేస్తున్నట్లు పౌర సరఫరాల సంస్థ విభాగం అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటికైనా జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికార యంత్రాంగం సహ పాలక పక్షం నేతలు సమిష్టి కృషితో చౌక డిపోల వద్దే అడ్డగోలు బియ్యం కొనుగోలు వ్యవహారానికి అడ్డుకట్ట వేయడంతో పాటు బూజు పట్టిన పాత కాలంనాటి పిడిఎస్ వ్యవస్థను పూర్తిగా సంస్కరించి బడుగు జీవుల ఆశయాలకనుగుణంగా తీర్చిదిద్దాలని నియోజకవర్గ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# క్యాన్సర్ పై వెల్నెస్ ఆసుపత్రి, ఇందూరు క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

## జెండా ఊపి ప్రారంభించిన వెల్నెస్ ఆసుపత్రి ఎండి సుమన్ గౌడ్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వెల్నెస్ హాస్పిటల్స్, ఇందూర్ క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పుల్లాంగ్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి వెల్నెస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతతో ఈ ర్యాలీ నిర్వహించామని, క్యాన్సర్ ను మొదటి దశలోనే గుర్తిస్తే అరికట్ట వచ్చని, ఒకవేళ క్యాన్సర్ కు గురైన వారిని కూడా నేటి ఆధునిక వైద్య టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ చికిత్స ద్వారా కొందరు మేలుకున్న సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. అలాగే ఈ ర్యాలీకి సహకారం అందించిన రోటరీ క్లబ్, లైన్స్ క్లబ్, యుబి హోటల్ మేనేజ్మెంట్ విద్యార్థులు, మెడికల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారని వారు అన్నారు. అలాగే వెల్నెస్ ఆస్పత్రి ద్వారా జిల్లా ప్రజలకు గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు, అలాగే వెల్నెస్ హాస్పిటల్కు వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఆసుపత్రి యాజమాన్యం తరపున 50 వేల రూపాయల విలువ గల ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డును తమ ఆసుపత్రికి వచ్చే వైద్యులు తమ ఆధార్ కార్డు ఆస్పత్రిలో చూపిస్తే ఉచిత హెల్త్ కార్డు అందివ్వనున్నట్లు ఈ సువర్ణ అవకాశాన్ని జిల్లాలోని పేద మధ్యతరగతి ప్రజలుఉపయోగించుకోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా వెల్నెస్ ఆస్పత్రి ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య అందించడంతో పాటు వారి చికిత్సలో రాయితీని కూడా కల్పిస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో వెల్నెస్ ఆసుపత్రి ఎండి. సుమన్ గౌడ్, ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్, ఆసుపత్రి వైద్యులు పొద్దుటూరి కౌశిక్, నాగ నాయక్, ప్రశాంత్ రెడ్డి, కిరణ్ కేతావత్, ఆసుపత్రి జనరల్ మేనేజర్ అరవింద్, లతోపాటు వెల్నెస్ ఆస్పత్రి సిబ్బంది, ఇందూర్ ఆసుపత్రి హెడ్ డాక్టర్ అమర దీపిక, డాక్టర్ అరవింద్, డాక్టర్ చైతన్య, యువి హోటల్ మేనేజ్మెంట్ కాలేజ్ నిర్వాహకులు సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# భాస్కర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడీలో ఆదివారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా భారత్ ల్యాబ్ కాంప్లెక్స్ లో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న భాస్కరా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన లాంచంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అన్ని ఆధునిక వసతులతో కూడిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లను ప్రారంభించడం శుభసూచికమని పేర్కొన్నారు. న్యూరో ఫిజీషియన్ వైద్యుడు బాలస్వామి రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ ప్రజలకు తమ భాస్కర న్యూరో హాస్పిటల్ ద్వారా పక్షవాతంతో దీర్ఘకాలికంగా బాధపడుతున్న వారికి అధునిక టెక్నాలజీ ద్వారా చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పిల్లల్లో ఏర్పడే బలహీనత, ఎదుగుదల సమస్యలు, మతిమరుపు సమస్యలు ఇతర అన్ని నరాల సమస్యలకు ఇక్కడ చక్కని చికిత్స అందుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా దీర్ఘ కాలికంగా తలనొప్పితో బాధపడుతున్న వారికి తమ అత్యాధునిక చికిత్స ద్వారా పరిష్కారం చేస్తామని వైద్యులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలి









ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు.

2కే రన్ ఫర్ డ్రగ్స్, రహిత బెట్టింగ్, రహిత సమాజ నిర్మాణం.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** పర్యావరణ పరిరక్షణ సమితి చెట్టు అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం వద్ద నిర్వహించిన “2కే రన్ ఫర్ డ్రగ్స్, రహిత బెట్టింగ్, రహిత సమాజ నిర్మాణం” అనే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ బీసీ కమిషన్ తల్లోజు ఆచారీ, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి రాజు మాట్లాడుతూ డ్రగ్స్ ను ఉక్కు పాదంతో అణచివేస్తామని తెలిపారు, ఇదేవిధంగా బెట్టింగ్ పైన మాట్లాడుతూ యువత బెట్టింగ్ కి బానిసై అప్పులు చేసి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని, ఎవరైనా బెట్టింగ్ బారిన పడితే పోలీస్ వారికి తెలియజేస్తే వారికి తగిన విధంగా కౌన్సిలింగ్ ఇస్తామని భరోసా ఇచ్చారు. ఇటువంటి కార్యక్రమాలు ఇబ్రహీంపట్నం పరిధిలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యాలు ముందుకు రావాలని వాళ్లు ఇటువంటి కార్యక్రమాలు మా సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తే వీటిపైన అవగాహన కల్పించవచ్చని సూచించారు. ఈ ర్యాలీ లో ప్రతి ఒక్కరూ క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఉద్బోధించారు. సభలో పాల్గొన్న ప్రముఖులు, నాయకులు, విద్యార్థులు, ఆరోగ్య సంస్థల ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు ప్రాధాన్యతనిస్తూ, సమాజంలో డ్రగ్స్, బెట్టింగ్ వంటి చెడు అలవాట్లను దూరం చేయాలని కోరారు. స్వచ్ఛందంగా పిలుపునిచ్చిన విద్యార్థులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆ సంస్థ చైర్మేన్ నరేష్ దండు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని శ్రేష్ఠ సమాజ నిర్మాణం కోసం కొత్త కార్యక్రమాలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మహేందర్, ఎస్ఐ రామకృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ దండు, జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేశ్, బీసీ ఉద్యమ నాయకులు బోయపల్లి శ్రీరాములు, కాంగ్రెస్ నాయకులు సిర్పవాడ శ్రీను, సుప్రీం కోర్డు అడ్వకేట్ జగన్, చెట్టు అమ్మ వ్యవస్థాపకులు సురేష్ దండు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకిషన్, ఇబ్రహీంపట్నం బిజేపి నాయకులు మహేందర్, శశిధర్ రెడ్డి తదితర ప్రముఖులు, అధికారులు, కార్యకర్తలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అమర్ హాస్పిటల్, రెనోవ క్యాన్సర్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బి.యన్.రెడ్డి పోరాట ఫలితమే శ్రీరాంసాగర్ రెండో దశ

### ఎంసిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరి కుప్పల వెంకన్న

### జిల్లా కార్యదర్శి షేక్ నజీర్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** శ్రీరామ్ సాగర్ రెండవ దశ రూపకర్త స్వాతంత్ర్య సమరయోధులు, కమ్యూనిస్టు దిగ్గజం కామ్రేడ్ దివంగత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే భీమిరెడ్డి నరసింహారెడ్డి పోరాట ఫలితంగానే శ్రీరాంసాగర్ రెండో దశ శంకుస్థాపన ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హయాంలో శంకుస్థాపన జరిగిందని ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరి కుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బి.యన్.రెడ్డి తుంగతుర్తి ప్రాంతంలో పుట్టి ఆ ప్రాంతం నికి న్యాయం చేయాలని ఆనాడు నల్లగొండ జిల్లా సగభాగంగా ఉన్న సూర్యాపేట, తుంగతుర్తి, నకిరేకల్ సగం కోదాడ నియోజకవర్గాలలో సాగు తాగునీరు అందించాలని ఆరాటపడి ఆనాడు 1996 మార్చి 6న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో తిరుమలగిరి ప్రగతి నగర్ వద్ద శంకుస్థాపన చేయించి ఈ ప్రాంతంలో కరువును నివారించాలని చెప్పి ఆరటపడిన మహానీయుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి అని గుర్తు చేశారు. 2008 మే 9న మరణించడంతో అదే నెల సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన బి.ఎన్.రెడ్డి మే 16న జరిగిన వర్ధంతి సభలో శ్రీరామ్ సాగర్ రెండో దశ ప్రాజెక్టుకు బి.యన్ రెడ్డి పేరుని నామకరణం చేయాలని ఆనాటి మంత్రి కె,జానారెడ్డి, ఎమ్మెల్యే ఆర్, దామోదర్ రెడ్డి అభిప్రాయపడ్డారని తెలిపారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే సూర్యాపేటలో ఒక సభలో ఆనాడు మంత్రిగా ఉన్న జానా రెడ్డి ద్వారా ఈ ప్రాంతంలో సాగు తాగునీరుకు ఇబ్బందులు జరుగుతా నా యి దీనికి శ్రీరామ్ సాగరే శరణ్యమని శ్రీరాంసాగర్ సాధించకపోతే ఈ ప్రాంతం చాలా వెనకబడి నా ప్రాంతంగా ఉంటదని వారికి చెప్పి ఆనాడు కాలువలు తవ్వించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇది ప్రజలకు ప్రజా త్రంతుల వాదులకు అందరికీ తెలుసునని అప్పటికి ప్రభుత్వం నిధులు కేటాయించకపోతే ప్రజలను సమీకరించి శ్రమదానం ద్వారానైనా కాలువలను తవ్విస్తానని ప్రకటించిన లీడర్ కామ్రేడ్ బియన్ రెడ్డి ఇది జగమెరిగిన సత్యం తరవాత ప్రభుత్వాలు దిగివచ్చి కాలువలు తోవ్వడం నీరు రావడం జరిగిపోయింది ఈ కాలువకు మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఆ ప్రాంత ఎమ్మెల్యే కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని ఎంసిపియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. అనేకమంది ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేశాయి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా మంత్రులు కడియం శ్రీహరి పొన్నాల లక్ష్మయ్య బి.యన్.రెడ్డి పేరుని పెట్టాలని వినతి పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. నేటికీ ఆ పోరాటం కొనసాగుతా ఉంది అది పెడచెవున పెడుతున్న ప్రభుత్వాలు ఇప్పుడు దామోదర్ రెడ్డి పేరు పెడతామనటం ఎంతవరకు సమంజసం దామోదర్ రెడ్డి పేరు పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు కానీ వారి పేరు పెట్టడానికి విద్యాసంస్థలకి భవనాలకు అలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి కానీ శ్రీరాంసాగర్ రెండవ దశకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు ను నామకరణ చేయాలని ఎంసిపిఐ యు డిమాండ్ చేస్తుందని తెలిపారు.

# శ్రీ అయ్యప్ప స్వాములకు గ్లాసులు, ప్లేట్ల పంపిణీ





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** అనంతగిరి మండలం వాయిల సింగారం లో జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వర రావు, రూప లు ఆదివారం గ్రామంలో అయ్యప్ప మాలధారణ వేసుకున్న 50మంది అయ్యప్పలకు భోజన ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి అయ్యప్ప స్వామి మానవాళికి హాని కలిగించే డిస్పోసల్ గ్లాసులు, రసాయనిక ఇస్తారులు వాడొద్దని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి దశదిన కర్మ కు హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** తుంగతూర్తి మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో జరిగిన మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దశదినకర్మకు మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్, బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు...

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఫేస్ టు కు రామిరెడ్డి దామోదర్ రెడ్డి ఎస్సారెస్పీ ప్రాజెక్టుగా నామకరణం చేస్తాం



తుంగతుర్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఫేస్- 2 కు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ గా నామకరణం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం అయన సూర్యాపేట జిల్లా ,తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు హాజరై దివంగత నేతకు ఘనంగా నివాళులర్పించారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ దివంగత రామిరెడ్డి దామోదర్ రెడ్డి శాసనసభ్యులుగా, మంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలు, త్యాగాలు మర్చిపోలేనివని అన్నారు. ఎస్సారెస్పీ జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీసుకువచ్చి ఫ్లోరైడ్ భూతాన్ని తరమడంలో దామోదర్ రెడ్డి చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ పేస్ - 2 ప్రాజెక్టుకు రాం రెడ్డి దామోదర్ రెడ్డి (ఆర్ డి ఆర్ ఎస్ ఆర్ ఎస్ పి ) 2 గా నామకరణం చేస్తామని ఇదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఇందుకు సంబంధించి 24 గంటల్లో జీవోను ఇస్తామని చెప్పారు .అంతేకాక ఎస్ ఆర్ ఎస్ పి లో పూడికతీత ,కాలువల లైనింగ్ పనులను చేపడతామన్నారు .రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి ,పలువురు శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, తదితరులు మాట్లాడారు.

**మాజీ మంత్రి జానారెడ్డి,**
**ఎం ఎల్ సి శంకర్ నాయక్,**
**తుంగతుర్తి ఎం ఎల్ ఏ మందుల సామేల్,**
**ఎం ఎల్ సి అద్దంకి దయాకర్,**
**కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనమనేని సాంబశివరావు,**
**ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం,**
**సత్తుపల్లి ఎం ఎల్ ఏ రాగమయి,**
**తదితరులు మాట్లాడారు.**

డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్,కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన మంత్రి, వర్ధన్నపేట్ ఎమ్మెల్యే నాగరాజు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లోగల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి.వేవిక్ వెంకట స్వామి, రిటైర్డ్ సిపి, వర్ధన్నపేట్ ఎమ్మెల్యే నాగరాజు ఆదివారం పరామర్శించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి, వర్ధన్నపేట్ ఎమ్మెల్యే నాగరాజు భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు మానల మోహన్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, పీసీసీ అధికార ప్రతినిధి వేణు యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు భోజన్న, ఉమ్మాజీ నరేష్, ఎఎంసీ భాగరెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశంలో ఇంకా కులవివక్ష ఉంది





### ఎస్సి రిజర్వేషన్ 15 నుండి 18శాతం పెంచాలని తీర్మానించినా అమలు కాలే

### మంత్రి లక్ష్మణ్ కావాలనే తనపై విమర్శలు చేస్తున్నారు

### రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడిచిన కుల వివక్ష ఉందని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. జిల్లా మాల సంఘం అధ్యక్షులు చొక్కం దేవిదాస్, కన్వీనర్ అలుక కిషన్ ల ఆధ్వర్యంలో మాలల ఐక్య సదస్సు ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సదస్సు దివంగత నేత గడ్డం వెంకట స్వామి(కాకా) జయంతి ఉత్సవం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైనా మంత్రి వివేక్ వేంకట స్వామి మాట్లాడుతూ... హైదరాబాద్ లో జరిగిన మాలల గర్జన వల్ల మాలల్లో ఐక్యత పెరిగిందని, దేశంలో ఒక సామాజిక వర్గానికి చెందిన సభ అంతా పెద్దగా జరగటం అదే మొదటిసారి అన్నారు. మాలల కోసం పోరాటం చేస్తుంటే.. కొందరు కుట్రలు చేసి.. సోషల్ మీడియా వేదికగా తనను అవమానించే ప్రయత్నం చేశారు అన్నారు. ఆనాడు ఎస్సీ రిజర్వేషన్ 15 నుండి 18శాతం పెంచాలని తీర్మానం చేసాం.. కానీ జరగలేదన్నారు. రోస్టర్ విధానంలో మాలలకు అన్యాయం జరిగింది. పోరాడితేనే ఫలితాలు వస్తాయి అని పిలుపు నిచ్చారు. దేశంలో ఇంకా కులవివక్ష ఉందని అందుకే మాల ఉద్యోగులకు వేధింపులు తప్పటం లేదు అని అవేదన వ్యక్తం చేశారు. మంత్రిగా నా పని నేను చేసుకుంటూ పోతున్నాను.. అయిన నా మీద కావాలనే విమర్శలు చేస్తున్నారు అన్నారు. మంత్రి లక్ష్మణ్ అంశంలోను అనవసరంగా నా పేరు ప్రచారం చేశారు అని గుర్తు చేశారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ ను రాజకీయంగా ప్రోత్సహించింది కాకా.. మంత్రి లక్ష్మణ్ కావాలనే నా మీద విమర్శలు చేస్తున్నారు. నేను మాల జాతి అని మంత్రి లక్ష్మణ్ నన్ను విమర్శలు చెస్తున్నారు అని తెలిపారు. నాకు మంత్రి పదవి మీద మోజు లేదని, జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు కోసం కష్ట పడుతున్నామనిఅన్నారు. నేను ఇంచార్జ్ అయ్యాక జూబ్లీ హిల్స్ లో ఓటింగ్ శాతం పెరిగింది. ఒక వర్గం మీడియా కావాలనే నన్ను టార్గెట్ చేసాయి. నేను నిజాయితీగా ఉన్నాను..నిజాయితీగా వ్యాపారాలు చేస్తున్నాను. మాలలు అంతా కలిసి ఉండాలని కోరారు.? వర్ధన్నపేట ఎమ్మెల్యే, రిటైర్డ్ ఐపిఎస్ కే.నాగరాజు మాట్లాడుతూ మాలల వర్గీకరణ కోసం నిరంతరంగా పోరాడుతూనే వస్తున్నామని ఇందుకు అన్ని కుల సంఘాలు సహకరించి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన బోధించు సమీకరించు పోరాడు అనే సూక్తి ప్రకారం ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. తాను ఐపీఎస్ గా పోలీసు పూర్తిచేసిన సమయంలో ఎంతో ఆప్యాయతగా తన విధులకు ఆటంకం కలిగించకుండా పనిచేశానని గుర్తు చేశారు. కానీ రాజకీయాల్లో కుల వివక్ష కొనసాగుతుందని దీనిపై పోరాడాలని ఇందుకు మన ఐక్యత మన కార్యచరణ కోసం పోరాటం కొనసాగించాలని అన్నారు. కాకా వెంకటస్వామి కులం మతం అనే వివక్ష లేకుండా అందరినీ కలుపుకొని వెళ్లేవారని వారి అడుగుజాడలో నడుస్తున్న ఆయన తనయుడు వివేక్ వెంకటస్వామి ఆశయ సాధనలో మనమందరం ముందుకు వెళ్దామని ఆయన అన్నారు. అనంతరం ఇటీవల గ్రూప్ వన్,?? గ్రూప్ 2లో విజయం సాధించిన అభ్యర్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి, రాష్ట్ర వ్యవసాయ, రైతు కమీషన్ సభ్యులు గడుగు గంగాధర్, నాయకులు దయానంధ్, ఎడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భానుపురి క్రాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పిడమర్తి మధు..

### టపాసు దుకాణదారులకు అధికారులు,ప్రజలు సహకరించాలి..



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేయనున్న టపాసుల దుకాణాలకు గాను భానుపురి క్రాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా పిడమర్తి మధు, గౌరవ సలహాదారులుగా పాలవరపు రాజేష్,ధార పూర్ణచందర్, ఉపాధ్యక్షులుగా జన్నపాల రాహుల్, కార్యదర్శిగా పోలోజు వినయ్, సహాయ కార్యదర్శిగా మాచర్ల ఉపేందర్, కోశాధికారిగా శిల్ప అజయ్, సహాయ కోశాధికారిగా కోసూరి సందీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పిడమర్తి మధు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ఎప్పటి మాదిరిగానే అధికారులు చెప్పిన స్థలంలో నిబంధనలకు లోబడి దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు నిర్ణయించుకున్నామన్నారు. అధికారులు సూచించిన స్థలంలో కాకుండా బయట ఎవరైనా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేస్తే అధికారులు తగిన చర్యలు తీసుకొని తమకు సహకరించాలని కోరారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు టపాసులను అధికారులు నిర్ణయించిన స్థలంలో ఏర్పాటు చేసిన దుకాణదారుల వద్దనే కొనుగోలు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పలు శుభకార్యాలకు హాజరైన మాజీమంత్రి జగదీష్ రెడ్డి..







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం జరిగిన పలు శుభకార్యాలకు మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మన్నెం సదశివా రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిది శేరి మంగమ్మ దామోదర్ రెడ్డి ల కుమారుడు వివాహ వేడుక, అంతటి విజయ్ ఫంక్షన్ హాల్లో కల్లు శ్రీనివాస్ రెడ్డి సుశీల ల కుమారుడు వివాహ వేడుక, రవి మహల్ లో పెద్దిరెడ్డి రాజా మనుమడు నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుక చివ్వేంల మండల కేంద్రంలోని వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో బానోత్ లచ్చిరామ్ నాయక్ - సైదమ్మ ల కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# జూబ్లీ వ్యాలీ వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ

రమణీయమైన ప్రకృతిలో వెలసిన వెంచర్

సామాన్యులకు సైతం అందుబాటులో ప్లాట్లు

సువిశాల రోడ్లు మౌలిక వసతులతో పాటు ప్రకృతి శోభితం

వెంచర్ డైరెక్టర్లు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ప్రదీప్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సామాన్యులకు సైతం సరసమైన ధరలకు అందుబాటులో ప్లాట్లు ఉన్నాయని జూబ్లీ వ్యాలీ వెంచర్ డైరెక్టర్లు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, ప్రదీప్ అన్నారు. రమణీయమైన ప్రకృతి వాతావరణంలో వెలసిన జూబ్లీ వ్యాలీ వెంచర్ సామాన్యులను కూడా ఆకట్టుకుంటుందని వారు స్పష్టం చేశారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగల సూర్య ప్రకాష్ టౌన్షిప్ సమీపంలో జూబ్లీ వ్యాలీ వెంచర్ బ్రోచర్ను ఆవిష్కరించారు. 100% వాస్తు తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ విద్యుత్ సరఫరా 24 గంటల నీటి సరఫరా చిన్నారులకు ప్రీతిపాత్రమైన పార్క్ అవెన్యూ ప్లాంటేషన్ వెంచర్ చుట్టూ ప్రహరీ గోడ ఇంకుడు గుంతలు తదితర సౌకర్యాలతో ప్రతి ప్లాటు అందుబాటులో కలదని వారు తెలిపారు. ఆర్థిక వనరులకు అనుకూలమైన ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని వారు చెప్పారు. ఇంజనీరింగ్ మెడికల్ అండ్ డెంటల్ కాలేజెస్ జూబ్లీ వ్యాలీ వెంచర్కు దగ్గరగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి శ్రీనివాస్. షాహదుల్ రహమాన్ పవన్ కుమార్ హబీబుద్దీన్ అలీ జగన్ గౌడ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టపాకాయల దుకాణాదారులు తప్పనిసరి సేఫ్టీ నిబంధనలు పాటించాలి

పోలీస్ కమిషనర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశించారు. దీపావళి పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి వారి సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలని సూచించారు. దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి అధికారిని సంప్రదించాలని తెలిపారు. ఎవ్వరయిన సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి నుండి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు - 1884, రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. టపాకాయల దుకాణాలు సంబందిత ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పాలని, అలాగే ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్ఓసి సర్టిఫికేటు పొందపర్చాలని, ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదని సూచించారు. జనంతో రద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదని, అదేవిధంగా కళ్యాణ మండపాలలో, జన సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పవద్దని తెలిపారు. తాత్కాలిక టపాకాయల దుకాణాలలో ఫైర్ కు సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తమ దుకాణాలకు సంబందించిన పూర్తివివరాలతో కూడిన దరఖాస్తు ఫారంను సంబంధిత ఎసిపి కార్యాలయంలో ఇవ్వాలని సిపి సూచించారు.

# ఓల్డ్ బోయిన్పల్లి లో జీహెచ్ఎంసీ పార్క్ అభివృద్ధికి కార్పొరేటర్ హామీ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్ పరిధిలోని దుబాయ్ గేట్ వైష్ణవమాత టెంపుల్ వైశ్య బ్యాంక్ ఎంప్లాయీస్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ లో జీహెచ్ఎంసీ పార్క్ అభివృద్ధి పనుల కోసం కాలనీవాసులు కార్పొరేటర్ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కాలనీలో పర్యటించి పార్క్ను సందర్శించారు. పార్క్లో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. పార్క్ అభివృద్ధిలో భాగంగా ఓపెన్ జిమ్, సీసీ కెమెరాలు, ఎలక్ట్రికల్ పోల్స్, స్ట్రీట్ లైట్స్ వంటి సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఎజాజ్ భాయ్, సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, దామోదర్ వర్మ, అశోక్, కాలనీవాసుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్, ట్రెజరర్ లక్ష్మణ్, సెక్రటరీ ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ జీ.వి. రమణ, సభ్యులు రమా, జ్యోతి, మధుసూదన్, ప్రేమ్ కుమార్, రామకృష్ణ, కిష్టయ్య, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుంద పట్టణ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద పట్టణ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ముదిరాజ్ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్ల సాయికుమార్, ఉపాధ్యక్షుడిగా బంటు శ్రీనివాస్, కార్యదర్శులుగా పుట్ట రమేష్, బసన్ బోయిన గణేష్, సలహాదారులుగా దుబ్బ నాగరాజ్, తాటి శంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సాయికుమార్ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించినందుకు సంఘం అభివృద్ధి కోసం సహాయ శక్తుల కృషి చేస్తానని తెలిపాడు. కార్యక్రమంలో గోపి బశెట్టి, బసంబోయిన హనుమాన్లు, తౌటి సాయిలు, దుబ్బ గోపాల్,,దుబ్బ సాయిలు,కప్ప గణేష్, పిట్ల ప్రకాష్, మాదరాములు, హొటల్ కాశీరాం, దుబ్బా అశోక్ సార్, మాజీ అధ్యక్షుడు సాయిరాం, కార్యదర్శి సచిన్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు రాగిరి టీంకు గౌడ్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం 1వ వార్డు పరిధిలోని పెద్దతోకట బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ లో పోలియో చుక్కల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాగిరి టీంకు గౌడ్ స్వయంగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల ఆరోగ్యం మన సమాజ భవిష్యత్తు, ప్రతి ఒక్క తల్లిదండ్రుడు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యతగా భావించాలని రాగిరి టీంకు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య శాఖ అధికారులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల ఉత్సాహం, తల్లిదండ్రుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఖమ్మం వీడిఓస్ కాలనీలో ఉద్రిక్తత







కార్పొరేటర్ మిక్కిలినేని ఇంటిపై దాడికి యత్నం

మిక్కిలినేని దంపతులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఖమ్మం.

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని 54 డివిజన్ వీడిఓస్ కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం సాయంత్రం నుండి ఆదివారం వరకు ఇదే పరిస్థితి నెలకొనడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ భర్త ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేందర్ పై దాడికి కొంతమంది ప్రయత్నించారని ఆరోపిస్తూ మిక్కిలినేని వర్గీయులు ఆందోళనకు దిగారు. శనివారం సాయంత్రం నుండి కార్పొరేటర్ మంజుల తన వర్గీయులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి పోలీసులు వారికి సర్దిచెప్పి ఆందోళన విరమింప చేశారు. ఆదివారం ఉదయం కొంతమంది వ్యక్తులు మిక్కిలినేని ఇంటిపై దాడికి ప్రయత్నించడంతో పరిస్థితి తిరిగి ఉద్రిక్తంగా మారింది. దాడి జరిగిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ నేపథ్యంలో మిక్కిలినేని వర్గీయులు వారిని అడ్డుకోవడంతో పరిస్థితులు మరింత భయానకరంగా తయారయ్యాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ ఆమె భర్త కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేందర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో ఆయన వర్గీయులు భారీ స్థాయిలో పోలీస్ స్టేషన్ కి చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సమీపంలో కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాటల్లో గత 32 రోజులుగా డివిజన్ పరిధిలో వీడివోస్ కాలనీ లో చెరుకూరి సుజాత చంద్రశేఖర్ దంపతులు రౌడీ లతో ఇష్యు చేస్తున్నారు. నిన్న నా భర్త నరేందర్ పై దాడి చేసి బెదిరించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ లో వారిపై చర్యలు తీసుకోవాలని కేసు పెట్టాను. నిన్న రాత్రి వరకూ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అయినా మేము శాంతియుతంగా వ్యవహరించాము. ఆదివారం ఉదయం ఓట్ ఫర్ చోరీ కార్యక్రమం జరుగుతుంటే సుజాత చిటికెలు వేసి అవహేళన చేసింది. మేము మరలా నిరసనకు దిగితే మమ్మల్ని స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు రాకేష్ పై డోర్నకల్ రౌడీలు దాడి చేశారు. రాకేష్ పరిస్థితి ఎలా ఉందో కూడా మాకు తెలియట్లేదు. నా డివిజన్ లో రౌడీ మూకలను ఉంచొద్దని ఎన్నిసార్లు మొత్తుకున్నా పోలీసులు పట్టించుకోవట్లేదు. ఖమ్మం లో ఎప్పుడూ లేని విధంగా రౌడీ బ్యాచ్ లు తిరుగుతుండటం స్థానికులను భయాందోళనకు గురి చేస్తోంది. నాకు న్యాయం జరిగే వరకూ నేను పోరాటం చేస్తూనే ఉంటానని తెలిపారు.

# ఆర్టీసీబస్సునుపునరుద్ధరించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ మండలానికి జగిత్యాల జిల్లా కేంద్రంనుంచి రాత్రిపూట (రాత్రిసమయం 9:30ని. లకు)బస్సును పునరుద్ధరించాలని జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్ కు రాయికల్ మండల ప్రజలు వినతి పత్రం సమర్పించారు. మండలానికి జగిత్యాల కేంద్రం నుండి గతంలో రాత్రి 9 గంటల తర్వాత ఆర్టీసీ బస్సు నడిచేది కాని గత కొంతకాలంగా ఆ బస్సుట్రిప్పను అధికారులు రద్దు చేశారు. నిత్యం రాయికల్ మండల ప్రజలు వివిధ పనుల నిమిత్తం జగిత్యాల పట్టణమునకు వచ్చి పనులు ముగించుకొనే సరికి రాత్రి అవుతుందని తిరిగి వాళ్ళ గమ్యస్థానాలకు చేరుకోనేందుకు జగిత్యాలజిల్లా కేంద్రం నుండి రాయికల్ మండలానికి రాత్రిపూట ఆర్టీసీ బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ కొంతమంది ప్రైవేటు ఆటో రిక్షాలను ఆశ్రయిస్తూ గ్రామాలను చేరుకుంటున్నారు, మరికొంతమంది తీవ్ర ఇబ్బందులు పడుతూ పస్తువులతో బస్టాండ్ లోనే రాత్రిపూట గడపవలసిన పరిస్థితి ఉందని మండల ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని జగిత్యాల నుండి రాయికల్ మండలానికి రాత్రి 9 గంటల తర్వాత ఆర్టీసీ బస్సును గతంలో లాగా పునరుద్ధరించాలని ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ కు ప్రజలుఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యేడా: సంజయ్ కుమార్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు పునరుద్ధరించేలాచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# డ్రోన్ పర్యవేక్షణలో గంజాయి సాగు నిర్మూలన





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :-** కొమురం భీం జిల్లా ఆదివారం కెరమెరి మండలం నారాయణగూడా అంతపూర్ ప్రాంతాల్లో 51 గంజాయి మొక్కలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ డ్రీన్ సర్వే ద్వారా ఈ పంటలను పర్యవేక్షించి గంజాయి సాగు రవాణా అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు అక్రమ కార్యకలాపాల సమాచారాన్ని డయల్ 100 లేదా 8712670551కి తెలియజేయాలని సమాచారదారులకు గోప్యతతో పాటు పారితోషికం ఉంటుందని అధికారులు హెచ్చరించారు

# సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో లో సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12 నాడు 2005 అమలైన రోజు కావున అక్టోబర్ 12 నాడు 2005 నాటికి 20 సంవత్సరాలు గడుస్తున్నది కావున ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం2005 గురించి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాట్రాత్ రాజు నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం2005 ఒక బ్రహ్మయుద్ధం పదర్శకత జవాబు దారిగా సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమాచార హక్కు చట్టం అవగాహన పెంపొందించుకోవలసిన అవసరం ఉందని మాట్లాడినారు ఈ సమావేశంలో సమాచార హక్కు ప్రచార్ సమితి ప్రధాన కార్యదర్శి ఎం నరేష్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శి ఏ వెంకటేశ్వర్లు నల్గొండ జిల్లా కార్యదర్శి కొండంపల్లి రమేష్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఇస్లావత్ రమేష్ నాయక్ చింతపల్లి మండల అధ్యక్షుడు సురేష్ పీఏ పల్లి మండల అధ్యక్షులు కస్నా నాయక్ ఎస్,గోవింద్ కె,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సుగూరు గ్రామంలో బీరప్ప కుటుంబాన్ని పరామర్శించిన

వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి



**అక్షర విజేత మంత్రాలయం :** కర్నూలు జిల్లా.. మంత్రాలయం మండలం సూగూరు గ్రామానికి చెందిన దేవర నాగప్ప, వీరేషమ్మల ఏకైక పుత్రుడు భీరప్ప ను పెద్ద నాన్న రోజు లాగే మారెమ్మవ్వ దేవాలయం చెంతకు తీసుకుని వెళ్లాడు. పక్కనే వెళ్తున్న ఎద్దుల బండి బెదిరి ద్విచక్ర వాహనం ను తగలడం తో భీరప్ప (5) ద్విచక్ర కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. ఆదేశాల మేరకు వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి. ఆదివారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాని పరామర్శించి తక్షణ సహాయం కింద రూ 10 వేల రూపాయల నగదును అందజేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చి భావేద్వోగంకు గురయ్యారు. ఈయనతో పాటు గ్రామంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రిటైర్డ్ హెడ్మాస్టర్ వెంకటరెడ్డి

హెడ్మాస్టర్ జనార్దన్ రెడ్డి

సురేందర్ రెడ్డి ఎంఈఓ

పిటి దీపక్ రెడ్డి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది :** జిల్లా కేంద్రం పిల్లలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992 -93 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ 33 ఏళ్ల తర్వాత కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో తాము నేడు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే ఏదైనా సాధ్యమని అన్నారు. నాడు తాము విద్యా నేర్పిన విద్యార్థులు నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదగొని సత్యనారాయణ, చెరుకుపల్లి వెంకన్న, నల్ల శ్రీనివాసులు, కసారపు అమరేందర్ రెడ్డి, సూరారపు రవి, గౌని చెన్నయ్య, చింత నగేష్, గుండె పూరి రాంబాబు, పందిరి రేణుక, మండలి కృష్ణవేణి, నిమ్మల జ్యోతి, శంకరమ్మ గుజ్జ, సూరం అనిత రెడ్డి, రమణ కర్నాటి, చింతకింది కృష్ణయ్య, మేకపోతుల జానయ్య, అనంతుల సుమన్ రెడ్డి, చింత వెంకన్న, అలుగుబెల్లి సునీత, మా రెడ్డి అనురాధ, జి.లక్ష్మి గుజ్జ, చెరుకుపల్లి వెంకన్న,లక్ష్మీ కోట్ల, కర్నాటి పాండయ్య, మాటగోని ఉప్పలయ్య, దాసరి లచ్చయ్య, శీలం శ్రీనివాసులు, షేక్ లతీఫ్ పాష, చెరుకుపల్లి శ్రీనివాస్, రాపర్తి నాగలక్ష్మి నాటి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జానపద నృత్య కళాకారుడికి

బాలనటరత్న అవార్డు



**అక్షర విజేత, రాయికల్:** రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు అద్విత్ సాయికి బిట్, బిట్ డాన్స్అకాడమీ,దేవాకళా సంయుక్త బృందాల చే కరీంనగర్ కళాభారతిలో అంగరంగ వైభవంగం నిర్వహించిన విజయదశమి 2025 పురస్కారాల కార్యక్రమంలో కరీంనగర్ స్థానిక శాసనసభ సభ్యులు గంగుల కమలాకర్ చేతుల మీదుగా"బాలనటరత్న" అవార్డును అందజేశారు. అద్విత్ సాయి వేదికలపైన డాన్స్ చేస్తూ నాటికలలో నటించి, యూట్యూబ్లో హమ్ భారతీయ్ హై(మేమంతా భారతీయులం) కులమత బేధాలు లేకుండా అందరం జెండా పండుగ జరుపుకుంటాం అనే సందేశాత్మక చిత్రంలో,కన్న తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలియజేసే అమ్మానాన్నల దీవెనలు అనే పాటలో,విదేశాలలో పడుతున్న బాధలను తెలియచెప్పే కానరాని దేశములున్న నీకన్న పేగునే తల్లి అనే పాటలో,తెలంగాణ బోనాల సందర్భంగా విడుదలైన శరణాలమ్మ శరణాలే అనే పాటలో, భార్యాభర్తల మధ్య సంబంధాన్ని తెలియజేసే పొద్దువోయి పొదల కిందనే అనే జానపద పాటలలో నటించాడు. వీటిని పరిశీలించిన బిట్,బిట్ డాన్స్అకాడమీ,దేవా కళాబృందంల చే అద్విత్ సాయికి ఈ అవార్డును అందజేశారు. భవిష్యత్తులో మరెన్నో సందేశాత్మక చిత్రాలలో నటించి మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

# సిజెఐ పై దాడి హేయమైన చర్య

బిలౌకిక, ప్రజాస్వామిక,రాజ్యాంగ స్పూర్తిని కాపాడాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయ్ పైనే ఓ మతోన్మాది న్యాయవాది బూటు విసిరే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం భవనంలో ముఖ్య నాయకుల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ సనాతన ధర్మం పేరిట ప్రధాన న్యాయమూర్తి పై బూటు విసిరివేసే ప్రయత్నం న్యాయవ్యవస్థ తమకు తాను అనుకూలంగా వ్యవహరించాలని బెదిరింపు ధోరణి అరాచకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇది కేవలం న్యాయవాది చేసిన చేసిన దాడిగానే చూడవద్దని గత కొన్నేళ్లుగా దేశంలో మతం, మితవాదం శక్తుల అధిపత్య వైఖరి చివరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి కి దారి తీయడం ప్రజాస్వామ్య విలువను పతనానికి పరాకాష్టమని అన్నారు. రాజ్యాంగాన్ని నిలబెట్టటానికి సామాజిక అడ్డంకులను బద్దలు కొట్టిన వ్యక్తిని బెదిరించటానికి, అవమానించటానికి జరిగిన ప్రయత్నమే ఈ దాడి యత్నం సంఘటన ప్రతిబింబిస్తుందని అన్నారు. గత శతాబ్దంలో దేశంలో మతోన్మాదం, మతతత్వం మన సమాజాన్ని ఎలా ముంచేత్తేస్తున్న అనేది ఇలాంటి బుద్ధిహీనమైన చర్య చూపిస్తుందని గన్న చంద్రశేఖర్ వెల్లడించారు. భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున మేము ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని మన న్యాయ వ్యవస్థకు సురక్షితం భద్రత ప్రధానమైనది ఆయన అన్నారు. కుల మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక శక్తులన్నీ సామాజిక న్యాయం కోరే దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాట శక్తులన్నీ ఐక్యంగా నిలబడి పోరాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండల వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

విజేత



# కాగజ్ నగర్ మండలంలో పెద్దపులి కదలికలు: డప్పు చాటింపు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం కాగజ్ నగర్ మండలం పరిధిలోని రాస్పెల్లి సార్సాల గ్రామాల సమీప అటవీ ప్రాంతాల్లో ఆదివారం పెద్దపులి సంచారం కనిపించింది అటవీ శాఖ అధికారులు పులి అడుగుజాడలు పశువులపై దాడి చేసిన గుర్తులను గుర్తించి గ్రామస్థులను అప్రమత్తం చేశారు అటవీ ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లవద్దని రాత్రి వేళల్లో పశువులను బయట వదలవద్దని సూచించారు అటవీ సిబ్బంది డప్పు చాటింపు ద్వారా ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు

# ద్విచక్రవాహనాలు స్వాధీనం యజమానులకు అప్పగింత

**అక్షర విజేత గోపాలపట్నం :** ద్విచక్రవాహనాలు పోయాయని వాహన యజమానులు పిర్యాదు చేయగా పోలీసులు వెంటనే స్పందించడం ద్వారా వాహనాల ఆచూకీ కొనుక్కుని వాహన యజమానులకు అప్పగించారు, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఈ ఘటన, గోపాలపట్నం యజమానులకు సంబంధించిన హెూండా యాక్టివా,రెండు హెూండా డియో వాహనాలు సింహాచలం పరిధిలో పోయాయని వాటి యజమానులు గోపాలపట్నం పోలీసులకు పిర్యాదు చేయగా గోపాలపట్నం క్రైం ఎస్ ఐ జి.తేజేశ్వరరావు తన సిబ్బందితో కలిసి విచారణ చేపట్టగా విచారణలో విశాఖ ఆరిలోవకు చెందిన గుజ్జు నరసింహారెడ్డి(20)మరొ ముద్దాయి మైనర్ కావడంతో వివరాలు పోలిసులు గోప్యంగా ఉంచి ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వాహనాలను స్వాధీనం చేసుకుని పిర్యాదు దారులకు చట్టప్రకారం అప్పగించారు గోపాలపట్నం



పోలీసులు,విచారణ చేపట్టి త్వరితగతిన ముద్దాయిలను పట్టుకుని వాహనాలను అప్పగించడంలొ ప్రతిభ కనబరిచిన ఎఎస్ఐ గోవిందమ్మ,కానిస్టేబుల్స్ నరేష్,శివ క్రిష్ణ,సుధాకర్,శివరామకృష్ణ, బాలాజీ లను ఉన్నతాధికారులు అభినందించారు.

# గురుకుల పాఠశాలలో పాము కాటుకు గురైన విద్యార్థి.. ఆస్పత్రికి తరలింపు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పాము కలకలం రేపింది రాత్రి భోజనం అనంతరం బాత్రూంకు వెళు_న్న 7వ తరగతి విద్యార్థి విజయ్ పాముకాటుకు గురయ్యాడు స్థానిక సిబ్బంది వెంటనే అతన్ని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు అతని ఆరోగ్యం నిలకడగా ఉంది ఈ ఘటనతో విద్యార్థులు తల్లిదండ్రులు భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# శ్రీనివాస్ నగర్ కాలనీ నూతన బాడీ ఎన్నికలొ సత్యనారాయణ నాగు భారీ మెజారిటీతో గెలుపొందడం జరిగింది

## మచ్చ వేణుగోపాల్ రెడ్డి తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో..



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ నూతన బాడీ ఎన్నికలో పోటీ చేసిన వారు ముగ్గురాళ్ల మోహన్ మరియు వివన్వి సత్యనారాయణ నాగు ఇద్దరు కలిసి పోటీ పడడం జరిగింది ఇందులో కార్మిక సంబంధించిన కాలనీవాసులు వీరిద్దరిలో సత్యనారాయణ నాగు మరియు మోహన్ రెడ్డి మధ్యల పోటీ జరగగా వారు వన్ సైడ్ అయినట్టు సత్యనారాయణ నాగు సైడు డిసైడ్ అయింది. గెలుపొందడం జరిగింది. వీరికి మద్దతుగా మచ్చ వేణుగోపాల్ రెడ్డి మరియు తిరుమలరెడ్డి మద్దతు తిరపడంతో వీరి గెలుపొందారు. అంతేకాకుండా వీరి గెలు పొందడంలో శ్రీరామ్ నగర్ కాలనీలో మొత్తం పోలైన ఓట్లు 234 ఉండగా అందులో గెలుపొందిన అభ్యర్థికి 212 ఓట్లు వచ్చినాయి. దీనితో సత్యనారాయణ నాగు ఆనందానికి అవధులు లేవు, వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి ఎన్నికయ్యారు. వీరు కాలికి సంబంధించిన విషయాలలో అభివృద్ధి పథంలో నడిపించాలని వేణుగోపాల్ రెడ్డి తిరుమల్ రెడ్డి వీరికి సూచించడం జరిగింది ఇలాంటి అవకతవకలు జరిగిన గాని హెచ్చరించడం జరిగింది.

# మీరు యజమానా? వాచ్ మ్యానా?

దైనందిన జీవితంలో సత్యం అనిపించిన ఎన్నో విషయాలు ఆర్థిక సూత్రాల్లో అంతగా ఇమడవు! ఓ మధ్యతరగతి మనిషికి పొదుపు అంటే%ౌ% ఖర్చులు తగ్గించుకోవడం వరకే ఆలోచిస్తాడు. మదుపు అంటే ప్రైవేటుగా చిట్స్ వేసి.. ధర్మవడ్డీకి తిప్పడమనే తెలుసు!! ముచ్చటపడి కట్టుకున్న ఇంట్లో మురిపెంగా ఉండాలని ఉన్నా.. ఇంకేదో ఆశిస్తాడు. రూపాయి, రూపాయి కూడబెట్టి ఇల్లు మీద ఇల్లు



కట్టి.. యజమానిగా చెలామణీ కావాలని ఆశిస్తాడు. ఈ రకంగా ఆలోచించిన ఎందరో.. యజమానులుగా కన్నా, జీతం భత్యం లేని వాచ్‌మెన్లుగా మిగిలిపోతున్నారు. ఏ పెట్టుబడి అయినా మనల్ని ఉన్నస్థితి నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేదై ఉండాలి. కానీ, ఆ పెట్టుబడే గుదిబండగా మారితే.. ఆశించిన లాభాలు రావు సరికదా, తలకు మించిన భారంగా పరిణమిస్తుంది. నడివయసులోనే సొంతింటి కలను నిజం చేసుకున్న వారు నిజంగా అదృష్టవంతులే! దానికి తృప్తిచెంది.. ఇతర పెట్టుబడుల గురించి ఆలోచిస్తే మేలైన జీవితాన్ని సొంతం చేసుకోవచ్చు. కానీ, చాలామంది మూసపద్ధతికి అలవాటుపడినవాళ్లే ఉంటారు. వాళ్లు చేసే తప్పులు ఎలా ఉంటాయో పరశురామ్ కథ చదివితే అర్థమవుతుంది. పరశురామ్ ప్రైవేట్ ఉద్యోగి. మంచి జీతం వస్తుంది. ఊళ్లో కొద్దోగొప్పో ఆస్తి ఉంది. భార్య, ఇద్దరు పిల్లలు. జీవితం ఉన్నంతలో రిచ్‌గానే సాగిపోతుంది. పిల్లలు బడి వయసు దాటి కాలేజీలోకి ప్రవేశించారు.

# బలహీనమవుతున్న ప్రజల బ్రహ్మాస్త్రం





## ఘనంగా ఆర్టిఐ అమలు దినోత్సవం

## హాజరైన ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి ట్రైనర్ అప్రఫ్ సహ రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా కొండగుర్ల కమలాకర్

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలో సమాచార హక్కు చట్ట అమలు దినోత్సవాన్ని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆర్టిఐ ఆక్టివిస్టు ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి ట్రైనర్ అష్రఫ్ సహ రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ హాజరై మాట్లాడుతూ ప్రజల చేతిలో శక్తివంతమైన ఆర్టిఐ అస్త్రం బలహీనమవుతుందని అన్నారు సమాచారం పొందడం ప్రతి ఒక్క పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత జవాబుదారీతనం సాధ్యమన్నారు కానీ సహ చట్టం దేశంలో అమలు నేటితో 20 సంవత్సరాలు అవుతున్నప్పటికీ సహ చట్టం అమలులో చట్టబలోపేతంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతుందన్నారు గ్రామస్థాయి వరకు గల ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం లేదన్నారు సెక్షన్ 4 (1) (బి) ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన 17 అంశాలు సమాచారం అందుబాటులో ఉండడం లేదన్నారు చట్ట నిబంధనల ప్రకారం దరఖాస్తుదారులకు పిఐఓ ఏపీఐవో లు సమాచారం అందించడం లేదన్నారు దరఖాసుదారుల ఆర్టిఐ కార్యకర్తల వివరాలు బహిర్గతం అవుతున్నాయని దానితో వారిపై దాడులు మరియు ఇతరపరంగా నష్టాలు చేకూరుతున్నాయని అన్నారు దరఖాస్తుదారుల రక్షణ కొరకు గల మెమో నెంబర్ 33086 ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు రాష్ట్ర సమాచార కమిషన్ సెక్షన్ 20 ప్రకారం అనుసరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. రాష్ట్ర కమిషనర్ సుప్రీం కోర్టు తీర్పులు కేంద్ర సమాచార కమిషన్ తీర్పులు రాజ్యాంగబద్ధమైన ఇతర చట్టాలను ప్రమాణికం చేసుకొని రూల్ ఆఫ్ ల ప్రకారం ఏపీఐవో పిఐఓ ఏవో పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు సహ చట్టబలోపితం కొరకు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయవలసిన ఆర్టిఐ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు ఇట్టి కమిటీలలో సామాజిక కార్యకర్తలకు చోటు కల్పించి చట్ట బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు సహ చట్టం రక్షణ కొరకు దరఖాస్తు దారుల ఆర్టీఐ కార్యకర్తల పరి రక్షణ కొరకు ప్రజల రాజ్యాంగ బద్దమైన హక్కుల కొరకు ప్రతి ఒక్క ఆర్టీఐ సామాజిక కార్యకర్తలు మేధావులు ఒకే వేదిక పైన వచ్చి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు

**రోడ్ సేఫ్టీ కోసం ఆర్టిఐ కార్యకర్త అజీమ్ పేరుతో దరఖాస్తుల ఆవిష్కరణ**

ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్టిఐ కార్యకర్త అజీమ్ పేరుతో జాగృతి యువ మంచ్ ఆధ్వర్యంలో రూపొందించిన సమాచార హక్కు చట్ట దరఖాస్తు పత్రాలను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా అధ్యక్షులు కబీర్ జిల్లా కార్యదర్శి వంగారి ప్రవీణ్ జిల్లా అడ్వైజర్ రామ్టెంకి కృష్ణ జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శి లింగన్న, డివిజన్ జాయిన్ సెక్రటరీ అఖిలేష్ మండల ఉపాధ్యక్షులు దామోదర్ ఆర్టిఐ కార్యకర్తలు శరత్ చంద్ర, ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ నివేదన

గత 127 వారాలుగా 'కాశీమజిలీ కథలు' అనుసృజనను ఆదరించిన పాఠకులకు ధన్యవాదాలు. 1930వ దశకంలో 12 భాగాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించిన కాశీమజిలీ కథల విశిష్టతను గురించి, ఈ అనుసృజనలో ఆ కథలను చెప్పేందుకు అనుసరించిన నిబంధనలను గురించి క్లుప్తంగా తెలియచేస్తూ.. ఈ శీర్షికను ఇంతటితో ముగిస్తున్నాం. తెలుగులో కాశీమజిలీ కథలకున్న ప్రాచుర్యం మరి దేనికీ లేదు. సంసార వ్యామోహాన్ని విడిచిపెట్టి సన్యాసం స్వీకరించిన మణిసిద్ధుడు అనే యతి.. కాశీయాత్ర చేయాలని నిశ్చయించుకుంటాడు. అయితే యాత్రలకు ఒంటరిగా వెళ్లరాదనే నియమాన్ని పురస్కరించుకుని, తనకు తోడుగా రమ్మని ఒక గోపాలకుణ్ని కోరుతాడు. కథలంటే మక్కువ కలిగిన ఆ గోపాలకుడు.. 'దారిలో కనిపించే విశేషాలన్నిటినీ నాకు విడమరిచి చెబితేనే మీతో వస్తా!' అని షరతు పెట్టాడు. మణిసిద్ధుని వద్ద ఒక అపురూపమైన మణి ఉంది. దాని సాయంతో దారిలో కనిపించిన ప్రతి విశేషాన్ని తెలుసుకుని, ఎప్పటికప్పుడు మణిసిద్ధుడు ఆ గోపాలకుడికి కథలు కథలుగా చెబుతాడు. అవే కాశీ మజిలీ కథలు. 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షిత కవి రచించిన కాశీమజిలీ కథలు తెలుగు పాఠకలోకాన్ని ఉర్రూతలూగించాయి. చిన్నా పెద్దా తేడాలేకుండా, పండిత పామరులనే భేదం లేకుండా.. ఒకప్పుడు తెలుగు వారందరూ కాశీమజిలీ కథలను ఆస్వాదించినవారే! పూర్తి జానపద శైలితో సాగినప్పటికీ, సామాన్యులకు అంతగా రుచించని వేదాంత, వ్యాకరణాది అంశాలను పరమార్థ బోధారూపంగా అందించిన అద్వితీయ రచన కాశీమజిలీ కథలు. మధిర సుబ్బన్న దీక్షితులు ఈ కథలను రచించేనాటికి తెలుగులో నవలలు లేవు. చిన్నవైనా, పెద్దవైనా కథలు మాత్రమే! కాశీమజిలీ కథల్లో 359 మజిలీలు ఉంటాయి. ఆ మజిలీలన్నిటిలో 'కథ' అనే పేరు కనిపిస్తుంది. లెక్కకు మిక్కిలిగా కథలుంటాయి. ఉదాహరణకు మొదటి సంపుటంలో వరప్రసాదుల కథ ఉంటుంది. ఇది అయిదుగురు స్నేహితుల కథ. ప్రధాన కథ ఇదే అయినప్పటికీ.. వేర్వేరు శీర్షికలకు కూడా కథ అనే పేరుతోనే పేర్కొన్నారు. ఈ అనుసృజనలో ప్రతిభాగానికీ వేర్వేరు శీర్షికలను ఉంచినప్పటికీ ప్రధాన కథ ప్రారంభాన్ని, ముగింపునీ తప్పనిసరిగా తెలియచేశాం. ఆవిధంగా చూస్తే ఇప్పటివరకు 28 కథలను మీరు చదివారు. ఇంకా మిగిలిన కథలేమయ్యాయి?! వాటిని ఎందుకు చెప్పలేదు!? అనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా స్మరించాల్సి ఉంది. కాశీమజిలీల్లో ప్రధాన కథ ఎప్పుడూ మణిసిద్ధుడనే యతి.. గోపాలకుడనే సహాయకుడికి బోధించినట్లుగా మొదలవుతుంది. కథలో చర్చించబోయే విషయాన్ని నాటకఫక్కీలో ముందుగా వారిద్దరి మాటల్లో చర్చించారు. అయితే ఈ అనుసృజనలో వారిద్దరి పాత్రలనూ పక్కన పెట్టినప్పటికీ అసలు స్మరించకుండా ఉండలేదు. ఇక, వరప్రసాదుల కథలోనే కృష్ణదేవరాయల వృత్తాంతం ఇమిడి ఉంటుంది. కృష్ణరాయని కథను కమనీయ కావ్యంగా తీర్చిదిద్దిన రచయిత, అందులోనే తిమ్మరుసు కథ, గజపతులతో సంబంధం వగైరా కథలను హేతుబద్ధంగానూ, చరిత్రకు అందే విధంగానూ రచించారు. అయినప్పటికీ ఈ అనుసృజనలో చారిత్రక పురుషులపై వచ్చిన కథలను తప్పించడం జరిగింది. కాశీమజిలీ కథలను మధిర సుబ్బన్న దీక్షితులు.. 1. జానపద ఇతివృత్తాలు, 2. చారిత్రక ఇతివృత్తాలు, 3. కావ్యకథలు, 4. పౌరాణిక కథలు అనే విభాగాల నుంచి స్వీకరించి రచించారు. ఇందులో ఇప్పటివరకు మనం జానపద ఇతివృత్తాలను మాత్రమే చదువుకున్నాం. కృష్ణరాయని కథతో పాటుగా.. జగన్నాథ పండితరాయలు, తెనాలి రామలింగడు వంటి చారిత్రక పురుషుల కథలను అప్పటి పండిత పామరులను రంజింపచేసే విధంగా సుబ్బన్న దీక్షితులు రచించారు. అవి ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేసేవారికి బాగుంటాయి. జనబాహుళ్యాన్ని కాస్త తికమక పెడతాయి. కనుకనే వాటిని విడిచిపెట్టడం జరిగింది. రెండో సంపుటంలో పూరీ జగన్నాథుని అవతార నేపథ్యానికి సంబంధించిన ఇంద్రద్యుమ్న మహారాజు వృత్తాంతాన్ని యధాతథంగా వర్ణించాం. 8వ సంపుటిలోని పౌరాణికమైన మదాలస కథను చెప్పాం. పురాణ పాత్రల నేపథ్యాలతో వచ్చిన మరికొన్ని కథలనూ చెప్పాం. విక్రమార్కుడు ఉట్టికోసిన కథ, భేతాళుని వశం చేసుకున్న కథ ఒక క్రమపద్ధతిలో లేవు. అవన్నీ ఇతరత్ర బహుళ ప్రాచుర్యంలో ఉన్నవే. కాశీమజిలీల్లోనివే అయిన విక్రమార్కుని మనుమని కథను చదువుకున్నాం. కానీ, అతను పాతాళానికి వెళ్లి విభీషణుడు మొదలైన రాక్షసులను కలుసుకోవడం వగైరా కథలను నేటితరం వారికి ఓ పట్టాన కొరుకుడు పడవు కనుక, విడిచిపెట్టాం. వీణావిద్వాంసుని కథ చాలా చిన్నదే కానీ, మజా కలిగించే కథ కాదు. నాలుగు కులాలకు చెందిన నలుగురు కన్యలు ఒకే వరుణ్ని వరించిన కథను కూడా ఈ శీర్షికలో చెప్పలేదు. 5వ సంపుటిలోని శంకరవిజయాన్ని ఈ అనుసృజనకారుడు గతంలో నవలగా రచించారు. కనుక ఇక్కడ మళ్లీ చెప్పలేదు. అలాగే అదే సంపుటిలోని కాదంబరి అనే కావ్యకథను కూడా విడిచిపెట్టాం. ఈ అనుసృజనలో మూలంలోని వర్ణనాసౌందర్యాన్ని చెడగొట్టలేదు. ఏ ముఖ్యవిషయాలు చెప్పడం ద్వారా పాఠకుల స్థాయి పెరిగేలా మూలకర్త వాటిని రచించారో.. వాటిని చెప్పకుండా వదిలి పెట్టలేదు. కాశీమజిలీ కథలకు రెండో మూడో సరళ అనువాదాలు వచ్చాయి. ఇందులోని అనేక కథలను విఠలాచార్య వంటివారు పలు సినిమాల్లో ఉపయోగించుకున్నారు. జగదేకవీరుని కథ, చిక్కడు దొరకడు.. వంటి హిట్ సినిమాలు కాశీమజిలీల్లోని ముఖ్యమైన థాట్‌ని ఉపయోగించుకుని చేసిన కథలే. కాశీమజిలీలను రూపొందించడంలో మధిర సుబ్బన్న దీక్షితకవి చూపించిన రచనా నైపుణ్యం అనితర సాధ్యం. అయినప్పటికీ ప్రతికథకూ ప్రాచీన సాహిత్యపు మూలాలు కూడా కొన్ని ఉన్నాయి. ప్రధానంగా కథాసరిత్సాగరం కనిపిస్తుంది. అలాగే సంస్కృత కావ్యాలలోని కథలను తనదైన భాషలోకి మలుచుకుని, గమ్మత్తయిన మలుపులతో మధిర సుబ్బన్న దీక్షితులు ఆరోజుల్లో ఆబాలగోపాలాన్ని అలరించారు. నేటికీ ఈ కథలు వీటికివే సాటి అని చెప్పుకోవాలి. ఈ అనుసృజనకు ఇది చివరి భాగం. కాశీమజిలీల్లోని తొలిభాగం మణిసిద్ధుడనే యతికి, గోపాలకుడికి మధ్య సంభాషణతో మొదలు అవుతుంది. 12వ సంపుటిలో కాశీమాహాత్మ్య గాథలుంటాయి. అవన్నీ మన పౌరాణికాలను పరమార్థ బోధారూపంగా చెప్పినవి. కాశీఖండం నుంచి స్వీకరించిన దివోదాసు కథ ప్రత్యేకంగా ఇందులో వర్ణించారు. ఈ కథ పద్మకల్పంలోని స్వాయంభువ మనువు కాలానికి చెందినది. అప్పట్లో అరవై ఏళ్లపాటు భూమిపై అనావృష్టి సంభవించింది. పాడిపంటలు నశించాయి. ప్రజలు విశూచి, మశూచి మొదలైన దారుణ రోగాలపాలయ్యారు. ప్రజలు కోటానుకోట్లుగా మరణిస్తుండగా, యమధర్మరాజు విసిగిపోసాగాడు. యజ్ఞయాగాదికాలు చెడ్డాయి. మానవులకు కలుగుతున్న అన్యాయానికి ఇంద్రాదులను నిలవేసి అడిగేవారే కరవయ్యారు. ఈ విశేషాలన్నీ నారదుడి వల్ల విన్న బ్రహ్మదేవుడు.. స్వాయంభువ మనువు వంశంలో పుట్టిన రిపుంజయుణ్ని ధరణీచక్రాన్ని పాలించవలసిందిగా నియమించాడు. రిపుంజయుని పేరును దివోదాసుగా మార్చాడు. అయితే దివోదాసు ఒక షరతు పెట్టాడు. "దేవతలకు స్వర్గం, నాగులకు పాతాళం ఉండగా.. వారు ఈ భూమిమీద ఎందుకు సంచరించాలి? వాళ్లు భూమి వదిలిపోవాలి. నేను కాశీని రాజధానిగా పాలిస్తాను.. కనుక శివుడు కూడా అక్కడినుంచి వెళ్లిపోవాలి" అన్నాడు. బ్రహ్మదేవుడు అతని కోరికను శివునికి విన్నవించగా.. "బ్రహ్మా! నీవు చేసిన నిర్ణయానికి కట్టుబడి.. నేను మందర పర్వతానికి వెళ్లిపోతాను. నేను తిరిగి వచ్చేదాకా ఈ ధరణీచక్రాన్ని దివోదాసుడే ఏలనీ" అన్నాడు. దివోదాసు అధికారం చేపట్టగానే నేలపై పాతాళవాసులను తరిమికొట్టాడు. తన బలంతో వర్షదేవతలను శాసించి వర్షాలు కురిపించాడు. దాంతో భూమి సస్యశ్యామలమైంది. నేలపై ధర్మం నాలుగు పాదాలతో నడవ సాగింది. కొంతకాలం జరిగిన పిమ్మట దివోదాసు రాజ్యంలో పుట్టలోని పామువల్ల పుత్రుణ్ని పోగొట్టుకున్న ఆటవికులు న్యాయంకోసం అతని వద్దకు వచ్చారు. వారికి ఆ పుత్రుణ్ణి తిరిగి ఇచ్చే నిమిత్తం.. దివోదాసు కథంతా చిత్రవిచిత్రాలతో సుబ్బన్న దీక్షితులు అద్భుతంగా వర్ణించారు. ఈ కథలో భాగంగా రసాతలం నుంచి నాగులు, యక్షులు మొదలైనవారంతా భూమిపై నివసించడానికి తగిన అనుమతిని దివోదాసు మంజూరు చేశాడు. కానీ, దేవతలను మాత్రం రానివ్వలేదు. కాశీని విడిచి ఉండటం ఇష్టంలేని దేవతలు బృహస్పతిని మొరపెట్టుకున్నారు. ఆయన సూచన మేరకు భూలోకంలో అగ్నిదేవుడు తన తత్వాన్ని ఉపసంహరించాడు. దాంతో వాయువు స్తంభించాడు. వరుణుడు వర్షించడం మానేశాడు. దేవతల కపటం గ్రహించిన దివోదాసు, తన యోగవిద్యాబలంతో తానే సర్వదేవతామయునిగా మారిపోయాడు. రాజ్యాన్ని ఎప్పటిలా పాలించసాగాడు. కాశీనగరం శివుని నివాసభూమి. ఆయన కాశీవియోగాన్ని సహించలేక ముందుగా అరవైనాలుగు మంది యోగినీస్త్రీలను కాశీకి పంపాడు. వారు కాశీలో స్థిరపడిపోయారు. ఆలస్యం భరించలేక, శివుడు తరువాత సూర్యుడిని పిలిచాడు. "దివోదాసును ఏదోవిధంగా ధర్మవిముఖుడిని చేయి" అని కోరాడు. కానీ ఆ పని సూర్యుడివల్ల కూడా కాలేదు. అటుపై ఈశ్వరుని ఆజ్ఞపై బ్రహ్మ బ్రాహ్మణ వేషంలో కాశీకి వెళ్లి.. దశాశ్వమేధ యాగాలతో ఈశ్వరుడిని ప్రతిష్ఠించి.. గంగానదికి పడమటి తీరంలో ఉండసాగాడు. కానీ, కాశీని విడిచిపెట్టి వెనక్కు రాలేకపోయాడు. ఆ తరువాత ప్రమథులు కూడా వెళ్లి.. ఆ క్షేత్రంలోని అద్భుతానందాన్ని అనుభవిస్తూ అక్కడే ఉండిపోయారు. అప్పుడు డుంఠి భట్టారకుడై గణపతి వెళ్లాడు. అతడు కాశీవాసులకు అనేక దుశ్శకునాలు కల్పిస్తూ, వాటికి శాంతులు కూడా తెలియచేయసాగాడు. ఒకనాడు డుంఠి భట్టారకుని దర్శనానికి దివోదాసు వెళ్లాడు. "కాశీ ప్రజలకు ఉత్పాతాలు రావడానికి కారణం ఏమిటి?" అని ప్రశ్నించాడు. అప్పుడు భట్టారకుడు.. "ఇటుపైన ఇంకా ఉత్పాతాలు రావడానికి అవకాశముంది. వాటిని నేను ఉపశమింప చేయగలను. కానీ, నువ్వు ఇక్కడ ఉండటం మంచిదికాదు. నేటికి పద్దెనిమిదో రోజున నీకోసం ఒక బ్రాహ్మణుడు వస్తాడు. అతడు చెప్పినట్లుగా చేయి" అని సూచించాడు. ఆయన చెప్పినట్లుగానే ఆ పద్దెనిమిది రోజులలో చాలా వింతలు జరిగాయి. విష్ణువే లక్ష్మీ గరుడ సమేతంగా దిగివచ్చాడు. వాళ్ల బోధలతో అధర్మం పెచ్చుపెరిగి పోయింది. పద్దెనిమిదో రోజున మధుసూదనుడు బ్రాహ్మణ వేషంలో దివోదాసుని కలుసుకున్నాడు. అప్పుడు విఘ్నేశ్వరుడు రాజు హృదయాన్ని ఆవేశించి ఉన్నాడు. "ఇన్నాళ్లూ నా రాజ్యంలో అకాల మరణాలు, వ్యాధులు, దారిద్ర్యం, ముసలితనం లేవు. ఎందుకో అవన్నీ ఇప్పుడు కలుగుతున్నాయి. నేను దేవతలను తృణీకరించిన అపరాధం తప్ప మరే దోషమూ ఎరుగను. ఇదంతా దేవతలు కల్పించిన నాటకంలా కనిపిస్తున్నది. ఏదేమైనా నేను చాలాకాలం రాజ్యం చేశాను. నా ఇంద్రియాలు విశ్రాంతి కోరుతున్నాయి. నేను మోక్షం కోరుకుంటున్నాను. ఏం చేయాలో సెలవియ్యండి" అని కోరాడు దివోదాసుడు. ఆపైన మధుసూదనుడు చెప్పినట్లుగా, కాశీలో లింగప్రతిష్ఠ చేశాడు. తన కొడుక్కి పట్టాభిషేకం చేసి, దైవభక్తిని ఉపదేశించాడు. తాను తపోవనానికి వెళ్లిపోయాడు. దివోదాసు వారణాసి వదిలేసి వెళ్లాడన్న వార్త విష్ణువు ద్వారా తెలుసుకున్న ఈశ్వరుడు తిరిగి వచ్చాడు. ఆయనతోపాటు సర్వదేవతలూ కాశీ చేరుకున్నారు. ఆనాటినుంచి ఈ భూమండలాన్ని దేవతలే పాలిస్తారని విశ్వేశ్వరుడు ప్రకటించాడు. దివోదాసు కథ తరువాత, కాశీమజిలీ కథల్లోని 12వ సంపుటిలో.. పుండరీకుని కథను వర్ణించారు. ఈ కథ మనందరం ఎరిగిన పాండురంగ మహత్యాన్ని చాటే పుండరీకుని కథ కాదు. వైకుంఠ సభలో ఈశ్వరుడి చేత శపించబడిన ఇంద్ర, చంద్రులు.. పుండరీక, కుమారకేసరులుగా జన్మించారు. పార్వతీదేవి శాపం వల్ల అహల్య, తార పాతాళంలో ఉదయసుందరి, తారావళులుగా పుట్టి, భూలోకంలో అనేక కష్టాలు పడ్డారు. పుండరీక, కుమారకేసరులను పెళ్లాడారు. వాళ్లే తరువాతి జన్మలో గంధర్వలోకంలో హంసుడికి మహాశ్వేతగా, చిత్రరథుడికి



కాదంబరిగా.. ఈశ్వరుడి వరం వల్ల జన్మించారు. ఇంద్రచంద్రుల మరో రూపాలైన చంద్రాపీడ, పుండరీకులని వివాహమాడి సంతానం పొందగానే వారి శాపం తొలగిపోయింది. చంద్రుడి భార్య అయిన రోహిణి కూడా అతణ్ని మూడు జన్మలలోనూ అనుసరించింది. కాశీమజిలీల్లో అటుపైన వైశ్వానర, నిర్కృతి, వరుణుడు మొదలైన దిక్పతుల పూర్వగాథలు ఉంటాయి. చివరిగా మణిసిద్ధుడు, గోపాలుడు కాశీపుర ప్రవేశం చేసి, అక్కడే స్థిరపడడంతో పన్నెండో భాగం పరిసమాప్తమైంది.

## ఆడవాళ్ళతో గొడవలకు దిగుతున్న హాస్టల్ విద్యార్థులు

నివాస గృహాల పక్కనే మలమూత్రాల విసర్జన

అర్ధరాత్రి బర్డే లు , పార్టీలు అంటూ మద్యం మత్తులో వెర్రి కేకలు

గుప్పమంటున్న గంజాయి విద్యార్థుల భవిష్యత్తు శూన్యంగా మారవుతుందా?

ఎన్నిసార్లు విన్నవించుకున్న తీరుమారని హాస్టల్ నిర్వాహకుల వైనయిచోద్యం చూస్తున్న పోలీసులు



**(హనుమకొండ (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 12:** హనుమకొండ కాకతీయ ఇంజనీరింగ్ కాలేజ్ పరిసర ప్రాంతాల్లో గల కొన్ని ప్రైవేట్ బాయ్స్ హాస్టల్ లో తీరు చాలా అధ్వానంగా ఉంది. అర్ధరాత్రి బర్తడే పార్టీలు అంటూ, అమ్మాయి అబ్బాయికి ప్రపోజ్ చేసింది అంటూ వింత వింత పోకడలకు పోతూ విపరీతమైన మద్యం సేవిస్తూ, గంజాయి మత్తులో, పెద్ద పెద్ద సౌండ్ బాక్సులను రోడ్ల పైన పెడుతూ విచ్చలవిడిగా మద్యం మత్తులో ఈలలు వేస్తూ,నృత్యం చేస్తూ, తాగిన మద్యం సీసాలను రోడ్లమీదనే పగలగొడుతూ నానా బీభత్సం చేస్తున్నారు. అదికాక మద్యం మత్తులో భద్రకాళి డెవలప్మెంట్ సొసైటీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారి ఇంటి గోడలపై మూత్ర విసర్జన చేస్తుంటే ఇది ఏమని ప్రశ్నించగా అవసరమైతే మీ ఇంట్లో వచ్చి పోస్తాను అంటూ తిక్క తిక్క సమాధానాలు చెబుతూ గృహిణులు ఆడవారిని చూడకుండా నానా బూతులు తిడుతూ వారిపై దాడికి దిగుతున్నారు. ఈ విషయంపై హాస్టల్ యాజమాన్యం దృష్టికి ఎన్ని సార్లు తీసుకువచ్చిన ఫలితం లేకుండా పోయింది. ఇదే విషయం ఇంటి యజమానులకు చెప్పినా కూడా మీకు ఇబ్బంది ఉంటే మీరే ఇల్లు వదిలిపెట్టి వెళ్ళండి అంటూ సమాధాన్ని దాటివేస్తున్నాడు అని బాధితులు వాపోతున్నారు. అనేక మార్లు ఈ విషయంపై కాలనీవాసులు అందరూ కలిసి కాకతీయ యూనివర్సిటీ పోలీసులకు విన్నవించినప్పటికీ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేస్తారా అంటూ ఇంకా రెచ్చిపోయిన బాయ్స్ హాస్టల్ విద్యార్థులు ఏకంగా మూ కుమ్మడిగా ఎవరైతే ఫిర్యాదు చేస్తున్నారో వారి ఇంటి గోడలపై మలమూత్రాలు విసర్జన చేస్తున్నారు అదికాక మద్యం సీసాలను పగలగొడుతూ నానా బీభత్సం సృష్టిస్తున్నారు. ఇకనైనా వీరి ఆగడాల నుండి కాలనీవాసులను, గృహిణులను, చిన్నారులను రక్షించాలంటే బాయ్స్ హాస్టల్ లో ఇక్కడ నుండి తీసివేయాలని పత్రికాముఖంగా వేడుకుంటున్నారు. అదేవిధంగా మద్యం మత్తులో వారి జీవితం కూడా నాశనం చేసుకోకుండా పోలీసులు వారికి , వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని పత్రికాముఖంగా వేడుకుంటున్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**(వరంగల్ (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 12:** పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం వరంగల్ నగరంలోని చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు కలెక్టర్ పల్స్ పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాలు , పట్టణాలలో ప్రత్యేక పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.



**అన్నపురెడ్డిపల్లి (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 12:** పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ఫౌండేషన్ ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని తెలియ పరిచారు. ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరంలో వివిధ పట్టణ ప్రాంతాల నుంచి 8 రకాల వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 310 మంది రోగులకు గుండె, మూత్ర కోశ,నరాల,దంత, ఎముకల,గైనకాలజి సంబంధిత రోగులకు జనరల్ సర్జన్,జనరల్ ఫిజీషియన్ వైద్యులు వైద్య సేవలు అందించి సలహాలు ఇచ్చారు. రక్త పరీక్షలు,బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించి లక్ష రూపాయల విలువగల మందులను పంపిణీ చేసినట్లు తొలి అడుగు ఫౌండేషన్ ఇంపాక్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్థులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చైతన్య సమితి జెండా ఆవిష్కరణ



**వరంగల్ (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 12:** సమాచార హక్కు చట్టం (2005) అమలులోకి వచ్చి 19 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,సమాచార హక్కు చైతన్య సమితి ఆధ్వర్యంలో వరంగల్‌లోని ఎస్ఆర్ఆర్ తోటలో జెండా ఆవిష్కరణ మరియు పండ్లు పంచే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చైతన్య సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సాదుల పూర్ణ చందర్ , రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ,నియోజకవర్గ, మండల,డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.సమాచార హక్కు వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అని నిర్వాహకులు తెలిపారు

## సౌదీ నుంచి హైదరాబాద్ కు కోమా పెషేంట్

? మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ



**సిద్దిపేట జిల్లా (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 12:** ? 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' సమన్వయం గత ఎనభై రోజులుగా, సౌదీ అరేబియా రాజధాని రియాద్ లో చికిత్స పొందుతున్న కోమా పెషేంట్ లోకిని క్రిష్ణమూర్తిని హైదరాబాద్ కు తరలించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. వైద్య సిబ్బంది పర్యవేక్షణలో సౌదీ ఎయిర్ లైన్స్ విమానంలో స్ట్రెచర్ పై మెడికల్ ఎవాక్యుయేషన్ చేస్తున్న పెషేంట్ తో అతని భార్య తెనుగు అశ్విని ప్రయాణిస్తున్నారు. సోమవారం ఉదయం హైదరాబాద్ కు చేరిన పెషేంట్ ను దక్కన్ హాస్పిటల్ లో చేరుస్తారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఎల్కతుర్తి కి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ లోకిని క్రిష్ణమూర్తి (35) సౌదీలో జూలై 23న అపస్మారక స్థితికి చేరారు. అధిక బీపీ తో, మెదడులోని రక్తనాళాలు చిట్లి కోమాలోకి జారిపోయిన అతనికి, రియాద్ లోని ఎస్ఎంసీ ఆసుపత్రిలో కోమా స్థితిలో వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రభుత్వం సౌదీలోని ఇండియన్ ఎంబసీతో సంప్రదించి పెషేంట్ ను వాపస్ తెప్పించడానికి కృషి చేశారు. సౌదీ లోని గ్లోబల్ తెలంగాణ ఫోరం అధ్యక్షులు మహ్మద్ జబ్బార్ సమన్వయం చేశారు. సహాయం కోసం పెషేంట్ తండ్రి సూరయ్య గతనెల 9న 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి మార్గదర్శనం చేశారు.

## స్విస్ పార్లమెంటేరియన్లతో హైటీ మీటింగ్‌లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**వరంగల్ ఉమ్మడి జిల్లా న్యూస్ ప్రతినిధి (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 12:** న్యూ ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ హోటల్‌లో స్విట్జర్లాండ్ పార్లమెంటేరియన్ల ప్రతినిధి బృందం తో నిర్వహించిన హై టీ మీటింగ్‌లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. భారత్–టిబెట్ సమన్వయ కార్యాలయం ఆధ్వర్యంలో, జెనీవా (స్విట్జర్లాండ్)లోని టిబెట్ బ్యూరో తరపున ఈ సమావేశం నిర్వహించబడింది. భారతదేశం, స్విట్జర్లాండ్ మధ్య ద్వైపాక్షిక పార్లమెంటరీ సంబంధాలను బలోపేతం చేయడం, ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించడం, పరస్పర అవగాహన మరియు సహకార మార్గాలను పరిశీలించడం లక్ష్యంగా ఈ హైటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ఇరుదేశాల మధ్య ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, శాంతి, అభివృద్ధికి సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. భారతదేశం మరియు స్విట్జర్లాండ్ పార్లమెంటేరియన్లు పరస్పరం అనుభవాలను పంచుకోవడం ద్వారా సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింత బలమైన బంధం ఏర్పడుతుందని అన్నారు.అనంతరం స్విస్ ఎంబసీ, న్యూ ఢిల్లీలో స్విస్ ఆర్ట్ నైట్ కార్యక్రమంలో కూడా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాల పార్లమెంటు సభ్యులు, రాయబారులు, సాంస్కృతిక ప్రతినిధులు హాజరయ్యారు.

# తెలంగాణ తల్లిపై కుట్రల రాజకీయమా?

కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుబట్టి మరీ 'తెలంగాణ తల్లి' కొత్త విగ్రహాన్ని ప్రతిష్ఠించింది. సోమవారం సాయంత్రం సచివాలయంలో వేలాదిమంది మహిళల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయ ప్రధాన ద్వారం ఎదురుగా ప్రభుత్వం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. అయితే, కాంగ్రెస్ పార్టీ రూపొందించిన కొత్త విగ్రహం తెలంగాణ తల్లి కాదని, కాంగ్రెస్ తల్లి అని బీఆర్ఎస్ తీవ్రంగా విమర్శించింది. అంతేకాదు, కావాలంటే ఆ విగ్రహాన్ని గాంధీభవన్‌లో ప్రతిష్ఠించుకోవాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వానికి సూచించారు. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఇప్పటివరకున్న విగ్రహం తెలంగాణ తల్లి వలె లేదని, దేవత లాగా ఉన్నదనే బలహీన వాదన వినిపించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ స్పృహను మరిపించడానికి పరాయి పాలకులు అన్నిరకాలుగా ప్రయత్నించారు. దానికి విరుగుడుగా తెలంగాణ తల్లి ఆవిర్భవించింది. మేధావులు, కవులు, కళాకారులు యోచించి, చర్చించి తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక, సామాజిక నేపథ్యంలోంచి ఉద్యమ అవసరంగా 2007లో తెలంగాణ తల్లి రూపాన్ని తీర్చిదిద్దుకున్నాం. ఆ రూపాన్ని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం అనవసరం. తెలంగాణ తల్లి కొత్త విగ్రహం పలు వివాదాలు, ఆరోపణలకు గురై రాజకీయ ఉపకరణంగా మారిం ది. తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడంపై బీఆర్ఎస్ మొదటి నుంచీ విమర్శిస్తూనే వస్తున్నది. మతపరమైన భావనలు పుష్కలం గా ఉండే ఎంఐఎం దేవతలను, అమ్మలను విగ్రహాలుగా పెట్టడాన్ని ఎలాగూ ఆమోదించదు. ఇక బీజేపీ నేతలు తమాషా చూసే ధోరణిని అవలంబిస్తున్నట్టుగానే కనిపిస్తున్నది. సగటు తెలంగాణ అమ్మ, సాధారణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించగా, అందుకు పోటీగా మేడ్చల్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు మునపటి తెలంగాణ తల్లి విగ్రహాన్నే మళ్లీ తాజాగా ఆవిష్కరించారు. ఉద్యమ సమయంలో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహంలో రాచరికపు ఆనవాళ్లున్నాయని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆరోపించింది. గతేడాది డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ వెంటనే తెలంగాణ తల్లి విగ్రహ రూపు మార్చడంపై దృష్టిపెట్టింది. విగ్రహం ఎలా ఉండాలనే దానిపై అందుబాటులో ఉన్న తమ పార్టీ అనుకూలురతో సమాలోచనలు జరిపి కొత్త విగ్రహాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో 'దేవత వరాలు ఇస్తుంది, అమ్మ ఆకలి తీరుస్తుంది. ఈ తల్లి మన అమ్మకు ప్రతిరూపం' అని కొత్త విగ్రహంపై వస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. 'ఈమె అమ్మ, ఆమె దేవత. దేవత కన్నా అమ్మే గొప్ప' అనే అర్థం వచ్చేటట్టు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు. కానీ, ఇది రాజకీయ ఉద్దేశంతో చేసిన ప్రతిచర్య తప్ప ఇందులో ఔచిత్యం అంతగా లేదు. పరిపాలనలో తమ ముద్ర ఉండాలని పాలకులు అనుకోవడం సహజమే. కానీ, ఉన్నవాటిని తుడిచి తమ ముద్ర వేసుకోవడం వర్తమాన ప్రజాస్వామికపు రోజుల్లో సబబు కాదు. చివరికి ఇది కాంగ్రెస్, బీఆర్ఎస్ గొడవగా, ఇంకా పిండితార్థం తీస్తే కులాల గొడవగా మార్చారు. 'తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం మూర?త్వం. సీఎం తల తిక్క ఆలోచనలతో తెలంగాణ అస్తిత్వాన్ని గాయపరుస్తున్నారు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ఆకాంక్షల గురించి తెలియని రేవంత్‌రెడ్డి.. రాజకీయ స్వార్థంతో, నా మీద కక్షతో పిచ్చి పనులకు పూనుకొంటున్నారు' అని కేసీఆర్ అన్నారు. నిజానికి,



తెలంగాణ తల్లి భావన కేసీఆర్ ఒక్కరిది కాదు, యావత్ తెలంగాణ సమాజానిది. ఈ మాటను కేసీఆర్ కూడా స్పష్టం చేశారు. అయితే, ఆ భావనకు రూపం ఇచ్చే పనికి మాత్రమే కేసీఆర్ పూనుకున్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు కొందరు తెలంగాణ ఆలోచనాపరుల సూచన ప్రకారం%' % ప్రొఫెసర్ తోమార్పు గంగాధర్ తెలంగాణ తల్లి విగ్రహానికి తుది రూపునిచ్చారు. కేసీఆర్ పెట్టిండని విగ్రహరూపు మార్చాలనుకోవడం సబబు కాదు. తెలంగాణను ఆంధ్రాలో కలుపుకోవాలనే కుట్రలో భాగంగా ఆంధ్రా మాతను పక్కనబెట్టి తెలుగుతల్లిని నాడు పరాయి పాలకులు తెరమీదికి తెచ్చారు. అయితే, 70 ఏండ్ల కిందటనే దాశరథి, రావెళ్ల వెంకట్రామారావు వంటి కవులు, తెలంగాణ తల్లి భావనను చిక్కబరిచారు, ప్రచారంలోకి తీసుకువచ్చారు. భాషాప్రయుక్త రాష్ట్రాల పేరిట తెలంగాణ, ఆంధ్రా విలీనానికి ముందే 'నా తెలంగాణ తల్లి కంజాతవల్లి' అని దాశరథి అనగా.. 'నా తల్లి తెలంగాణరా.. వెల లేని నందనోద్యానమ్మురా' అని రావెళ్ల వెంకట్రామారావు అన్నారు. కాకతీయుల కాలం నాటి మూలాలతో సాంస్కృతిక అస్తిత్వ భావనలు ప్రతి తెలంగాణ పౌరుడిలో నిక్షిప్తమై ఉంటాయి. వారందరి ఆకాంక్షల ఫలితమే తెలంగాణ తల్లి. ప్రజల్లో తెలంగాణ స్పృహను పెంచి వారిలో ఐక్యతను పెంచడానికి తెలంగాణ తల్లి భావన అవసరమైంది. ఉద్యమ కాలంలో తెలంగాణ అస్తిత్వానికి ఒక ప్రతీక అవసరమై, దానికొక పవిత్రతను ఆపాదించడానికి ఒక రూపం కావాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోంచే తెలంగాణ తల్లి రూపుదిద్దుకున్నది.

అయితే, ప్రస్తుత పాలకులు అల్పమైన తాత్కాలిక ప్రయోజనాల కోసం ఈ విషయాన్ని రాజకీయం చేస్తున్నారు. 'మా తెలుగు తల్లికి మల్లెపూ దండ' అని తెలంగాణ పిన్న పెద్దలతో పరాయి పాలకులు పాడించారు. కానీ, వట్టికోట ఆళ్వారుస్వామి, కాళోజీ నారాయణరావు, పల్లా దుర్గయ్య, సురవరం ప్రతాపరెడ్డి లాంటి వారు ఆంధ్రా వేరు, తెలంగాణ వేరు అనే స్పృహతో పని చేశారు. ఆ స్పృహ చిక్కబడి తెలంగాణ ఉద్యమమైంది. ఉమ్మడి రాష్ట్రంలో రెడ్ల ప్రాబల్యం ఉన్న కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వారు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మనస్ఫూర్తిగా పాల్గొనలేదు. కవులు, రచయితలు, కళాకారులు, జర్నలిస్టులు, ఉపాధ్యాయ, ఉద్యోగులు తెలంగాణ ఉద్యమానికి బాసటగా నిలిచారు. భాష, యాసలు, సంస్కృతి, చరిత్ర, అస్తిత్వాల పట్ల తమ కవిత్వం, రచనలు ఆటపాటల ద్వారా ప్రజల్లో ఉద్యమం పట్ల అవగాహన పెంచారు. భావజాలాన్ని వ్యాప్తిజేశారు. ఆ క్రమంలో తెలంగాణ తల్లి రూపుదిద్దుకున్నది. మలిదశ ఉద్యమ సమయంలో తెలంగాణ అస్తిత్వ చేతన బలంగా ముందుకువచ్చింది. తెలంగాణ ప్రజల్లో అస్తిత్వ భావనకు ఊపిరిపోసింది. అప్పుడే తెలుగు తల్లిని 'ఎవడి తల్లి దిక్కుమాలిన తల్లి' అని ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఈసడించుకున్నారు. 'మా తల్లి మాకు ఉంటుం ది. మా తల్లి తెలంగాణ తల్లి' అని అన్నారు. గిరిజనుల్లో పోలానికి, పశు వుల పాకకు, పురిటిగడ్డకు కూడా దేవత ఉంటుంది. తెలంగాణ గ్రామాల్లో ఇంటికో మైసమ్మ, ఊరికో ఊరడమ్మ, చెరువుకో కట్ట మైసమ్మ, కోటకో కోట మైసమ్మ ఉంటుంది. అన్ని శుభకార్యాల్లో నేటికీ తొలి పూజలు వీరికే అందుతాయి. అటువంటిది నాలుగు కోట్ల మందికి, రెండు కోట్ల చదరపు కిలోమీటర్ల ప్రాంతానికి తల్లి ఎందుకు ఉండొద్దనే ఉద్దేశం నుంచే తెలంగాణ తల్లి ఆలోచన పుట్టిం ది. ఎల్లమ్మకు ప్రతీకగా గవ్వలు చలామణిలో ఉన్నాయి. సమ్మక్క-సారలమ్మలకు ప్రతీకగా కుంకుమ భరిణని భావిస్తున్నాం. శంఖుచక్రాలను విష్ణుమూర్తిగా కొలుస్తాం. అలాగే తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక తెలంగాణ తల్లి. 'ఒక ప్రాంత ప్రజల అస్తిత్వానికి చిహ్నంగా ఉండాల్సిన తల్లి రూపం దివ్యంగా, భవ్యంగా, భగవత్ స్వరూపంగా ఉండాలె. ప్రజలు చూడగానే చేతులెత్తి నమస్కరించుకునేలా ఉండాలె' అని బీఆర్ఎస్ నేతలు మొదటి నుంచీ చెప్తున్నారు. కొత్త విగ్రహావిష్కరణ గొప్ప నిర్ణయమని ప్రభుత్వం అంటున్నది. నాలుగు కోట్ల ప్రజల ఆలోచన కొత్త తల్లి అని సీఎం చెప్తున్నారు. అంతేకాదు, దయచేసి రాజకీయాలకతీతంగా తెలంగాణ తల్లి రూపాన్ని ఆమోదిద్దామని అన్నారు. కానీ, పాత ప్రభుత్వం తీసుకున్న అన్ని నిర్ణయాలను తిరగదోడుదామనేది మంచి సంప్రదాయమైతే కాదు. ఇది అలవాటుగా మారితే ప్రభుత్వం మారినప్పుడల్లా ఈ మార్పులు ప్రధాన వ్యాపకాలు అయిపోతాయి. పాత వారి ఆనవాళ్లు లేకుండా చేస్తామనే తలంపు మంచిది కాదు. సరికొత్త ఆలోచనలు, ప్రజారంజక పాలనా పద్ధతులతో చరితార్థులు కావాలె కానీ, ఇలా చేయడం రాజకీయం తప్ప మరేమీ కాదు.

# సిరియాలో పెనుమార్పులు



సిరియాలో ఐదు దశాబ్దాల అసద్ వంశీయుల నిరంకుశ పాలనకు తెరపడింది. తిరుగుబాటు దళాలు రాజధాని డమాస్కస్‌ను చుట్టుముట్టిన వేళ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మాస్కోకు పారిపోయి తలదాచుకున్నాడు. తిరుగుబాటు దళాలు గాల్లోకి కాల్పులు జరుపుతూ సంబురాలు జరుపుకొంటున్నాయి. ఒకప్పటి అల్ కాయిదా నేత అహ్మద్ అల్ శరా తన గతాన్ని, పాత మారు పేరును వదిలించుకొని సిరియా పగ్గాలు చేపట్టారు. ఈ పరిణామాలు అంతర్యుద్ధంతో పదిహేనేండ్ల కాలంపాటు కకావికలమైపోయిన సిరియాకు శాంతిని ప్రసాదించగలవా? లేక పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుందా అనేదే అసలు ప్రశ్న. అసద్ ప్రభుత్వ పతనం తర్వాత జరుగుతున్న కొన్ని పరిణామాలు కలిగిస్తున్న ఆందోళనే ఇందుకు కారణం. సందట్లో సడేమియా అన్నట్టుగా ఇజ్రాయెల్ ప్రస్తుత అస్థిర పరిస్థితులను అలుసుగా తీసుకొని దాడులకు తెగబడుతున్నది. సరిహద్దు భూభాగాలను రాత్రికి రాత్రే ఆక్రమించుకుంది. అంతేకాకుండా రసాయనిక ఆయుధ కేంద్రాలు, క్షిపణి స్థావరాలుగా భావిస్తున్న ప్రదేశాలపై బాంబు దాడులకు పాల్పడుతున్నది. అగ్రరాజ్యం అమెరికా 'నేనేం తక్కువ తిన్నానా' అన్నట్టుగా ఇస్లామిక్ స్టేట్ శక్తులను దెబ్బతీసే సాకుతో 75 ప్రదేశాలపై బాంబులు వేసింది. ఈ దాడులు ఏ మాత్రం వాంఛనీయమైనవి కావు. ఈ దుందుడుకు చర్యల పర్యవసానాలు ఎలా ఉంటాయో ఊహించడం పెద్ద కష్టమేమీ కాదు. అంతర్జాతీయ శక్తుల ప్రచ్ఛన్న యుద్ధానికి సిరియా వేదికగా మారిన సంగతి తెలిసిందే. ప్రధానంగా అమెరికా, రష్యా, సౌదీ అరేబియా, ఇరాన్ తమ తమ ప్రాబల్యం కోసం సిరియాలో రకరకాల శక్తులను వెనకేసుకు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంలో తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న రష్యా మద్దతు తగ్గించడం వల్లనే అసద్ ప్రభుత్వం పతనమైందనే వాదనలు వినిపిస్తున్నాయి. షియా–సున్నీ విభేదాలు, రష్యా–అమెరికా తగాదాలకు నెలవుగా మారిన సిరియా బలమైన కేంద్రం అనేది లేకపోవడం కారణంగా ఇప్పుడు జిహాదీ శక్తుల చేతుల్లోకి వెళ్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కారణంగా శాంతి ఎండమావిగా మారి, అంతర్జాతీయ ఉగ్రవాదం పెచ్చరిల్లేందుకు ఆస్కారం ఉన్నది. ఇది సిరియాకే కాకుండా యావత్తు ప్రపంచానికి సమస్యగా పరిణమించవచ్చు. ఇందుకు మనకు అఫ్గానిస్థాన్, ఇరాక్ ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. అసద్ ప్రభుత్వం కూలిపోవడాన్ని సిరియాలో శాశ్వత శాంతిస్థాపనకు ఒక సువర్ణావకాశంగా ప్రపంచ దేశాలు భావించాలి. 2017లో రష్యా, ఇరాన్, టర్కీ ఆధ్వర్యంలో చేపట్టిన అస్తానా శాంతి చర్చల క్రమాన్ని కొనసాగించాలి. ఉద్రిక్తతలు తగ్గించి, మానవతా సహాయం చేరవేతకు ఎదురవుతున్న అడ్డంకులను తొలగించడం, రాజకీయ చర్చలకు వీలు కల్పించడం అనే త్రిముఖ వ్యూహంతో ఆ చర్చలు మొదలయ్యాయి. 22 విడతల చర్చలు జరిగినా నిర్వాహకులు ప్రత్యర్థి వర్గాలను చెరోవైపున సమర్థిస్తుండటంతో పెద్దగా పురోగతి సాధ్యపడలేదు. అయితే, పరిస్థితి పూర్తిగా నిరాశాజనకంగా ఏమీ లేదు. సంక్షోభం ముదురుతున్న దశలో మొన్నటి శనివారం మూడు నిర్వాహక దేశాలు ఖతార్ రాజధాని దోహాలో సమావేశమై సిరియాలో కాల్పుల విరమణ, రాజకీయ సంప్రదింపులు, స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం ఐక్య రాజ్య సమితి భద్రతామండలి చేసిన 2,254 తీర్మానాన్ని అమలుచేయడంపై ఏకాభిప్రాయానికి రావడం ముదావహం. ఇందుకు సంబంధించిన ఉమ్మడి ప్రకటనపై పైన తెలిపిన మూడు దేశాలతో పాటుగా ఈజిప్ట్, సౌదీ అరేబియా, ఇరాక్, జోర్డాన్, ఖతార్ సంతకాలు చేశాయి. ఇదే అదనుగా ఐరాస చొరవ తీసుకొని సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు దిశగా కృషిచేయాలి. అంతిమంగా స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు వీలైన పరిస్థితులు కల్పించాలి. ప్రపంచ శాంతికి ప్రజాస్వామిక సిరియా హామీగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

## నర్సంపేటలో నేడు బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధం

బీసీ రిజర్వేషన్ల పోరాట కమిటీ



**వరంగల్ అర్బన్ ప్రతినిధి (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 12:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ధఫోడిల్స్ హైస్కూల్ కమిటీ హాలులో బీసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లకు హైకోర్టు తీర్పు ఇచ్చిన స్టే కు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు మేరకు జాతీయ రహదారుల దిగ్బంధం సోమవారం నర్సంపేటలోని వరంగల్ రోడ్ లో గల అమరవీరుల జంక్షన్ జాతీయ రహదారి దిగ్బంధాన్ని నర్సంపేట పట్టణంతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కుల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు డ్యాగల శ్రీనివాస్, మహాదేవుని జగదీష్, కొల్లూరి లక్ష్మీనారాయణ,గుంటి సంజీవ, చింతల నరేందర్, ఎలకంటి విజయ్ కుమార్,రామగిరి రవి, గట్ల నాగేశ్వరరావు ఓర్సు సాంబయ్య, చిలువేరు కొమ్మాలు, కందికొండ కుమారస్వామి, కోల వెంకటేశ్వర్లు, మద్దెల శ్రీనివాస్, దూదిమట్ల మల్లికార్జున్, వేల్పుల కన్నయ్య, లక్కర్తి రమేష్, గాండ్ల శ్రీనివాస్, ముదురుకోళ్ల రాజు, పుల్లూరి లక్ష్మి నారాయణ, ఎంగళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన పడకండి.. బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది



**సిద్దిపేట జిల్లా (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 12:** జోర్డాన్ లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులుకు మాజీ మంత్రి హరీశ్ రావు గారి భరోసామీ సమస్యలను విదేశీ వ్యవహారాల శాఖ దృష్టికి తీసుకువెళ్ళాం. మిమ్మల్ని తెలంగాణకు రప్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నాం ఉపాధి కోసం తెలంగాణ నుంచి వెళ్లి జోర్డాన్ లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులతో ఫోన్ లో మాట్లాడిన మాజీ మంత్రి హరీష్ రావు గారు.. మీ ఇబ్బందులు మా దృష్టికి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించిన హరీశ్ రావు గారు మరోవైపు బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నాయకులు, రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి గారు విదేశీ వ్యవహారాల శాఖ అధికారులతో మాట్లాడుతున్నారన్న హరీశ్ రావు గారు ఎలాగైనా మిమ్మల్ని తెలంగాణకు తీసుకువచ్చే కృషి చేస్తున్నాం, అధైర్య పడవద్దని చెప్పిన హరీశ్ రావు ఏడాది క్రితం ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్ లో చిక్కుకున్న 12 మంది తెలంగాణ వలస కార్మికులు దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్న నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులు అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక, కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని హరీశ్ రావుకు గోడు వెళ్లబోసుకున్న కార్మికులు ఎలాగైనా తమను తెలంగాణలో ఉన్న కుటుంబ సభ్యుల వద్దకు చేర్చాలని వినతి ఈ క్రమంలో హరీశ్ రావు గారు ఫోన్ చేసి వారికి ధైర్యం చెప్పారు


## 19న వేములవాడకు శృంగేరి పీఠాధిపతి రాక



**రాజన్న సిరిసిల్ల వేములవాడ (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 12:** ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ నెల 19వ తేదీన ఆదివారం శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ జగద్గురు విధుశేఖర భారతి స్వామి వారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి రానున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గారు వెల్లడించారు. శృంగేరి పీఠాధిపతి రాక సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై వేములవాడలోని రాజన్న ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ విప్, ఎస్పీ మహేష్ బి గితే గారు, దేవదాయ శాఖ ధార్మిక సలహాదారు గోవింద హరి గారు, ఆర్కిటెక్టివ్ సూర్యనారాయణ మూర్తి గారు ఆలయ ఈవో రమాదేవి గార్లు ఆదివారం సమీక్షించారు ఇట్టి సమావేశంలో ఆలయ స్థానాచార్యులు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. పీఠాధిపతి రానున్న సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

## దీపావళి సందర్భంగా టపాకాయల దుకాణదారులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలిం

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు (భారత పోలీసు సేవ)




**కొత్తగూడెం (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 12:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేయదలచిన వారు తమ సంబంధిత విభాగ స్థాయి పోలీసు అధికారుల కార్యాలయం ద్వారా అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే, వారిపై విస్ఫోటక పదార్థాల చట్టం – 1884 మరియు నియమావళి – 1933 (సవరణ 2008) ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**దుకాణదారులు తప్పనిసరిగా పాటించవలసిన నిబంధనలు:** ?? టపాకాయల దుకాణాలు అధికారులు నిర్ణయించిన ఖాళీ ప్రదేశాలలో మాత్రమే ఏర్పాటు చేయాలి. సంబంధిత అనుమతి పత్రం (ఎన్.ఓ.సి) తప్పనిసరిగా పొందుపర్చాలి.?? ఒక ప్రాంతంలో 50 దుకాణాలకు మించి ఏర్పాటు చేయరాదు.?? జనావాస ప్రాంతాలు, కళ్యాణ మండపాలు, సమావేశాల కేంద్రాలలో టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు.?? అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.?? సంబంధిత శాఖల నుండి అనుమతులు పొందిన తర్వాతనే దుకాణాలు ప్రారంభించాలి.?? దుకాణాల సమీపంలో ఇసుక మరియు తగినంత నీటి సదుపాయం కల్పించుకోవాలి. దీపావళి పండుగను ఆనందంగా, కానీ భద్రతా చర్యలను పాటిస్తూ జరుపుకోవాలని ప్రజలకు సూచిస్తూ, జిల్లా పోలీసులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## పసిడి ప్రియులకు షాక్.. ఒక్కరోజులోనే భారీగా పెరిగిన బంగారం ధరలు..



గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత అంతగా దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి.. ఈ క్రమంలోనే మంగళవారం తగ్గిన బంగారం ధరలు.. బుధవారం భారీగా పెరిగాయి.. ఒక్కరోజే పసిడి ధర దాదాపుగా రూ.2400 పెరిగింది. లక్ష మార్కు దాటిన తర్వాత.. నెల వ్యవధిలో ధరలు ఇంతలా పెరగడం ఇదే మొదటిసారి.. బుధవారం బులియన్ మార్కెట్ ప్రకారం..24 క్యారెట్ల పసిడి ధర పది గ్రాములపై రూ.2400 మేర ధర పెరిగి రూ.97,420 గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 2,200 మేర ధ పెరిగి రూ.89,300 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.100 మేర ధర తగ్గి.. రూ.96,900 లుగా ఉంది.

**బంగారం, వెండి ధరలు..**

హైదరాబాద్ లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,07,900లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,07,900లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,450, 24 క్యారెట్ల ధర రూ.97,570 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల రేటు రూ.97,420 గా ఉంది.


బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది.

## ఎగుమతులతో ఇతర దేశాల మతిపోగొడుతున్న భారత్.. ఆ రంగంలో వేగంగా వృద్ధి



భారతదేశంలో ఇటీవల కాలంలో ఎగుమతుల రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. భారతదేశంలో వృద్ధి చూసి ఇతర దేశాలు షాక్ అవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా దేశంలో పీఎల్ఐ స్కీమ్ లాంచ్ చేశాక తయారీ రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. దీంతో ఎగుమతులు కూడా భారీగా పెరిగాయి. స్మార్ట్ ఫోన్స్ ఎగుమతులు దేశంలో ఆకర్షణీయ వృద్ధిని సాధించాయి. ఇటీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్‌ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్-ఇన్- ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## ఇది కదా కావాల్సింది.. భారీగా తగ్గిన బంగారం ధరలు.. హైదరాబాద్, విజయవాడలో తులం ఎంత ఉందంటే..



ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. గత నెల తులం బంగారం లక్షదాటేసింది. అయితే చూస్తుండగానే బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. స్టాక్‌మార్కెట్ల జోరుతో దిగివవస్తోంది బంగారం ధర. ఆల్‌టైమ్ హై నుంచి దాదాపు 7వేల రూపాయల మేర పసిడి ధర తగ్గింది. ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. మంగళవారం తులం బంగారంపై రూ.500 మేర ధర తగ్గింది. 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములపై రూ.450, 24 క్యారెట్లపై రూ.490 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.1000 మేర ధర తగ్గింది.

**ప్రస్తుతం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే**

హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 87,100లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,08,000లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,100, 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,000లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,250, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల రేటు రూ.95,020 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

## విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు

విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి. విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్టు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి. విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్టు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది



ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.

## గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు అకౌంట్లోకి రాలేదా..? అసలు కారణం ఇదే!



ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం' పథకం ఒకటి. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు జమ అవుతాయి. అయితే, కొందరు లబ్ధిదారుల ఖాతాల్లో ఈ డబ్బులు సకాలంలో పడటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. అసలు ఈ ఆలస్యానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఈ సమస్యపై ఎలాంటి వివరణ ఇస్తోంది? మీ రాయితీ సొమ్ము ఎందుకు జమ కాలేదో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'దీపం' పథకం కింద గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు విడుదల చేస్తోంది. అయితే, కొంతమంది లబ్ధిదారులకు ఈ డబ్బులు సకాలంలో జమ కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఆలస్యానికి గల కారణాలను, ప్రభుత్వం నుంచి అందిన వివరణను పరిశీలిద్దాం.

**ఆలస్యానికి ప్రధాన కారణాలు:**

సాంకేతిక సమస్యలు: ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంలో సాంకేతిక లోపాలు ప్రధాన కారణం. ముఖ్యంగా రెండో విడత సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులు విడుదల చేయడంలో ఇవి తలెత్తాయి. ఆధార్ లింక్, పూర్తి కాకపోవడం: మీ ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింక్ చేయకపోవడం లేదా ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల కూడా డబ్బులు జమ కావడంలో జాప్యం జరుగుతుంది.

**ప్రభుత్వం హామీ ఏమిటి?**

అధికారులు చెబుతున్న దాని ప్రకారం, తొలి విడతలో డబ్బులు పొందిన వారందరికీ రెండో విడత రాయితీ డబ్బులు తప్పకుండా అందుతాయి. సాంకేతిక సమస్యల కారణంగానే ఈ నిధుల విడుదల ఆలస్యమైందని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని, డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయని వారు స్పష్టం చేస్తున్నారు.

**తీసుకోవాల్సిన చర్యలు:**

గతంలో డబ్బులు రాని లబ్ధిదారులు, లేదా ప్రస్తుతం ఆలస్యమవుతున్నవారు తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌తో లింక్ చేయించుకోవాలని, అలాగే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు. కాబట్టి, మీ ఖాతాలో గ్యాస్ రాయితీ డబ్బులు జమ కాకపోయినా కంగారు పడాల్సిన అవసరం లేదు అని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. సాంకేతిక సమస్యలు పరిష్కారమై, అర్హులైన ప్రతి ఒక్కరికీ డబ్బులు అందుతాయని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులను ఒకేసారి చెల్లించే అంశంపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## ఈ బుల్లి ఎస్‌యూవీలు భలే బాగున్నాయ్.. దాదాపు ఒకే ఫీచర్లతో రెండు కార్లు

మన దేశంలోని కార్ల మార్కెట్ లో వివిధ కంపెనీల మధ్య పోటీ నెలకొంది. ప్రజల అవసరాలు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా వివిధ మోడళ్ల వాహనాలు తయారవుతున్నాయి. నేటి కాలంలో మధ్యతరగతి ప్రజలు కూడా కార్లను వినియోగిస్తున్నారు. వారి ఆదాయ స్థాయికి అనుగుణంగా అందుబాటు ధరల్లో లభించడమే దీనికి కారణం. పెట్రోలు, డీజిల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్.. ఇలా అనేక విభాగాల్లో కార్లు సందడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయగలిగే కార్లలో సిట్రోయెన్ సీ3, టాటా పంచ్ ముందుంటాయి. సీఎన్జీ విభాగంలో కూడా వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటి మధ్య తేడాలు, ధర, ఇతర ప్రత్యేకతలను ఇప్పుడు తెలుసుకుందాం ఫ్రెంచ్ కంపెనీ నుంచి విడుదలైన సిట్రోయన్ సీ3 కారును మన దేశ మార్కెట్ కు అనుగుణంగా తయారు చేశారు. దీన్ని ఇటీవల సీఎన్జీ పవర్ ట్రెయిన్ ఎంపికతో ఆధునీకరించారు. అయితే సీఎన్జీ కిట్లను డీలర్ స్థాయిలో ఇన్ స్టాల్ చేస్తారు. మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న మారుతీ బాలెనో, ఇతర ప్రీమియం హ్యాచ్ బ్యాక్ లకు సిట్రోయెన్ సీ3 పోటీగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టాటా పంచ్ తో ప్రధాన పోటీ ఉంటుంది. ఎందుకంటే ఇవి రెండింటినీ బేబీ ఎస్ యూవీలుగా భావించవచ్చు. స్టైల్, పవర్ ట్రెయిన్, ఇతర లక్షణాలలో ఒకే విధంగా కనిపిస్తాయి.

**ధరజి**

సిట్రోయెన్ సీ3 కారు రూ.6.23 లక్షల(ఎక్స్ షోరూమ్)కు అందుబాటులోకి వచ్చింది. అదనంగా మరో రూ.93 వేలు చెల్లించి సీఎన్జీ కిట్ ను ఏర్పాటు చేసుకోవచ్చు. 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ కలిగిన లైవ్, ఫీల్, ఫీల్ (ఓ), ఫైన్ వేరియంట్ల కోసం ప్రత్యేకంగా ఈ కిట్లను తయారు చేశారు.

టాటా పంచ్ ఐసీఎన్జీ కారు ధర రూ.7.30 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది.

**ప్రత్యేకతలుజి**

సిట్రోయెన్ సీ3 కారులో 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీనికి ఐదు స్పీడ్ గేర్ బాక్స్ జత చేశారు. ఇంజిన్ నుంచి రూ.81 బీహెచ్ పీ, 115 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. ఇక సీఎన్ జీ ఎంపికతో వాస్తవ అవుట్ పుట్ ను కంపెనీ తెలపలేదు. అయితే ఫ్యాక్టరీ పరీక్షించిన కిట్లు 28.1 కిలోమీటర్ల వరకూ మైలేజీ ఇస్తాయని చెబుతున్నారు. టాటా పంచ్ లో 1.2 లీటర్ల మూడు సిలిండర్ల ఇంజిన్ ఏర్పాటు చేశారు. పెట్రోలుతో నడిచేటప్పుడు 84.82 బీహెచ్ పీ శక్తి, 113 ఎన్ఎం టార్కును ఉత్పత్తి చేస్తుంది. సీఎన్ జీలో వాడినప్పుడు అవుట్ పుట్ 72.39 బీహెచ్పీ, టార్క్ 103 ఎన్ఎంకి తగ్గుతుంది. 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, లేదా 5 స్పీడ్ ఏఎంటీకి ఇంజిన్ ను జత చేశారు. టాటా పంచ్ ప్యూర్ ఐసీఎన్ జీ సుమారు 26.99 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది.




**తక్కువ ఖర్చు**

సాధారణంగా పెట్రోలు, డీజిల్ తో కార్లు నడుస్తాయి. ఇటీవల ఎలక్ట్రిక్ కార్లకు కూడా డిమాండ్ పెరిగింది. అయితే పెట్రోలు, డీజిల్ ధరలు మండిపోతుండడంతో మధ్యతరగతి ప్రజలకు కారు నిర్వహణ భారంగా మారింది. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలు మంచి ప్రత్యామ్నాయంగా మారాయి. పెట్రోలు, డీజిల్ తో పోల్చితే సీఎన్ జీ ఖర్చు తక్కువ. అలాగే ఎక్కువ మైలేజీని అందిస్తాయి. పర్యావరణానికి కూడా ఏమాత్రం నష్టం కలిగించవు. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు.

## కొండ ప్రాంతాలకు కారులో వెళుతున్నారా..? ఈ చిట్కాలు పాటించడం మస్ట్..!



వివిధ ప్రాంతాలలో పర్యటించి, అక్కడి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడానికి చాలా మంది ఇష్టపడతారు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి కారులో దూర ప్రాంతాలకు వెళ్లాలని కోరుకుంటారు. నేటి ఆధునిక జీవిన విధానంలో ఒత్తిడి నుంచి ఉపశమనానికి ఇలాంటి యాత్రలు ఎంతో ఉపయోగపడతాయి. సాధారణంగా ఎత్తయిన ప్రదేశాలు, కొండలు, గుట్టలు, మెలికలు తిరిగే రహదారులపై ప్రయాణం చాలా బాగుంటుంది. అయితే మైదానాల్లో కారును నడపటానికి, కొండల్లో డ్రైవింగ్ చేయడానికి మధ్య చాలా తేడా ఉంటుంది. కొండల్లో కారు నడిపేటప్పుడు కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. వాటితో అప్రమత్తంగా ఉండకపోతే పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం.

**లైట్లు, హారన్**

కొండల్లో కారులో నడిపేటప్పుడు హారన్, హెడ్ లైట్లు తప్పనిసరిగా వినియోగించాలి. ముఖ్యంగా హెయిర్ పిన్ బెండ్, బ్లైండ్ కర్వ్ సమీపించేటప్పుడు హారన్ కొట్టాలి. దాని వల్ల ఎదురుగా వచ్చే ఇతర వాహనాలను అప్రమత్తం చేయవచ్చు. అలాగే కొండల్లో పొగమంచు ఎక్కువగా ఉండడం వల్ల దారి స్పష్టంగా కనిపించదు. ఈ సమయంలో హెడ్ లైట్లు, ఫాగ్ లైట్లు వేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలతో ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**ఒత్తిడి**

మీరు చిన్నకారు, లేదా పాత కారులో వెళుతున్నప్పుడు ఇంజిన్ పై ఎక్కువ ఒత్తిడి పెంచకూడదు. ఓవర్ లోడుతో ప్రయాణించడం వల్ల కూడా ఇబ్బంది కలుగుతుంది. ఇంజిన్ నుంచి బ్యాటరీకి శక్తి వస్తుంది. కారులో బ్యాటరీ ద్వారా పనిచేసే ఉపకరణాలను వినియోగించడం వల్ల బ్యాటరీపై, చివరకు ఇంజిన్ పై ఒత్తిడి పడుతుంది. ఇలాంటి సమయంలో కారులోని ఏసీని ఆఫ్ చేయడం మంచిది.

**బంగారం ప్రియులకు షాక్.. మళ్లీ పెరుగుతున్న ధరలు..**

**తులం ఎంత ఉందంటే**

**ఓవర్ టేక్**

కొండలు, ఎత్తయిన ప్రదేశాల్లో రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు ముందు వాహనాలను ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించకూడదు. దానివల్ల ఎదుట వచ్చే వాహనాలతో పాటు మీకు కూడా ప్రమాదం జరగొచ్చు. కొండలపై ఎత్తయిన రోడ్లకు పక్కనే లోతయిన ప్రదేశాలు ఉంటాయి. ముందు వాహనాన్ని ఓవర్ టేక్ సమయంలో ఏమాత్రం తేడా వచ్చినా పల్లపు ప్రాంతాల్లోకి కారు బోల్తా పడే ప్రమాదం ఉంది.

**గేర్ల వినియోగం**

కారును డ్రైవింగ్ చేసేటప్పుడు గేర్లను సక్రమంగా వినియోగించడం చాలా అవసరం. లేకపోతే నియంత్రణ చాలా కష్టమవుతుంది. ఉదాహరణకు మొదటి గేర్ లో ఎత్తుకు వెళితే, అదే గేర్ లో పల్లపు ప్రాంతానికి రావాలి.

**ఇంజిన్ బ్రేకింగ్**

కొండలపై ఎత్తయిన ప్రాంతాల నుంచి కిందకు వెళ్లినప్పుడు ఇంజిన్ బ్రేకింగ్ ఇంజిన్ బ్రేకింగ్ వినియోగించడం ఉపయోగంగా ఉంటుంది. బ్రేక్ పెడల్ వాడితే బ్రేక్ ప్యాడ్లు త్వరగా వేడెక్కుతాయి. దీని వల్ల ఒక్కోసారి బ్రేకులు పనిచేయకపోవచ్చు. ఇంజిన్ బ్రేకింగ్ వల్ల అలాంటి ఇబ్బందులు ఉండవు.

## భారీ తగ్గింపు ధరకే బెస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్..అసలైన ఆఫర్ ఇదే.!

ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల హవా నడుస్తోంది. ఎక్కడ చూసినా ఇ- స్కూటర్లు, ఇ- బైక్‌లు పరుగులు పెడుతున్నాయి. పల్లెల నుంచి పట్టణాల వరకూ వీటి వినియోగం పెరిగింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ప్రముఖ కంపెనీలన్నీ ఇ-విభాగంలో ద్విచక్ర వాహనాలను విడుదల చేస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈవీ స్కూటర్స్‌లో అనేక ఫీచర్లను ప్రవేశపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో టీవీఎస్ కూడా తన ఎలక్ట్రిక్ వాహనాలను విస్తరించుకుంటూ పోతోంది. మార్కెట్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవడానికి కృషి చేస్తోంది. ముఖ్యంగా తన ఐక్యూబ్ పోర్టుపోలియోను విస్తరించుకుంటూ పోతోంది. దానిలో కొత్త వేరియంట్లను విడుదల చేస్తోంది. అలాగే ధరలను తగ్గించి కొనుగోలుదారులకు మరింత అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రయాణ అవసరాల కోసం ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కొనుగోలు చేయాలనుకుంటున్నారా, అందుబాటు ధరలో ఉండే స్కూటర్ కోసం ఎదురు చూస్తున్నారా, ఏమైనా తగ్గింపు లభిస్తే బాగుంటుందని భావిస్తున్నారా.. అయితే మీ నిరీక్షణకు తెర దింపేయ్యండి. వెంటనే స్కూటర్ కొనుగోలుకు ముహూర్తం పెట్టేసుకోండి. ఎందుకంటే ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ తన ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లపై భారీ తగ్గింపును ప్రకటించింది. అత్యంత తక్కువ ధరకు బెస్ట్ బ్రాండ్ ఈవీ కొనుగోలు చేయాలనుకునేవారికి ఇదే మంచి అవకాశం. ఈ నేపథ్యంలో ఐక్యూబ్‌పై అందిస్తున్న తగ్గింపు ధరలను తెలుసుకుందాం. టీవీఎస్ ఐక్యూబ్ స్కూటర్‌కు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. ప్రముఖ బ్రాండ్ కావడంతో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఐదు వేర్వేరు ట్రిమ్ లెవెల్స్‌లో అందుబాటులో ఉంది. 2.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ తో వచ్చే స్కూటర్‌ను బేసిక్ వేరియంట్ అంటారు. అయితే దీని ధరలో కంపెనీ ఎలాంటి మార్పు చేయలేదు. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న ఐక్యూబ్ ఐ వేరియంట్ ధర రూ.1.56 లక్షల నుంచి రూ.1.40 లక్షలకు



తగ్గింది. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన ఐక్యూబ్ ఎస్‌టీ వేరియంట్ రూ.1.50 లక్షలకు అందుబాటులోకి వచ్చింది. గతంలో రూ.1.65 లక్షలు ఉండేది. ఐక్యూబ్ ఎస్‌టీ (5.3 కేడబ్ల్యూహెచ్) వేరియంట్ బ్యాటరీ సామర్థ్యం పెరిగింది. గతంలో 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉండేది. అలాగే ధర రూ.1.85 లక్షల నుంచి రూ.1.59 లక్షలకు తగ్గింది. సింగిల్ చార్జింగ్‌పై సుమారు 212 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. పైన తెలిపినవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు. ఎలక్ట్రిక్ వెహికల్స్‌పై రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చే సబ్సిడీ కారణగా వివిధ నగరాల్లో ధరలు మారే అవకాశం ఉంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com